జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 14 సెప్టెంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 167 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: చతుర్దశి - 10:34:59 వరకు నక్షత్రంమాఘ - 14:05:10 వరకు కరణంశకుని - 10:34:59 వరకు, చతుష్పాద - 21:43:34 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 19:17:38 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




# గ్లోబల్ సౌత్ దేశాల ఐక్యతను చాటాలి

- దౌత్యపరంగా భారత్ ప్రత్యేక ముద్ర
- బ్రిక్స్ భాగస్వామ్య దేశాలతో సమతూకం
- టెక్నాలజీ విషయంలో అందరికీ అవకాశం!
- మీ విలువైన సహకారానికి ధన్యవాదాలు
- భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ
- బ్రిక్స్‌లో కొత్త బీమా వ్యవస్థ: పుతిన్
- రూల్స్ అందరికీ సమానంగా ఉండాలి
- ఆయా దేశాలు ద్వంద్వ ప్రమాణాలు వీడాలి!
- బ్రిక్స్ సదస్సులో జిన్‌పింగ్ కీలక వ్యాఖ్యలు
- సదస్సు రెండో రోజు మోదీ కీలక ప్రసంగం
- దిగ్విజయంగా ముగిసిన బ్రిక్స్ సదస్సు..
- 15 దేశాల అగ్రనేతలతో మోదీ కీలక చర్చలు!
- పుతిన్, పెజెష్కియన్‌లతో కీలక చర్చలు
- జిన్‌పింగ్‌తో చారిత్రక ద్వైపాక్షిక భేటీ
- న్యూఢిల్లీ డిక్లరేషన్‌తో సదస్సు ముగింపు

న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక భారత్ మండపంలో మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ అంతర్జాతీయ వేదికపై భారత్ తన దౌత్యపరమైన వ్యూహాలతో తిరుగులేని విజయం సాధించింది. వివాదాస్పద అంశాలను పక్కనపెట్టి 'న్యూఢిల్లీ డిక్లరేషన్ 2026' పేరుతో రూపొందించిన ఉమ్మడి తీర్మానానికి సభ్య దేశాలన్నీ పూర్తి ఆమోదం తెలిపాయి. ఈ మూడు రోజుల్లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బిజీ షెడ్యూల్‌తో గడిపారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ సహా సుమారు 15 దేశాల అగ్రనేతలతో ప్రధాని ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. ప్రపంచంలో సంక్షోభాలు ఉన్నప్పటికీ, గ్లోబల్ సౌత్ దేశాల ఐక్యతను చాటాలని మోదీ పిలుపునిచ్చారు. పశ్చిమ దేశాలతో సంబంధాలు దెబ్బతినకుండా చూసుకుంటూనే, బ్రిక్స్ భాగస్వామ్య దేశాలతో సమతూకం పాటిస్తూ భారత్ దౌత్యపరంగా తన ప్రత్యేక ముద్ర వేసింది.సదస్సు మొదటి రోజున ప్రధాని మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 2030 నాటికి భారత్, రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు చేర్చాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. రక్షణ, ఇంధనం, ఎరువుల సరఫరా రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై చర్చించారు. అనంతరం ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్‌తో భేటీ అయిన మోదీ, పశ్చిమాసియా సంక్షోభాన్ని మిగతా 2లో..

# ఇచ్చిన మాటను తప్పను

- ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా
- ఆర్యవైశ్యుల సమస్యలు పరిష్కరిస్తా
- ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం
- పేదరికం ఉన్నా కడుపులో దాచుకుంటారు
- రోశయ్య దూరదృష్టి వల్లే మిగులు బడ్జెట్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ

"ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారు. కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చాం. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా. ఆర్యవైశ్యుల సమస్యలు నేను పరిష్కరిస్తాను. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం. ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారు. పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారు. ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారు"
- రేవంత్ రెడ్డి, సీఎం

ఉప్పల్ భగాయత్‌లో జరిగిన ఆర్యవైశ్య సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆర్యవైశ్యులు అత్యంత సౌమ్యులని, వారిలో కష్టాలు, బాధలు ఉన్నప్పటికీ సమాజంలో ఆత్మగౌరవం కోసం జీవిస్తారని ప్రశంసించారు. ఆ సామాజిక వర్గంలో చాలా మంది పేదలు ఉన్నప్పటికీ, ఆత్మగౌరవం కోసం వారు పేదలుగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఎప్పుడూ ఇష్టపడరని ఆయన అన్నారు. తాను ఎప్పటికీ ఆర్యవైశ్యుల శ్రేయోభిలాషినే అని స్పష్టం చేసిన సీఎం, గ్రామంలో ఎంతటి పేదరికంలో ఉన్నవారికైనా సహాయం చేయడానికి లేదా గ్రామంలో ఏ శుభకార్యం జరిగినా ముందుగా గుర్తుకు వచ్చేది ఆర్యవైశ్య సోదరులేనని గుర్తుచేశారు. ప్రపంచంలో వ్యవసాయం, వ్యాపారం అనే మిగతా 2లో..



పాఠకులకు, ప్రకటనకర్తలకు , శ్రేయోభిలాషులకు

## వినాయక చవితి శుభాకాంక్షలు

నేడు వినాయక చవితి సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు(మంగళవారం) సంచిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం.



# ఘనంగా ఖైరతాబాద్ గణనాథుడి ఆవిష్కరణ..

- కొలువుదీరిన 69 అడుగుల మహాగణపతి
- నేడు గవర్నర్ చేతుల మీదుగా తొలి పూజ
- నేటి నుంచి వినాయక చవితి ఉత్సవాలు
- పండగ శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

భాగ్యనగరంలో వినాయక చవితి ఉత్సవాల సందడి అప్పుడే మొదలైంది. ప్రసిద్ధ ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహాన్ని నిర్వాహకులు ఆదివారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ ఏడాది 72వ ఉత్సవాల్లో భాగంగా 69 అడుగుల ఎత్తుతో 'పంచముఖ సంకటహర మహాగణపతి' రూపంలో గణనాథుడు కొలువుదీరాడు. విగ్రహాన్ని ఆవిష్కరించిన వెంటనే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించుకోవడం ప్రారంభించారు. ఈసారి స్వామివారు ఐదు ముఖాలు, ఐదు పడగల సర్పం, బహుళ హస్తాలతో సంకటాలను హరించే రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. గణపతికి ఒకవైపు 15 అడుగుల సోమనాథ జ్యోతిర్లింగం, మరోవైపు కాళికామాత విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. పర్యావరణ హితంగా రూపుదిద్దుకున్న ఈ విగ్రహ నిర్మాణంలో మిగతా 2లో..




# టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బాదుడు

## టికెట్ ధరలు భారీగా పెంపు..

## 50% అదనపు ఛార్జీలు వసూలు

పండుగల వరుస సెలవులతో సొంతూళ్లకు వెళ్లేందుకు ప్రయాణికులు పెద్ద సంఖ్యలో బస్టాండ్లకు చేరుకుంటున్నారు. దీంతో టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతున్నప్పటికీ, వాటి ఛార్జీలు ప్రయాణికులకు షాక్ ఇస్తున్నాయి. సాధారణ రోజుల్లో ఉండే ఛార్జీలతో పోలిస్తే ప్రత్యేక బస్సుల్లో గరిష్ఠంగా 50 శాతం అదనంగా వసూలు చేస్తున్నట్లు రవాణాశాఖ కార్యాలయం శనివారం వెల్లడించింది. దీంతో పండుగ ప్రయాణం కోసం ముందస్తుగా ఏర్పాట్లు చేసుకున్నవారిపై అదనపు ఆర్థిక భారం పడుతోంది.
రాష్ట్రంలో నడిపే ప్రత్యేక బస్సులకు మాత్రమే ఈ అదనపు ఛార్జీలు వర్తిస్తాయని అధికారులు స్పష్టం చేశారు. 2003 నాటి జీవో నంబర్ 16 ప్రకారం పండుగలు, జాతరల సమయంలో ప్రత్యేకంగా నడిపే బస్సుల్లో సాధారణ ఛార్జీ కంటే గరిష్ఠంగా 1.5 రెట్లు, అంటే 50 శాతం అదనంగా వసూలు చేసుకునే వెసులుబాటు ఉందని రవాణాశాఖ తెలిపింది. పండుగల సమయంలో ప్రత్యేక బస్సులు ఒక మార్గంలో ప్రయాణికులతో వెళ్తున్నప్పటికీ, తిరుగు ప్రయాణంలో ఖాళీగా

మిగతా 2లో..

# కాంగ్రెస్‌లోనే కొనసాగుతాం

- పదవులు వస్తుంటాయ్, పోతుంటాయ్..
- ప్రజల్లో ఉండేవాళ్లే అసలైన నాయకులే
- వరంగల్ ఈస్ట్‌లో మళ్లీ పోటీ చేసి గెలుస్తా
- మరోసారి ఖచ్చితంగా మంత్రిని అవుతా..
- రాహుల్‌ని ప్రధానిని చేయడమే లక్ష్యం
- మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోను
- మాజీ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు
- వరంగల్‌లో కార్యకర్తలతో కొండా సురేఖ భేటీ



మాజీ మంత్రి కొండా సురేఖ ను కేబినెట్ నుంచి తొలగించిన తర్వాత తొలిసారిగా కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి వరంగల్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కొండా మురళి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఆసక్తికరంగా మారాయి. మంత్రి పదవి పోయినా తన భార్య కొండా సురేఖ సారీ మిగతా 2లో..

# జావా సముద్రంలో మునిగిన నౌక..

- సముద్రంలో 140 మంది గల్లంతు
- 103 మందిని రక్షించిన అధికారులు..
- కొనసాగుతున్న గాలింపు చర్యలు

జావా సముద్రంలో ఓ నౌక మునిగిపోయింది. తూర్పు జావా నుంచి బోర్నియో ద్వీపంలోని దక్షిణ కాలిమంటన్‌కు ప్రయాణిస్తున్న 240 మంది ప్రయాణికులతో కూడిన వార్కో ట్రాన్స్‌పోర్ట్ 8 నౌక ఆదివారం సంబంధాలు కోల్పోయింది. సముద్రంలో ప్రతికూల వాతావరణం కారణంగా నౌక మునిగినట్లు తెలుస్తోంది. దీంతో ఇండోనేషియా సహాయక బృందాలు గాలింపు చర్యలు చేపట్టి ఇప్పటి వరకూ 103 మందిని రక్షించగా, ఒకరు మరణించారు. మిగతా 140 మంది ప్రయాణికుల ఆచూకీ లభ్యం కావాల్సి ఉంది. ఈ నౌక ఇండోనేషియాలోని రెండో అతిపెద్ద నగరమైన సురబయ నుంచి తూర్పు జావా ప్రావిన్స్‌లోని బంజర్‌మాసిన్ నగరానికి మిగతా 2లో..



# జంట నగరాల్లో భారీ వర్షం

- 9 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- అత్యధికంగా 19.1 సెంటీమీటర్ల వర్షం
- పొంగిపొర్లుతున్నవాగులు, వంకలు
- రాష్ట్రవ్యాప్తంగా నేడు, రేపు వానలు!

గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా శని, ఆది వారాల్లో ఓ మోస్తరు వర్షాలు పడ్డాయి. జంట నగరాల్లో సోమవారం ఉదయం భారీ వర్షం కురిసింది. తెల్లవారుజామున కురిసిన వర్షానికి ఎల్బీనగర్, వనస్థలిపురం, దిల్‌సుఖ్‌నగర్, కోఠి, అబిడ్స్, నారాయణగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మియాపూర్, మిగతా 2లో..



# చికెన్ ధరలు ఢమాల్..

## భారీగా తగ్గిన చికెన్ ధరలు

తెలుగు రాష్ట్రాల్లోని నాన్ వెజ్ ప్రియులకు శుభవార్త. కొద్ది రోజుల క్రితం వరకు ఆకాశాన్నంటిన చికెన్ ధరలు.. ఇప్పుడు భారీగా పడిపోయాయి. గతంలో కిలో చికెన్ ధర రూ.330 నుంచి రూ.350 వరకు చేరుకోవడంతో సామాన్యులు చికెన్ కొనుగోలు చేయాలంటేనే వెనకడుగు వేసే పరిస్థితులు వచ్చాయి. అయితే శ్రావణ మాసం రాకతో చికెన్ ధరలు తగ్గుతూ వచ్చాయి. శ్రావణ మాసం పూర్తయిన ధరల్లో పెద్ద మార్పు ఏమీ కనిపించడం లేదు. శ్రావణ మాసం కారణంగానే ధరలు తగ్గాయని, కొన్ని రోజుల పాటు ఇలాగే కొనసాగుతాయని వ్యాపారులు స్పష్టం చేస్తున్నారు. శ్రావణ మాసంలో చాలామంది హిందువులు మాంసానికి దూరంగా ఉంటారు. దీంతో మార్కెట్లో చికెన్‌కు డిమాండ్ భారీగా పడిపోయింది. మిగతా 2లో..

# సంపాదకీయం

## అప్రమత్తంగా ఉండాలి

నేటి కాలంలో సైబర్ మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఎదో ఒకచోట ఎదో ఒక రకంగా వినియోగదారులు, ప్రజలు సైబర్ దాడులకు గురై మోసపోతూనే ఉన్నారు. తాజాగా.. మెటా సంస్థకు చెందిన ఇన్‌స్టాగ్రామ్‌లో కొందరు మోసగాళ్లు ఇతరుల పోస్టులపై కావాలనే తప్పుడు కాపీరైట్ ఫిర్యాదులు చేస్తున్నారు. ఆ తర్వాత వాటిని వెనక్కి తీసుకోవాలంటే డబ్బులు ఇవ్వాలంటూ బెదిరిస్తున్నారు. పదేపదే ఇలాంటి ఫిర్యాదులు వస్తే తమ ఖాతాలు శాశ్వతంగా బ్లాక్ అవుతాయనే భయంతో యూజర్లు వాళ్లు అడిగినంత ఇచ్చుకుంటున్నారు. 15 లక్షల మంది ఫాలోవర్లు ఉన్న ఒక ఇన్‌స్టాగ్రామ్ యూజర్, తన ఖాతాను కాపాడుకోవడానికి ఒక మోసగాడికి 50 డాలర్లు (రూ. 4700) చెల్లించినట్లు బీబీసీకి తెలిపారు. మెటా అప్పీల్ ప్రక్రియకు వారాల సమయం పడుతుందని, ఆ ప్రాసెస్‌లో వెళ్తే తనకు గతంలో వేల రూపాయల ఆదాయం పోయిందని ఆయన అన్నారు. "ఈ పరిస్థితి బాధితులకు ఎంత ఇబ్బందిగా ఉంటుందో మాకు అర్థమవుతోంది, ఇలాంటివి జరగకుండా నిరోధించేలానే మా వ్యవస్థలను తీర్చిదిద్దాం" అని మెటా ప్రతినిధి వివరించారు. "మా విచారణ తర్వాత, సదరు కంటెంట్‌ను మళ్లీ యథాస్థితికి తెచ్చాం. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా ఖాతాలకు అదనపు భద్రతను కూడా కల్పించాం" అని తెలిపారు. కానీ, ఏది నిజమైన ఫిర్యాదో, ఏది నకిలీదో గుర్తించడంలో మెటా పనితీరు పేలవంగా ఉందని క్రియేటర్లు అంటున్నారు. నెలవారీ ఫీజు చెల్లించే క్రియేటర్ల అప్పీళ్లకు తప్ప, సాధారణ యూజర్ల ఫిర్యాదులకు సంస్థ త్వరగా స్పందించడం లేదని వారు బీబీసీతో చెప్పారు. 'లాస్ట్ ఇన్ టైమ్ హిస్టరీ' అనే ఇన్‌స్టాగ్రామ్ పేజీ పాత చారిత్రక చిత్రాలను పోస్ట్ చేస్తూ ఉంటుంది. దీనికి 15 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. దీనిని నడిపే ఓలి ( పూర్తి పేరు చెప్పడానికి ఇష్టపడలేదు), తాను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉన్న చిత్రాలను లేదా హక్కుదారుల అనుమతి ఉన్నవాటినే పోస్ట్ చేస్తున్నట్లు బీబీసీకి చెప్పారు. అయినా సరే, ఈ ఏడాదిలో అతనికి ఇప్పటివరకు డజన్ల కొద్దీ "స్పష్టంగా నకిలీ" కాపీరైట్ ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులు వచ్చిన వెంటనే మెటా వాటి వాస్తవాన్ని చెక్ చేయదు. కాబట్టి ఎవరి ఖాతాపైనైనా ఇలా వరుసగా ఫిర్యాదులు వస్తే వాళ్ల అకౌంట్ తాత్కాలికంగా ఆగిపోతుంది. ఒకే ఈమెయిల్ ఐడీ నుంచి ఒకేసారి తన పలు పోస్టులపై కాపీరైట్ స్ట్రైక్స్ వస్తున్నాయని ఓలి చెప్పారు. ఆ తర్వాత ఆ ఫిర్యాదు చేసిన వ్యక్తి, టెలిగ్రామ్ లాంటి ప్రైవేట్ మెసేజింగ్ యాప్‌లోకి రమ్మని మెసేజ్ చేస్తాడు. "వాళ్లు కొంత డబ్బు డిమాండ్ చేస్తారు" అని ఓలి తెలిపారు. ఆ ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలంటే సాధారణంగా కొన్ని వందల డాలర్లు అడుగుతారని చెప్పారు. డబ్బు అడగడం లేదా భవిష్యత్తులో మరిన్ని కాపీరైట్ ఫిర్యాదులు చేస్తామని బెదిరించడం లాంటి మెసేజ్‌లను బీబీసీ కూడా పరిశీలించింది. ఇన్‌స్టాగ్రామ్ తాత్కాలికంగా ఆపేసిన తన అకౌంట్‌ను తిరిగి తెచ్చుకోవడానికి ఓలి చివరికి ఒక మోసగాడికి క్రిప్టోకరెన్సీ రూపంలో 50 డాలర్లు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఇలా డబ్బులు ఇస్తే నేరగాళ్లను ప్రోత్సహించినట్లే అవుతుందని, కాబట్టి డబ్బులు ఇవ్వొద్దని పోలీసులు బాధితులకు సూచిస్తున్నారు. మెటాను సంప్రదించి ఖాతాను వెనక్కి తెచ్చుకోవాలంటే వారాల కొద్దీ సమయం పడుతుంది కాబట్టి, వేగంగా పనైపోతుందనే ఉద్దేశంతోనే తాను "చివరి ప్రయత్నంగా" డబ్బు కట్టానని ఓలి అన్నారు. కానీ డబ్బు ఇచ్చిన వెంటనే మళ్లీ అతనికి కాపీరైట్ స్ట్రైక్స్ పడ్డాయి. "అదే అత్యంత బాధాకరమైన విషయం" అన్నారు ఓలి. "మనల్ని అంతలా టార్చర్ చేసినవాళ్లకే డబ్బులు సమర్పించుకోవడం, ఆ వెంటనే మళ్లీ వాళ్లు అదే పని చేయడం మనకు ఎంతో నరకంగా అనిపిస్తుంది" అన్నారు. కాపీరైట్ దావాలు ఎక్కువగా రావడంతో ఓలి ఖాతాకు మానిటైజేషన్ ఆగిపోయింది. అంటే, అతని పోస్టులు ఎంత వైరల్ అయినా ఇన్‌స్టాగ్రామ్ నుంచి అతనికి నయాపైసా రాదు. "ఇది వేధింపులా కాదా అని తెలుసుకోవడానికి లేదా అసలు ఏం జరుగుతుందో కనిపెట్టడానికి (మెటా నుంచి) వ్యవస్థలో కనీస విచారణ కూడా జరగడం లేదు" అని ఓలి అన్నారు. చాలా మంది ఇన్‌స్టాగ్రామ్ యూజర్లు కూడా ఇలాంటి అనుభవాలనే పంచుకున్నారు. "క్రియేటర్ల కోసమే తాము ఉన్నామని మెటా పైకి చెబుతున్నప్పటికీ, ఈ ప్రాసెస్‌లో వాళ్లు కనీస సాయం కూడా చేయలేదు. పైగా కస్టమర్ సపోర్ట్ కోసం డబ్బులు కట్టమంటారు" అని 'మోర్బిడ్ క్యూరియాసిటీ' పేజీని రన్ చేస్తున్న అభిన్ టామ్ సెబాస్టియన్ అన్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో 'బ్లూ టిక్' (వెరిఫైడ్) కావడానికి మెటా నెలవారీ ఫీజు వసూలు చేస్తుంది, దీనివల్ల లైవ్ చాట్ ద్వారా 24 గంటలూ కస్టమర్ సపోర్ట్ దొరుకుతుంది. "నాకు రావాల్సిన అత్యంత కీలకమైన బ్రాండ్ కాంట్రాక్ట్‌లు వేరే క్రియేటర్ చేతికి వెళ్లిపోవడంతో నేను కోలుకోలేని దెబ్బ తిన్నాను. ఇలాంటివి మళ్లీ జరగవని చెప్పి మెటా నుంచి నాకు ఎలాంటి భరోసా గానీ సపోర్ట్ గానీ దొరకలేదు" అని సెబాస్టియన్ అన్నారు. కాగా, అసలైన కాపీరైట్ హక్కుదారులు లేదా వాళ్లు నియమించుకున్న ప్రతినిధులు మాత్రమే కాపీరైట్ ఉల్లంఘనపై ఫిర్యాదు చేయగలరని ఇన్‌స్టాగ్రామ్ చెబుతోంది. బాధితులు నేరుగా ఆ హక్కుదారులనే సంప్రదించాలని సూచిస్తోంది. ఎదైనమైనా ఇలాంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే పోలీసుల సహాయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## జంట నగరాల్లో భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

లింగంపల్లి కూకట్‌పల్లి, ఎర్రగడ్డ, సనత్‌నగర్, తార్నాక, ఉప్పల్, బేగంపేట్ తదితర ప్రాంతాల్లో రహదారులపైకి వరద నీరు చేరింది. రంగంలోకి దిగిన హైడ్రా సిబ్బంది, వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంది. ఉత్తర తెలంగాణలోని జిల్లాల్లో నేడు, రేపు అక్కడక్కడ ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో శని, ఆదివారాల్లో అతి భారీ వర్షాలు కురిశాయి. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు 9 జిల్లాల్లో వానలు జోరుగా పడ్డాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రంలో 19.1 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డు అయ్యింది. ఈ జిల్లాలోని నెల్లికుదురు, నర్సింహులపేట, పెద్దవంగర, మహబూబాబాద్, దంతాలపల్లితో పాటు పలు మండలాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి.వరంగల్ జిల్లాలోని పర్వతగిరి, నెక్కొండ, రాయపర్తి, వర్ధన్నపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరు, చౌటుప్పల్, చిట్యాల, రామన్నపేట, వెలిగొండ, అడ్డగూడూరు, సూర్యాపేట జిల్లాలోని జాజిరెడ్డిగూడెం, తిరుమలగిరి, నాగారం, మద్దిరాల మండలాల్లో భారీగా వానలు కురిశాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, ద్రోణి ప్రభావంతో వర్షాలు సంభవిస్తున్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ వర్షానికి వాగులు, వంకలు పొంగి పొర్లి చెరువులు నిండుకుండలను తలపిస్తున్నాయి. పలు మండలాల్లో కొన్నిచోట్ల పంటలు నీట మునిగాయి. అక్కడక్కడ రోడ్లు తెగిపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. ఈ వానలకు గోదావరి పరీవాహక ప్రాంతంలోని వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ జలాశయంలోకి వరద వస్తోంది. 5,537 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి వస్తుండగా, దిగువకు 389 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా ప్రస్తుతం 18 టీఎంసీలకు చేరుకుంది. హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 268 క్యూసెక్కుల నీటిని ఎన్టీపీసీ విద్యుత్ అవసరాలకు 121 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

సోమవారం కూడా ఏపీ, తెలంగాణలో వర్షాలు తప్పవని వాతావరణ శాఖ తెలిపింది. మధ్యప్రదేశ్, ఉత్తర విదర్భ పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ అల్పపీడనం రానున్న 24 గంటల్లో రాజస్థాన్, గుజరాత్ మీదుగా పశ్చిమ-వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని పేర్కొన్నారు.ముఖ్యంగా సోమవారం ఏపీలోని పలు జిల్లాల్లో ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, కాకినాడ, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, మార్కాపురం, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగిలిన జిల్లాల్లో కూడా చెదురుమదురుగా పిడుగులతో కూడిన వర్షాలు పడొచ్చని తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చెట్లు, హోర్డింగుల కింద నిలబడవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా సోమవారం ఏపీలోని పలు జిల్లాల్లో ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, కాకినాడ, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, మార్కాపురం, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

## కాంగ్రెస్‌లోనే కొనసాగుతాం

మొదటిపేజీ తరువాయి..

చెప్పలేదని ఆయన వెల్లడించారు. పదవులు వస్తుంటాయని, పోతుంటాయని.. కానీ మాటకు కట్టుబడి ఉండటమే ముఖ్యమని స్పష్టం చేశారు. కొండా సురేఖను ఒక్కసారి సారీ చెప్పాలని కోరినట్లు కొండా మురళి తెలిపారు. అయితే పదవి ఉంటే ఉండనీ.. పోతే పోనీ అని భావించి తన భార్య సారీ చెప్పలేదని చెప్పారు.'పదవులు ఇవాళ వస్తాయి.. రేపు పోతాయి. కానీ మాట కోసం నిలబడతాం. కృతజ్ఞత అనేది మా రక్తంలో, మా కుటుంబంలో ఉంది. ఎన్ని రోజులు బతికామన్నది కాదు.. ఎలా బతికామన్నదే ముఖ్యం' అని కొండా మురళి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని కొండా మురళి స్పష్టం చేశారు. తమ కుటుంబం కాంగ్రెస్‌లోనే కొనసాగుతుందని చెప్పారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కొండా సురేఖను గెలిపించడంలో రాహుల్ గాంధీ పాత్ర ఉందని కొండా మురళి అన్నారు. పార్టీ కష్టకాలంలో తమ కుటుంబం కాంగ్రెస్‌కు అండగా నిలిచిందని పేర్కొన్నారు. తన గత రాజకీయ జీవితాన్ని ప్రస్తావించిన కొండా మురళి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన శరీరంలో ఇప్పటికీ 4 బుల్లెట్లు ఉన్నాయని.. కార్యకర్తలు, ప్రజల ఆశీస్సులే తనను బతికిస్తున్నాయని అన్నారు. తమ కుటుంబంలో రాజకీయాల విషయంలో భిన్నాభిప్రాయాల ఉన్నాయని కూడా ఆయన వ్యాఖ్యానించారు. కొండా సురేఖది, తనది ఒకే మాట.. తన బిడ్డ సుస్మితది వేరే మాట, వేరే బాట అని స్పష్టం చేశారు.రానున్న కార్పొరేషన్ ఎన్నికలపై కూడా కొండా మురళి కీలక వ్యాఖ్యలు చేశారు. కష్టపడి పనిచేసే, గెలిచే సామర్థ్యం ఉన్న నాయకులకే కార్పొరేటర్ టికెట్లు దక్కేలా చూస్తామని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 24 మంది కార్పొరేటర్లను గెలిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ తూర్పు బాధ్యతలను నవీన్ రాజ్‌కు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్తామని చెప్పారు. తనపై వస్తున్న భూకబ్జా ఆరోపణలపైనా కొండా మురళి స్పందించారు. తాను కబ్జా చేసినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. తనను నమ్ముకుని ఎంతోమంది నాయకులు ఉన్నారని, కార్యకర్తలే తన బలమని అన్నారు. కార్యకర్తల కోసం అవసరమైతే మరో 10 ఎకరాల భూమినైనా విక్రయిస్తానని కొండా మురళి తేల్చి చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తనకు సంబంధించి కూడా కొండా మురళి వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ రావాలని తనకు ఫోన్ వచ్చిన విషయం నిజమేనని చెప్పారు. రేవంత్ అన్నకు అన్నీ తెలుసు అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. మంత్రి పదవి కోల్పోయిన తర్వాత కొండా దంపతులు తొలిసారి వరంగల్‌లో కార్యకర్తలతో సమావేశం కావడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రి పదవి లేకపోయినా కాంగ్రెస్‌ను వీడబోమని కొండా మురళి స్పష్టం చేయడం ద్వారా తమ తదుపరి రాజకీయ ప్రయాణంపై స్పష్టత ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తామని ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా పార్టీ వర్గాల్లో చర్చకు దారితీశాయి.

## టీజీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బాదుడు




మొదటిపేజీ తరువాయి..

రావాల్సి వస్తోందని అధికారులు వివరించారు. ఈ నిర్వహణ ఖర్చులను భర్తీ చేసేందుకే గరిష్ఠంగా 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నామని వెల్లడించారు. ఇదిలా ఉంటే పండుగల నేపథ్యంలో బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. ముఖ్యంగా హాస్టళ్లలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులు, ఉద్యోగులు సొంత ప్రాంతాలకు వెళ్లేందుకు బస్టాండ్లకు చేరుకోవడంతో రద్దీ మరింత పెరిగింది. అందుకు అనుగుణంగా బస్సులు అందుబాటులో లేకపోవడంతో పలుచోట్ల ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సి వచ్చింది. మరోవైపు రెగ్యులర్ బస్సుల్లో సీట్లు లభించకపోతే ప్రత్యేక బస్సులనే ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రయాణించే దూరాన్ని బట్టి డీలక్స్, సూపర్ లగ్జరీ, రాజధాని ఏసీ వంటి వివిధ రకాల సర్వీసుల్లో అదనపు భారం మారుతోంది. కొన్ని మార్గాల్లో సాధారణ ఛార్జీలతో పోలిస్తే రూ.100 నుంచి రూ.200కు పైగా అదనంగా చెల్లించాల్సి వస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి కరీంనగర్, సత్తుపల్లి, వరంగల్, ఖమ్మం వంటి తెలంగాణలోని ప్రధాన ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం నగరాలకు కూడా అదనపు ఛార్జీలతో ప్రత్యేక బస్సులు నడుస్తున్నాయి. వీటిలో సూపర్ లగ్జరీ, డీలక్స్, రాజధాని ఏసీ బస్సులు అధికంగా ఉన్నాయి.ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం అవసరమే అయినప్పటికీ, అదనపు ఛార్జీల వసూళ్లపై ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదే అంశంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్‌లో ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఆర్టీసీ ఛార్జీలను అడ్డగోలుగా పెంచి ప్రజలపై భారం మోపుతున్నారని ఆరోపించారు. దీనిపై టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం స్పందిస్తూ, ప్రత్యేక బస్సుల ఛార్జీలను సాధారణ బస్సుల ఛార్జీలతో పోల్చడం సరికాదని పేర్కొంది. 2003 జీవో నంబర్ 16 ప్రకారమే పండుగలు, జాతరల కోసం నడిపే ప్రత్యేక సర్వీసుల్లో ప్రయాణించే వారికి 50 శాతం వరకు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నామని స్పష్టం చేసింది.

## ఇచ్చిన మాటను తప్పను



మొదటిపేజీ తరువాయి..

రెండే వృత్తులు ఉంటాయని, వ్యాపారంలో ఆర్యవైశ్యుల ముందుచూపు వారి డీఎన్‌ఏలోనే ఉందని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రులు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి లాంటి నేతలు రాష్ట్ర ఆర్థిక శాఖ బాధ్యతలను ఆర్యవైశ్యులకే అప్పగించారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పుడు, రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉండటానికి కారణం ఆనాటి ఆర్థిక మంత్రి రోశయ్య దార్శనికతే అని కొనియాడారు.శాసనమండలిలో తాను ఆవేశంగా మాట్లాడుతున్నప్పుడు, తనను పక్కకు పిలిచి ఆవేశం తగ్గించుకుని అనుభవంతో ముందుకు వెళ్లాలని రోశయ్య ఆశీర్వదించారని సీఎం గుర్తుచేసుకున్నారు. తనను తన కుటుంబ సభ్యుల కంటే ముందుగా గుర్తించింది రోశయ్యే అని, ఆయన ఎప్పుడూ విమర్శించకుండా, అనుభవంతో చురకలు వేసేవారని చెప్పుకొచ్చారు. ఆయన గౌరవాన్ని కాపాడేందుకే, పలు విమర్శలు వచ్చినా ఖాతరు చేయకుండా హైదరాబాద్ నడిబొడ్డున రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. భారతదేశం నుంచి ప్రపంచ స్థాయి నాయకుడిగా ఎదిగిన ఒకే ఒక్క నేత మహాత్మా గాంధీ అని, ఆయన ఆర్యవైశ్య బిడ్డ కావడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గాంధీ దేశ సమగ్రత కోసం ప్రాణాలు ఇస్తే, మరో ఆర్యవైశ్య బిడ్డ పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. భవిష్యత్తులో ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ పార్టీ పూర్తి ప్రాధాన్యం ఇస్తుందని, రాజకీయంగా వారు తమ వాటాను తీసుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి మాట్లాడే తీరులో కనిపించేంత గట్టితనం ఆయన చేతల్లో లేదని వ్యాఖ్యానించారు. ఒకవేళ మాటల్లో ఉన్నంత కఠినంగా రేవంత్ రెడ్డి తన చేతుల్లో వ్యవహరించి ఉంటే.. తెలంగాణలో ఈపాటికి ఎంతోమంది జైలుకు వెళ్లేవారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే రేవంత్ రెడ్డి చాలా ఓపికగా ఎదురుచూసి.. సమయం వచ్చినప్పుడు ముందుకు వెళ్లే స్వభావం కలిగిన వ్యక్తి అని టీజీ వెంకటేశ్ కితాబిచ్చారు. హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో జరిగిన ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న టీజీ వెంకటేశ్.. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి ఆర్యవైశ్యులంటే ఎంతో గౌరవం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు.. ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలను ప్రస్తావిస్తూ.. ఆర్యవైశ్యులకు రాజకీయంగా తగిన ప్రాధాన్యం, పదవులు ఇవ్వాలని కోరారు. తన పేరులోని టీజీ అంశాన్ని కూడా టీజీ వెంకటేశ్ ప్రస్తావించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర సంక్షిప్త నామంగా టీఎస్‌ను ఉపయోగించారని.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మళ్లీ టీజీని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇది తమ ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని పేర్కొన్నారు. తమ పూర్వీకులు తెలంగాణ ప్రాంతానికి చెందినవారేనని టీజీ వెంకటేశ్ స్పష్టం చేశారు. గతంలో సమైక్యాంధ్ర ఉద్యమాన్ని ప్రారంభించిన సందర్భాలను గుర్తుచేసుకున్న ఆయన.. ప్రజల మధ్య విభజన కాకుండా అందరినీ కలిపి ఉంచాలనే ఉద్దేశంతో ఆ ఉద్యమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఆర్యవైశ్యులకు రాజకీయ పదవులు ఇవ్వాలని టీజీ వెంకటేశ్ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజకీయ పోరాటాల్లో వైశ్యులు ముందుకు రారనే అభిప్రాయం కొందరిలో ఉందని.. కానీ ప్రభుత్వాలపై ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయడంలో తమ సామాజిక వర్గం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. వైశ్యులు ప్రధానంగా వ్యాపార రంగంలో ఉండటం వల్ల నిత్యం వివిధ వర్గాల ప్రజలతో సంబంధాలు కలిగి ఉంటారని చెప్పారు. ప్రజల నాడిని తెలుసుకోవడంలో ఈ సంబంధాలు ఉపయోగపడతాయని టీజీ వెంకటేశ్ పేర్కొన్నారు. ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి తన వంతుగా రూ.కోటి విరాళంగా అందిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

## గ్లోబల్ సౌత్ దేశాల ఐక్యతను చాటాలి



మొదటిపేజీ తరువాయి..

కేవలం చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని స్పష్టం చేశారు. సముద్ర మార్గాల్లో రవాణా భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్‌తో సమావేశమై భద్రతా మండలిలో సమగ్ర సంస్కరణలు తేవాలని మోదీ కోరారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు రెండో రోజు ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ దేశాలు తీసుకున్న నిర్ణయాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కనిపించే ఫలితాలుగా మారాలని స్పష్టం చేశారు. దిల్లీలో ఆమోదించిన డిక్లరేషన్, బ్రిక్స్ దేశాల ఉమ్మడి లక్ష్యాలకు స్పష్టమైన దిశ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో ఆదివారం మధ్యాహ్నం మోదీ మరోసారి మాట్లాడారు. రెండు రోజుల పాటు జరిగిన చర్చలు బ్రిక్స్‌పై తమ నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు. బ్రిక్స్ కేవలం కొన్ని దేశాలు కలిసి పనిచేసే వేదిక మాత్రమే కాదని, ప్రపంచ సమస్యలకు పరిష్కారాలు వెతికే వ్యవస్థగా మారుతోందని పేర్కొన్నారు. బ్రిక్స్ సదస్సులో తీసుకున్న నిర్ణయాలను ఇకపై కాలపరిమితితో అమలు చేయాల్సిన అవసరం ఉందని మోదీ స్పష్టం చేశారు. నిర్ణయాలు, ప్రకటనలు కేవలం ఫైళ్లలో ఉండిపోకూడదని, ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా వాటిని అమలు చేయాలని అన్నారు. చివరి స్థాయిలోనూ ఫలితాలు కనిపించేలా కలిసి పనిచేయాలని బ్రిక్స్ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రపంచం ఇప్పుడు బ్రిక్స్ నుంచి కేవలం ఆలోచనలు, హామీలను మాత్రమే ఆశించడం లేదని అన్నారు. స్పష్టమైన ఫలితాలను కోరుకుంటోందని, బ్రిక్స్ మూడో దశాబ్దంలోకి అడుగుపెడుతున్న సమయంలో ఈ అంచనాలను అందుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బ్రిక్స్ వేదికగా కీలక ప్రతిపాదనలు చేశారు. బ్రిక్స్ దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింత పెంచే దిశగా కొత్త బీమా వ్యవస్థ, ధాన్యం మార్కెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆర్థిక, భద్రతా సవాళ్లను ఎదుర్కోవాలంటే బ్రిక్స్ దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పుతిన్ అన్నారు.దిల్లీలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో పుతిన్ ఈ ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం ఉన్న అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థపై బాహ్య ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, బ్రిక్స్ దేశాలు తమకంటూ స్వతంత్ర మార్గాలను ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. పెట్టుబడులు, కార్మికులు, సాంకేతికతకు సంబంధించి స్వతంత్ర మార్గాలు తమకు ఉన్నాయని, ఇతరుల ఒత్తిళ్లను ఎదుర్కొంటూనే ముందుకు సాగగలమని చెప్పారు. రష్యాపై అమెరికా సహా పాశ్చాత్య దేశాలు విధించిన ఆంక్షల ప్రభావం ఆ దేశ చమురు ఎగుమతులపై పడింది. ముఖ్యంగా రష్యా నుంచి ముడి చమురును తీసుకెళ్లే నౌకలకు బీమా విషయంలో ఆంక్షలు సమస్యగా మారాయి. నిర్ణయించిన ధర పరిమితికి లోబడి కొనుగోలు చేసిన రష్యా చమురును మాత్రమే తీసుకెళ్లే నౌకలకు పాశ్చాత్య బీమా సంస్థలు సేవలు అందించే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బ్రిక్స్ దేశాల మధ్య కొత్త బీమా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న రష్యా ప్రతిపాదన ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఈ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది? ఏ దేశాలు ఇందులో భాగస్వామ్యం అవుతాయి? అనే విషయాలపై పుతిన్ పూర్తి వివరాలు వెల్లడించలేదు. రష్యా ప్రతిపాదనను ఇతర సభ్య దేశాలు కూడా ఉపయోగించుకోవచ్చని ఆయన చెప్పారు. నిబంధనలు లేని ప్రపంచం ట్రాఫిక్ లైట్స్ లేని కూడలి లాంటిదని, అక్కడ గందరగోళం, అశాంతి మాత్రమే మిగులుతాయని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. న్యాయం, సమానత్వం అనేవి ప్రపంచ దేశాల ఆకాంక్షలని అన్నారు. అందుకే అంతర్జాతీయ నియమ, నిబంధనలను ప్రపంచంలోని అన్ని దేశాలు కలిసికట్టుగా రాయాలే తప్ప, కొన్ని దేశాలే నిర్ణయించకూడదని స్పష్టం చేశారు. బలవంతుడిదే రాజ్యం అనే పాతకాలపు ఆలోచన విధానానికి కాలం చెల్లింపోయిందని, దానిని ఎప్పుడో వదిలిపెట్టేసి ఉండాల్సిందని అన్నారు. భారత్‌లో జరుగుతున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు రెండో సెషన్‌లో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఘనంగా ఖైరతాబాద్ గణనాథుడి ఆవిష్కరణ..

మొదటిపేజీ తరువాయి..

సుమారు 30 టన్నుల నదీ మట్టి (రాజస్థాన్ బనాస్ నది నుంచి), 20 టన్నుల ఇసుక, 25 టన్నులకు పైగా స్టీల్‌తో పాటు గడ్డి, సేంద్రియ రంగులను ఉపయోగించారు. ప్రఖ్యాత శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్ పర్యవేక్షణలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన 150 మందికి పైగా కళాకారులు మూడు నెలల పాటు శ్రమించి ఈ భారీ విగ్రహాన్ని రూపొందించారు. గత జూన్‌లో కర్రపూజతో పనులు ప్రారంభమయ్యాయి. వినాయక చవితి పర్వదినమైన సోమవారం ఉదయం 10 గంటలకు తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా మహాగణపతికి తొలి పూజ నిర్వహించనున్నారు. ఆ తర్వాత అధికారికంగా భక్తుల దర్శనాలు ప్రారంభమవుతాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా త్వరలో స్వామివారిని దర్శించుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 25 వరకు పూజలు కొనసాగనున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు, హైదరాబాద్‌లోని మరో ప్రసిద్ధ గణపతి మండపమైన బాలాపూర్‌లో ఈ ఏడాది పూరీ జగన్నాథ్ ఆలయ థీమ్‌తో మండపాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

కాగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను తొలగించి అందరికీ ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని ఆయన గణేశుని ప్రార్థించారు. వాడవాడలా వెలిసే వినాయక మండపాల్లో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని సీఎం ప్రజలను కోరారు. ఈ గణపతి నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సీఎం ఆదేశించారు. ఈ సంవత్సరం కూడా వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## జావా సముద్రంలో మునిగిన నౌక..

మొదటిపేజీ తరువాయి..

ప్రయాణిస్తోంది. "ప్రతికూల వాతావరణాన్ని ఎదుర్కొన్నట్లు నౌక నుంచి సమాచారం అందింది. దీంతో నౌక నిర్వాహకుడు ఈ సంఘటన గురించి అధికారులకు సమాచారం ఇచ్చారు" అని సహాయక కార్యాలయ అధిపతి ఐ. పుటు సుదయానా ఒక వీడియో బ్రీఫింగ్‌లో తెలిపారు.ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఆ నౌక చివరిసారిగా బంజర్‌మాసిన్‌లోని ఒక రేవు నుంచి సుమారు 148 కిలోమీటర్ల దూరంలో జావా సముద్రంలో కనిపించింది. ఆదివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో నౌక కాంటాక్ట్ మిస్సయ్యింది. స్థానిక కాలమానం ప్రకారం శనివారం ఉదయం 10:13 గంటలకు నౌక సురబయ నుంచి బయల్దేరిందని షిప్ ఆపరేటర్ పిటి విర్గో యోఎల్ రిహా తెలిపారు. నౌక సంబంధాలు కోల్పోవయిన విషయాన్ని ఆయన వెంటనే అధికారులకు చేరవేశారు. దీంతో నౌక జాడ గుర్తించడం కోసం సెర్చ్ అండ్ రెస్క్యూ బృందాలను పంపించారు. అయితే ప్రతికూల వాతావరణ కారణంగా గాలింపు చర్యలకు ఆటంకం కలుగుతోంది. అధికారులు ఓ హెలికాప్టర్‌ను సైతం రంగంలోకి దించారు. గాలింపు చర్యలను సమన్వయం చేస్తున్న సుదయానా మాట్లాడుతూ, ఓడలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు, సిబ్బంది ఉన్నందున అధికారులు అందుబాటులో ఉన్న సిబ్బంది, వనరులన్నింటినీ సమీకరిస్తున్నారని చెప్పారు. ఈ గాలింపు చర్యలో తమ ఏజెన్సీ సముద్రయాన అధికారులు, ఇతర సంబంధిత సంస్థలతో సమన్వయం చేసుకోవడంతో పాటు, ఆ ప్రాంతంలోని వాతావరణ పరిస్థితులను కూడా నిశితంగా పర్యవేక్షిస్తోందని ఆయన తెలిపారు.

## చికెన్ ధరలు ఢమాల్..

మొదటిపేజీ తరువాయి..

కొనుగోళ్లు తగ్గడంతో సరఫరా ఉన్నప్పటికీ ధరలు దిగొస్తున్నాయి. గతంలో రూ.300 దాటిన చికెన్.. ఇప్పుడు చాలా ప్రాంతాల్లో రూ.250 లోపే లభిస్తోంది. పౌల్ట్రీ మార్కెట్‌లో ధరలు డిమాండ్‌ను బట్టి మారుతుంటాయి. ప్రస్తుతం కొనుగోళ్లు తగ్గడంతో కోళ్ల ధరలపై ప్రభావం పడి.. ఫారాల వద్ద కూడా ధరలు తగ్గాయి.



తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన జోన్‌లలో చికెన్ ధరలను పరిశీలిస్తే.. ఆదివారం హైదరాబాద్ జోన్‌లో కిలో స్కిన్‌లెస్ చికెన్ రూ.235గా ఉంది. డ్రెస్డ్ చికెన్ రూ.208 పలుకుతోండగా.. రిటైల్ లైవ్ బర్డ్ కిలో రూ.134, ఫారం వద్ద లైవ్ బర్డ్ ధర రూ.107గా ఉంది. గతంలో ఉన్న ధరలతో పోలిస్తే ధరలు రూ.100 మేర పడిపోయాయి. ఇక కరీంనగర్ జోన్ పరిధిలో డ్రెస్డ్ చికెన్ కిలో రూ.208, స్కిన్‌లెస్ చికెన్ రూ.235గా ఉంది. ఫారం వద్ద లైవ్ బర్డ్ రూ.107 ఉండగా.. రిటైల్ మార్కెట్‌లో రూ.134కు విక్రయిస్తున్నారు.విజయవాడ జోన్‌లో చికెన్ ధరల్లో స్వల్ప తేడాలున్నాయి. విజయవాడలో స్కిన్‌లెస్ చికెన్ కిలో రూ.240 పలుకుతుండగా.. డ్రెస్డ్ చికెన్ రూ.212గా ఉంది. రిటైల్ లైవ్ బర్డ్ కిలో రూ.137గా ఉండగా.. ఫారం వద్ద లైవ్ బర్డ్ రూ.110గా ఉంది. హైదరాబాద్, కరీంనగర్‌తో పోలిస్తే విజయవాడలో చికెన్ ధరల్లో స్వల్ప తేడాలున్నాయి. ప్రాంతాన్ని బట్టి, చికెన్ రకం బట్టి ధరల్లో కొంత తేడా ఉంటాయి. ప్రస్తుతం తగ్గిన ఈ ధరలు ఎంతకాలం కొనసాగుతాయనేది ప్రశ్నార్థకంగా మారింది. రానున్న రోజుల్లో వినాయక చవితి, దసరా లాంటి పండుగలు వస్తుండటంతో.. చికెన్‌కు మళ్లీ డిమాండ్ పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వారాంతాలు, పండుగలు, ఇతర ప్రత్యేక రోజుల్లో చికెన్ కొనుగోళ్లు అధికమవుతాయి. డిమాండ్ పెరిగితే ధరలు కూడా మళ్లీ పెరిగే అవకాశం ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు. అటు కోడిగుడ్ల ధరలు మాత్రం పెరుగుతున్నాయి. విజయవాడ జోన్‌లో 12 గ్రుడ్ల రిటైల్ ధర రూ.80గా ఉండగా.. హైదరాబాద్ జోన్‌లో రూ.76 వద్ద కొనసాగుతోంది.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

– జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని కృపతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, పరస్పర సహకారం, ఐకమత్యంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు, నిర్వాహకులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, పర్యావరణహిత నిమజ్జనానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. విద్యుత్, అగ్నిప్రమాదాలు, ఇతర అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలను అధికారుల సూచనల మేరకు నిర్దేశిత ప్రదేశాల్లోనే సురక్షితంగా నిర్వహించాలని, ప్రజలు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## సింగరేణి కార్మికుడి ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ

– మట్టి వినాయకులు -- పర్యావరణ పరిరక్షణకు ప్రతీక




**మంచిర్యాల, 13, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే–7 గనికి చెందిన సింగరేణి కార్మికుడు జాడి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నస్పూర్ సీసీసీ కార్నర్ సెంటర్ వద్ద ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాడి రాజ్ కుమార్ మాట్లాడుతూ భక్తి, సంప్రదాయాలతో పాటు ప్రకృతి పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగుల వినియోగం వల్ల నిమజ్జనం సమయంలో నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, అందువల్ల సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని తెలిపారు. పర్యావరణంపై ఉన్న మక్కువతో తాను ప్రతి సంవత్సరం మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల్లో పర్యావరణ స్పృహ పెంపొందించడంతో పాటు భావితరాలకు ప్రకృతి పరిరక్షణపై బాధ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం తమవంతు బాధ్యతగా ఏదో ఒక కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. భక్తితో వినాయకుడిని ఆరాధించడంతో పాటు ప్రకృతిని కాపాడటం కూడా మన సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. "మట్టి వినాయకుడు -- మన ప్రకృతికి మేలు, మన భవిష్యత్తుకు భరోసా" అనే సందేశంతో పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకోవాలని జాడి రాజ్ కుమార్ కోరారు. మట్టి వినాయకులను ప్రోత్సహిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం, భక్తితో పాటు బాధ్యతను చాటుదామని పిలుపునిచ్చారు.

## రెబ్బెనపల్లి మత్స్యశాఖ సొసైటీ నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే అభినందనలు



**మంచిర్యాల, 13,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల నియోజక వర్గం దండేపల్లి మండలంలోని రెబ్బెనపల్లి హరిజన మత్స్యశాఖ సొసైటీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన పాలకవర్గ సభ్యులు మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం మంచిర్యాలలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి తమ విజయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సొసైటీ నూతన అధ్యక్షులు మొదంపల్లి లింగయ్య, ఉపాధ్యక్షులు కుశానపల్లి రాజం, ప్రధాన కార్యదర్శి కుశానపల్లి నర్సయ్య, డైరెక్టర్లు రాజయ్య, రాజలింగు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును కలిశారు. ఎన్నికల్లో నూతనంగా విజయం సాధించిన పాలకవర్గ సభ్యులందరికీ ఎమ్మెల్యే హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యశాఖ సొసైటీ అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి నూతన పాలకవర్గం సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సొసైటీ సభ్యుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్‌పై సర్పంచ్, కుమారుడి దాడి!

– గాయాలతో ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిక..
– మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 13, ప్రజా జ్యోతి :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం సలుగుపల్లి గ్రామపంచాయతీకి చెందిన మల్టీపర్పస్ వర్కర్ చొప్పదండి సత్తయ్యపై సర్పంచ్ శ్రీహరి, ఆయన కుమారుడు దాడి చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనలో సత్తయ్యకు తీవ్ర గాయాలు కావడంతో ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న సంబంధిత నాయకులు ఆసుపత్రికి వెళ్లి సత్తయ్యను పరామర్శించి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

కార్మికుడిపై దాడిని తీవ్రంగా ఖండించిన వారు.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# విఘ్నాలు తొలగే వేళ... శుభాలు వెల్లివిరిసే వేళ !

– విఘ్నవినాశకుడి ఆరాధనతో శుభారంభం – వినాయక చతుర్థి వైభవం.. శ్రీ వైష్ణవ సంప్రదాయంలో విశ్వక్సేన ఆరాధనకు ప్రత్యేక స్థానం
– భక్తి, సంప్రదాయాలతో పండుగ నిర్వహణే అసలైన వైభవం – ఇందూర్తి ఆచార్య కళ్యాణ్






**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి) :** విఘ్నాలను తొలగించి, కార్యసిద్ధిని ప్రసాదించే గణనాథుడి ఆరాధనకు ప్రతీకగా వినాయక చతుర్థి పర్వదినాన్ని దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని స్థానిక జ్యోతిష్యులు, పురోహితులు ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ తెలిపారు. హిందూ ధర్మంలో ప్రతి శుభకార్యానికి ముందు వినాయకుడిని పూజించడం అనాదిగా వస్తున్న సంప్రదాయమని, గణపతి ఆరాధనతో శుభకార్యాలకు శ్రీకారం చుడతారని చెప్పారు.

**పురాణాల్లో గణనాథుని విశిష్టత :** పార్వతీదేవి తన దివ్యశక్తితో సృష్టించిన గణపతి అనంతరం గజాననుడిగా మారి దేవతలచే ప్రథమ పూజ్యుడిగా వరం పొందినట్లు పురాణాలు పేర్కొంటున్నాయని ఆచార్య కళ్యాణ్ తెలిపారు. అందుకే యజ్ఞాలు, పూజలు, వివాహాలు, గృహప్రవేశాలు తదితర శుభకార్యాల్లో ముందుగా విఘ్నేశ్వరుడిని ఆరాధించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు.

వినాయక చతుర్థి రోజున గణపతిని ప్రతిష్ఠించి షోడశోపచారాలతో పూజించడం, మోదకాలు, ఉండ్రాళ్లు, కుడుములు వంటి నైవేద్యాలు సమర్పించడం విశేషమని చెప్పారు. వినాయకుడికి ఇష్టమైన పత్రాలతో పూజ చేయడం సంప్రదాయంలో ప్రత్యేకతను కలిగి ఉందన్నారు.

**నాటి పండుగలో భక్తి.. నేడు వైభవం :**

పూర్వకాలంలో వినాయక చవితిని కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారంతా కలిసి భక్తిశ్రద్ధలతో నిర్వహించేవారని ఆచార్య కళ్యాణ్ పేర్కొన్నారు. మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి, భజనలు, పురాణ పారాయణాలు, సామూహిక పూజలతో పండుగను ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకునేవారని తెలిపారు.

ప్రస్తుతం పట్టణాలు, గ్రామాల్లో పెద్ద ఎత్తున వినాయక మండపాలు ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, అన్నదానాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలంతా ఉత్సవాల్లో భాగస్వాములవుతున్నారని అన్నారు. అయితే ఆడంబరానికి మించి భక్తి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

**శ్రీ వైష్ణవ సంప్రదాయంలో విశ్వక్సేన ఆరాధన :** శ్రీ వైష్ణవ సంప్రదాయంలో శ్రీ విశ్వక్సేనుల ఆరాధనకు అత్యంత విశిష్టమైన స్థానం ఉందని ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ తెలిపారు. శ్రీమన్నారాయణుని సేనాధిపతిగా, భగవదాజ్ఞను నిర్వహించే ప్రధాన పరివారమూర్తిగా విశ్వక్సేనులను ఆరాధిస్తారని వివరించారు.

శ్రీవైష్ణవ ఆలయాల్లో ఉత్సవాలు, యాగాలు, కైంకర్యాలు వంటి కార్యక్రమాలను ప్రారంభించే ముందు విశ్వక్సేనుల ఆరాధన చేయడం సంప్రదాయమని తెలిపారు. కార్యక్రమాలు ఎటువంటి విఘ్నాలు లేకుండా సక్రమంగా కొనసాగాలని ప్రార్థిస్తూ విశ్వక్సేనులకు పూజలు నిర్వహిస్తారని చెప్పారు.

వినాయకుడు విఘ్నాలను తొలగించే దేవతగా విస్తృతంగా ఆరాధించబడితే, శ్రీ వైష్ణవ సంప్రదాయంలో విశ్వక్సేనులు భగవదారాధన, ఆలయ కైంకర్యాలకు విఘ్నరహితంగా మార్గం సుగమం చేసే సేనాధిపతిగా ఆరాధించబడతారని ఆయన వివరించారు.

**పర్యావరణహితంగా పండుగ నిర్వహణ :** భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని ఆచార్య కళ్యాణ్ సూచించారు. సహజ మట్టితో తయారైన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, పర్యావరణానికి హాని కలిగించని విధంగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. వినాయక చతుర్థి కేవలం ఉత్సవం మాత్రమే కాదని, భక్తి, ధార్మికత, సామాజిక ఐక్యత, సంప్రదాయ పరిరక్షణకు ప్రతీకగా నిలిచే పవిత్ర పర్వదినమని ఆయన పేర్కొన్నారు. గణనాథుడి కృపతో సర్వవిఘ్నాలు తొలగి ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సర్వసంపదలు కలగాలని ఆకాంక్షించారు.

# అమెరికాలో ప్రమాదానికి గురై కోమాలోకి వెళ్లిన స్పందన స్వదేశానికి రాక




– చికిత్స అనంతరం తల్లిదండ్రులతో కలిసి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును కలసి కృతజ్ఞతలు

**మంచిర్యాల, 13, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** అమెరికాలోని చికాగో మెట్రో స్టేషన్‌లో ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలతో కోమాలోకి వెళ్లి, చికాగోలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన మంచిర్యాల జిల్లా నస్పూర్‌కు చెందిన లగిశెట్టి స్పందన చికిత్స అనంతరం స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా స్పందన తన తల్లిదండ్రులతో కలిసి ఆదివారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ పట్టణానికి చెందిన లగిశెట్టి శ్రీనివాస్ కుమార్తె స్పందన ఎంఎస్ చదువుకునేందుకు అమెరికాలోని చికాగోకు వెళ్లారు. ఈ క్రమంలో 31-05-2026న చికాగోలోని మెట్రో స్టేషన్‌లో ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లారు. స్పందన చికాగోలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు దృష్టికి రాగానే ఆయన వెంటనే స్పందించి కుటుంబానికి అండగా నిలిచారు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న తమ కుమార్తెను చూసేందుకు అమెరికా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడడంతో స్పందన తల్లిదండ్రులకు పాస్‌పోర్ట్, వీసా మంజూరు విషయంలో ఎమ్మెల్యే సీఎంఓ అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దీంతో జూలై 2న స్పందన తల్లిదండ్రులు అమెరికాకు వెళ్లేలా సహకరించారు. అంతేకాకుండా విమాన టికెట్లు, ఇతర ఖర్చుల కోసం రూ.3 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఎమ్మెల్యే సహకారంతో అమెరికాకు వెళ్లిన తల్లిదండ్రులు తమ కుమార్తె స్పందనను చూసుకుని, ఆమె చికిత్స పరిస్థితులను తెలుసుకుని అనంతరం స్పందనతో కలిసి స్వదేశానికి తిరిగి వచ్చారు. స్వదేశానికి వచ్చిన అనంతరం స్పందన, ఆమె తల్లిదండ్రులు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును కలిసి తమ కుటుంబానికి అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో స్పందించి పాస్‌పోర్ట్, వీసా విషయంలో చొరవ తీసుకోవడంతో పాటు ఆర్థిక సహాయం అందించి తమ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే మానవత్వానికి వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా "స్పందన కుటుంబానికి అండగా నేను ఉన్నాను.. ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, కార్పొరేటర్ ఎంబాడి కుమారస్వామి, టీపీసీసీ సభ్యులు, నస్పూర్ పట్టణ ఇన్‌చార్జి నూకల రమేష్, నాయకులు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని పూజిద్దాం.. వాతావరణ సమతుల్యతను కాపాడుదాం

టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి



**మంచిర్యాల, 13 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లాలోని ప్రజలు ఆదివారం తమ ఇళ్లలో మట్టి వినాయకులను ప్రతిష్ఠించి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాల వల్ల పర్యావరణానికి నష్టం కలుగుతుందని, వాటిని చెరువులు, నదుల్లో నిమజ్జనం చేయడం ద్వారా జలవనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. పర్యావరణ కాలుష్యం వల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భావితరాల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మట్టి గణపతుల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా టీఎన్జీవో కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సత్యనారాయణ, తిరుపతి, రామ్ కుమార్, నరేందర్, సంయుక్త కార్యదర్శి సునీత, ప్రభు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండపాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి

– తెలంగాణ పోలీస్ పోర్టల్‌తో పాటు సమీప పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలి
– మండపాల వద్ద సీసీ కెమెరాలు.. 24 గంటలూ ఇద్దరు బాధ్యులు అందుబాటులో ఉండాలి : ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, సెప్టెంబరు 13 ప్రజా జ్యోతి :** వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ సూచించారు. తెలంగాణ పోలీస్ పోర్టల్‌లో మండపం పేరును నమోదు చేయడంతోపాటు సమీప పోలీస్‌స్టేషన్‌లోనూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.



మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు ముందే సురక్షిత విద్యుత్ వైరింగ్ ఏర్పాటు చేసుకోవాలని, నాణ్యమైన తీగలు, పరికరాలు వినియోగించాలని స్పష్టం చేశారు. పర్యవేక్షణ, సమన్వయం కోసం నిర్వాహకుల తరఫున కనీసం ఇద్దరు బాధ్యులు 24 గంటలూ మండపం వద్ద అందుబాటులో ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఇసుక బకెట్లు, అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్‌లకు అనుమతి లేదన్నారు. మండపాల వద్ద మద్యం, జూదం, లక్కీ డ్రాలు, అసభ్య నృత్యాలకు తావివ్వరాదని పేర్కొన్నారు. ఇతర మతాల మనోభావాలను దెబ్బతీసే ప్రసంగాలు, కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

## విత్తన గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

– ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**నేరడిగొండ సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** వినాయక చవితి పండగను పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ విత్తన గణపతులనే పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ జాధవ్ పిలుపునిచ్చారు. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన 'గ్రీన్ ఇండియా ఛాలెంజ్' కార్యక్రమంలో భాగంగా, ముఖరా (కే) మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్ తయారు చేసిన విత్తన గణపతి విగ్రహాన్ని ఎమ్మెల్యే అనిల్ జాధవ్‌కి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పర్యావరణానికి హాని కలిగించని విత్తన గణపతులను ప్రతిష్టించడం అభినందనీయమన్నారు. పూజా కార్యక్రమాలు పూర్తయిన తర్వాత ఈ విగ్రహాలను బయట ఎక్కడో కాకుండా, మన ఇంటి ఆవరణలోనే కుండీలలో నిమజ్జనం చేయాలని సూచించారు. ఇలా చేయడం వల్ల విగ్రహంలో ఉన్న విత్తనం నుండి ఒక కొత్త మొక్క మొలకెత్తి, పచ్చదనానికి బాటలు వేస్తుందని తెలిపారు. ప్రకృతి సిద్ధమైన పద్ధతుల్లో పండగలు జరుపుకుంటూ భావి తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి నిర్మాణ పనుల కోసం నిధులు మంజూరు చేసిన నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** మండలంలోని వడ్యాల్, లక్ష్మణ చాంద మండల కేంద్రంలో డబుల్ రోడ్డు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం10 కోట్ల 80 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని ఈనెల 28 తారీకు వరకు టెండర్ల ప్రక్రియ కొన సాగుతుందని నిర్మల్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సోం భీంరెడ్డి అన్నారు. నిధులు మంజూరు అయినందుకు వారు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం రోజున వడ్యాల్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్, నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు చిత్రపటాలకు అభిషేకం చేశారు.అడగగానే రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించిన నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కూచాడి శ్రీహరి రావుకు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోండ్ర నరేష్ రెడ్డి, వడ్యాల్ గ్రామ సర్పంచ్ పసుపుల నరేష్, రాచాపూర్ సర్పంచ్ బూసి మహేష్, కనకాపూర్ సర్పంచ్ సంగం రాజ్యలక్ష్మి రాజు, మాజీ జెడ్పిటిసి నారా గౌడ్, మాజీ సర్పంచులు ప్రతాపరెడ్డి, తునికి నారాయణ, గంగాధర గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతారెడ్డి, మోహన్, రవి రెడ్డి, గ్రామస్తులు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు

– జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్మల్ జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో సోదరభావంతో జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు పాటిస్తూ సహకరించాలని కోరారు.

విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. యువత క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్రజల శాంతి, భద్రతల పరిరక్షణకు నిర్మల్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు.

## సీత రామాలయాన్ని సందర్శించిన ప్రముఖ యాంకర్ రమ్యకృష్ణ



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** మండలంలోని చామనపల్లి గ్రామంలో గల ప్రసిద్ధిగాంచిన సీతారాముల ఆలయాన్ని ప్రముఖ యాంకర్ రమ్యకృష్ణ, అలియాస్ రాములమ్మ వారు మై విలేజ్ షూటింగ్ కోసం వచ్చిన సందర్భంగా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. వారికి గ్రామ సర్పంచ్ లక్ష్మి సుదర్శన్, ఉప సర్పంచ్ గంగారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూజారి మధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండపాల నిర్వాహకులు నిబంధనలు తప్పని సరిగా పాటించాలి:ఎస్పీ శ్రీనివాసరావు

★ గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

గద్వాల సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):



గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు సూచించారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేయడంతో పాటు సంబంధిత శాఖలకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని తెలిపారు.ప్రతి గణేశ్ మండపం వివరాలను పోలీస్ పోర్టల్‌లో నమోదు చేయాలని,మైక్ వినియోగానికి సంబంధిత ఎస్డీపీవో నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత లౌడ్‌స్పీకర్ వినియోగం నిషేధమని,డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు.మహిళలు,యువతుల పట్ల అసభ్య ప్రవర్తనకు తావులేకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని,మండపాల వద్ద కనీసం 2–3 మంది కమిటీ సభ్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.విద్యుత్ షార్ట్‌సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన వైరింగ్,సురక్షితమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.మండపాల వద్ద రెండు బకెట్ల నీరు,రెండు బకెట్ల ఇసుక,ఫైర్ బాల్స్ అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.భక్తుల కోసం క్యూ లైన్లు,బారికేడ్లు, వాహనాల పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వాటిని తాకకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

**నిమజ్జనంలో అప్రమత్తత:**

గణేశ్ నిమజ్జనం తేదీ,ప్రదేశం,మార్గాన్ని ముందుగానే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ కోరారు.పోలీసుల సూచనల మేరకు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని, చెరువులు,కాలువలు,నది పరివాహక ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈత వచ్చిన పెద్దలు తప్పనిసరిగా వెంట ఉండేలా చూడాలని,చిన్న పిల్లలను నిమజ్జన ప్రాంతాలకు తీసుకెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.విగ్రహాలను తరలించే మార్గంలో విద్యుత్ తీగలు,ఇతర అడ్డంకులను ముందుగానే పరిశీలించాలని తెలిపారు.మద్యం,పేకాట,ఇతర జూదాలకు దూరంగా ఉండాలని, పుకార్లను నమ్మవద్దని ఎస్పీ సూచించారు.అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,వీలైనంత వరకు మట్టి విగ్రహాలు,తక్కువ ఎత్తు గల గణపతులను ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు.అత్యవసర సమాచారం కోసం డయల్ 112 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670306కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ప్రశాంత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలు నిర్వహించేందుకు జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ శ్రీనివాసరావు కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ విరాళం

–గ్రామ సమస్యలే కాదు.. ప్రజాసేవే నా ధ్యేయం:మంథన్‌గోడ్ గ్రామ సర్పంచ్ రాజేందర్ గౌడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):

మంథన్‌గోడ్, ఎర్నగన్‌పల్లి గ్రామాలలో ఎవరైనా చనిపోయినప్పుడు దూర ప్రాంతాలలో ఉన్న బంధువులు రావడం ఆలస్యం అవుతుందని తెలిసి మృతదేహాన్ని ఉంచేందుకు ఫ్రీజర్ బాక్స్‌ను అందజేసినట్టు సర్పంచ్ కలాల్ రాజేందర్ గౌడ్ తెలిపారు. ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామంలో ప్రజల అవసరాల నిమిత్తం అంత్యక్రియలు ఆలస్యం అయినప్పుడు మృతదేహాన్ని ఉంచేందుకు డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ అందుబాటులో లేక ప్రజలు పడుతున్న ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని కాలల్ ఆశన్న గౌడ్,కాలల్ పద్మమ్మ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు కలాల్ చంద్రశేఖర్



గౌడ్,మంథన్‌గోడ్ గ్రామ సర్పంచ్ కాలల్ రాజేందర్ గౌడ్ దాతలుగా ముందుకు వచ్చి ఫ్రీజర్ బాక్స్‌ను మంథన్‌గోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ సర్పంచ్ గా ఎన్నుకోగానే గ్రామ సమస్యలను పరిష్కరించడమే కాకుండా ప్రజా అవసరాలను గుర్తించి మనకు చేతనైన సేవ చేసినప్పుడే మన పేరు నిలబెడుతుందన్నారు. గత కొంతకాలంగా మంథన్‌గోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మృతదేహాలను భద్రపరిచే ఫ్రిడ్జ్ బాక్స్ లేకపోవడం వల్ల మంథన్‌గోడ్, ఎర్నగన్‌పల్లి గ్రామాల ప్రజలు ఎవరైనా చనిపోయినప్పుడు అంత్యక్రియలు ఆలస్యం అయినప్పుడు బంధువులు దూర ప్రాంతాల నుండి వచ్చే వరకు మృతి చెందిన వ్యక్తిని భద్రపరచుకునేందుకు డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ మఖ్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తీసుకువచ్చి మృతదేహాన్ని భద్రపరచుకుని దుస్థితి ఉండేదన్నారు. ఇకపై అలాంటి పరిస్థితి ఉండొద్దన్న ఉద్దేశంతో మా కుటుంబ సభ్యులతో కలిసి మంథన్‌గోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఫ్రీజర్ బాక్స్ అందజేయడం జరిగిందని అవసరమైన వారికి ఉచితంగా ఈ సేవలు అందించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుర్వ సాయిబన్న,మాజీ ఉపసర్పంచ్ కాలల్ కృష్ణయ్య గౌడ్,జి.సత్యనారాయణ చారి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పులిమామిడి నరసింహులు,ఎల్. చందర్,సుదర్శన్ రెడ్డి,పాల అంజి,మైబు,రామచంద్ర గౌడ్ ముష్టి సత్యన్న,రాందాసు,ఆనంద్ గౌడ్,హాజీ ,బోడి కృష్ణయ్య,తుప్పలింగప్ప కుర్మయ్య,రంజిత్ కుమార్ గౌడ్, వాకిటి నరేష్,ఉప్పరి అంజి,ఎండి గౌస్,చెన్నకేశవులు,చందు గ్రామ పెద్దలు, ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, జరుపుకోవాలి

–– జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



విఘ్నాలను తొలగించే ఆది దేవుడైన శ్రీ వినాయకుని ఉత్సవాలను జిల్లా ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గణేష్ చతుర్థి పర్వదినం ప్రతి ఇంటా సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలను నింపాలని, గణనాథుని కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అభిలషించారు.

అదేవిధంగా వినాయక విగ్రహాల ఏర్పాటులో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణానికి హాని కలిగించని మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని కోరారు. పండుగల సందర్భంగా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

# బీటీ రోడ్డు పనులకు మంత్రి వాకిటి శ్రీహరి భూమి పూజ

–3 నెలల్లో రోడ్డు పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్ కు మంత్రి ఆదేశం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):

గత కొన్నేళ్లుగా రోడ్డు వ్యవస్థ సరిగ్గా లేక దండు గ్రామానికి మరియు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ప్రజలు పడుతున్న ఇబ్బందులను గత పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపనా పోలేదని, తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులతో రోడ్డును పరిశీలించి ఏర్పడిన అతి తక్కువ సమయంలోనే ప్రారంభించుకోవడం జరుగుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలోని మూడవ వార్డు కేశవ నగర్ నుండి దండు వరకు 1.7 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డుతో పాటు పెద్ద చెరువు అలుగు నీరు వెళ్లే పిత్రోగు వద్ద బ్రిడ్జి నిర్మాణం పనులకు రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి వార్డు కౌన్సిలర్ మహేష్, మున్సిపల్ చైర్మన్ మానసతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి కాలనీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఇదే రోడ్డు సమస్యపై గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి, అంతకు ముందు ఉన్న ప్రభుత్వాలకు మన గోడును విన్నవించుకున్న ఏ ఒక్కరు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులతో పాటు కాలనీ ప్రజలతో కలిసి రోడ్డును పిత్రోగు కల్వర్టును క్షుణ్ణంగా పరిశీలించి 1.7 కిలోమీటర్ల మేర 12 మీటర్ల వెడల్పు బీటీ రోడ్డుకు, ఒక మీటరు ఎత్తుతో 22 ఫీట్ల బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి సీతక్కతో చర్చించి రెండు కోట్ల 50 లక్షల రూపాయలను మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం



పట్టణాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, రోడ్లు, డ్రైనేజీలు, బ్రిడ్జిల వంటి అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని అన్నారు. మరీ ముఖ్యంగా 3,4 వార్డుల ప్రజలకు రవాణా సదుపాయం మెరుగుపరిచేందుకు మరి కొద్ది రోజుల్లో కేశవ నగర్ నుండి నల్లజానమ్మ ఆలయం వద్ద 167 జాతీయ రహదారికి అనుసంధానం చేస్తూ మరో బైపాస్ రోడ్డును మరి కొద్ది రోజుల్లో ప్రారంభించుకోవడం కూడా జరుగుతుందన్నారు. ఇలా ప్రజల అవసరాలను గుర్తించి నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి పేర్కొన్నారు. మఖ్తల్ పట్టణం అభివృద్ధి చెందాలంటే ఒకరితో సాధ్యం కాదని మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని అందరు కలిసి కట్టుగా పనిచేసినప్పుడే అభివృద్ధి చెందుతుందని, ఏది ఏమైనా మఖ్తల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకే నిరంతరంగా కృషి చేస్తున్నానని తెలిపారు. అనంతరం వార్డ్ కౌన్సిలర్ మహేష్ మాట్లాడుతూ 3,4 వార్డుల రైతులు, ప్రజలు చాలా కాలంగా రాకపోకలకు ఇబ్బంది పడుతున్న సమస్యను అతి తక్కువ సమయంలో మంత్రి వాకిటి శ్రీహరి చొరవ తీసుకొని బీటీ రోడ్డుతో పాటు బ్రిడ్జిను మంజూరు చేసి పనులను ప్రారంభించడంతోపాటు కేశవ నగర్ నుండి 167



జాతీయ రహదారి వరకు బైపాస్ రోడ్డు పనులను కూడా అతి త్వరలో ప్రారంభిస్తామని తెలపడం చాలా సంతోషంగా ఉందని మా వార్డు ప్రజల తరపున మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు మఖ్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు,3 వ వార్డు కౌన్సిలర్ మహేష్, బాలకృష్ణారెడ్డి,కోళ్ల వెంకటేష్,కౌన్సిలర్లు వెంకటేష్,రహీం పటేల్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ బోయ రవికుమార్, నీలప్ప ముదిరాజ్,డి.ఈ ఉపేందర్ రెడ్డి, కాంట్రాక్టర్ రామాంజనేయరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, కర్రెం కృష్ణ,అమరేందర్ రెడ్డి,గోవర్ధన్, శంకర్, అఫ్రోజ్, సూరి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెద్ద చింతరేవులలో వైభవంగా 48వ,చాతుర్మాస్య మహోత్సవం

★ నేడు వినాయక చవితి ప్రత్యేక పూజలు


గద్వాల సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలోని అన్నప్రసాద సత్రంలో ఉడిపి పాలిమర్ పీఠాధిపతుల 48వ,చాతుర్మాస్య మహోత్సవ నిర్వహించారు.అనంతరం పీఠాధిపతులు భక్తులకు మంత్రాక్షతలు అందజేసి ఆశీర్వచనాలు చేశారు.పెద్ద చింతరేవుల ఆంజనేయ అన్నప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.సోమవారం






దీక్షలు,ప్రత్యేక పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ నెల 25వ,తేదీ వరకు చాతుర్మాస్య మహోత్సవ దీక్షా పూజలు నిర్వహించనున్నట్లు పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు. ఆ దివారం 44వ,రోజు చాతుర్మాస్య ప్రత్యేక పూజలను పాలిమర్ పీఠాధిపతులు శ్రీ 1008 విద్యాధిశ తీర్థ శ్రీపాదులు,శ్రీ 1008 విద్యారాజేశ్వర తీర్థ శ్రీపాదులు సంయుక్తంగా నిర్వహించారు.ఉడిపి వేద అర్చక బృందం వేద మంత్రోచ్చారణల మధ్య మూలరాములకు,శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు.స్వామీజీలు భక్తులకు భాగవత,రామాయణ ప్రవచనాలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల ఆధ్వర్యంలో పవమాన హోమం,నవగ్రహ హోమం, గోపూజలను శాస్త్రోక్తంగా



వినాయక చవితి సందర్భంగా పీఠాధిపతులు ప్రత్యేకంగా వినాయక చవితి పూజలు నిర్వహించనున్నట్లు కేశవాచార్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆద్య వామనాచారి,ఆద్య కిష్టాచారి,ఆద్య మద్వాచారితో పాటు మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రేమ వివాహం చేసుకున్నాడని యువకుడి ఇల్లు ధ్వంసం

ఏడుగురు అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు: గద్వాల డీఎస్పీ మొగిలయ్య

అలంపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి):

ప్రేమించి పెళ్లి చేసుకున్నాడన్న కారణంతో యువకుడి ఇంటిని ధ్వంసం చేసిన ఘటనలో ఏడుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు గద్వాల డీఎస్పీ మొగిలయ్య తెలిపారు. గద్వాల మండలం రేపల్లి గ్రామంలో ఈ నెల 10న వివాహం చేసుకున్న యువకుడి ఇంటిని ధ్వంసం చేసిన ఘటనపై గద్వాల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో టీ. వీరన్న, పరశురాములు పరుష, వెంకటేష్ టీ. వెంకటేష్ నాయుడు, పరశురాములు, రామాంజనేయులు, గోపాల్, తిమ్మన్న తిమ్మప్పలను శనివారం సాయంత్రం అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు



వెల్లడించారు.అనంతరం నిందితులను అలంపూర్ జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపరచగా.. న్యాయమూర్తి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ మొగిలయ్య తెలిపారు. కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.

## రేపల్లెలో మాదిగలకు అండగా ప్రజా సంఘాలు!

కూల్చివేసిన ఇంటిని పరిశీలించిన నాయకులు..దాడులు పునరావృతమైతే ప్రతిఘటన తప్పదని హెచ్చరిక

గద్వాల (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 13:

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం రేపల్లె గ్రామంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన రంగముని ఇంటిని కూల్చివేసిన ఘటనపై ప్రజా సంఘాల నాయకులు స్పందించారు.ఆదివారం ఎక్స్ ఆర్మీ మై రాముడు ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు రేపల్లె గ్రామాన్ని సందర్శించి,కూల్చివేసిన ఇంటిని పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మాదిగ కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఘటనకు సంబంధించి బాధితులకు న్యాయం జరిగేలా ప్రజా సంఘాలు అండగా ఉంటాయని నాయకులు తెలిపారు.



రేపల్లె గ్రామంలో మాదిగలపై ఏ సామాజిక వర్గానికి చెందిన వారైనా దాడులకు పాల్పడితే ఇకపై ఊరుకునేది లేదని,చట్టపరంగా మరియు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతిఘటిస్తామని నాయకులు హెచ్చరించారు.గ్రామంలో శాంతి భద్రతలు కాపాడుతూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య,సీపీఎం నాయకులు ప్రసంగి బుచ్చన్న, దైవన్న, బుడ్డరాజు, శ్యాంసన్, మహేష్, సామేలు, డిష్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ కమిటీ ఎన్నిక

గద్వాల సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి): టీజీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గద్వాల డిపో ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ రీజియన్ విస్తృతస్థాయి సమావేశం ఆదివారం గద్వాలలో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన రీజియన్ కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు




వెంకన్న,రాష్ట్ర కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అలాగే జోగుళాంబ గద్వాల జిల్లా సీపీఐ కార్యదర్శి,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఎన్ఎంయూ నుంచి పలువురు ఆర్టీసీ కార్మికులు ఎంప్లాయిస్ యూనియన్‌లో చేరారు.వనపర్తి,కొల్లాపూర్ డిపోల ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు గద్వాల డిపో నాయకులు పరమేశ్వరయ్య,బసన్న,శ్రీధర్,భాస్కర్,గాల్‌రెడ్డి,గిరిరాజు తదితరులు,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# విమోచన దినోత్సవం నిర్వహించాలి

– ఓట్ల కోసం విమోచన చరిత్రను విస్మరించారు
– నిజాం పాలన నుంచి విముక్తికి 'ఆపరేషన్ పోలో'
– అమరవీరులకు ఘన నివాళి: బీజేపీ రాష్ట్ర నాయకుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి

వనపర్తి, సెప్టెంబరు 13 (ప్రజాజ్యోతి):

నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ విముక్తికి,y హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో సంపూర్ణ విలీనానికి 'ఆపరేషన్ పోలో' మార్గం సుగమం చేసిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ పోలో డే సందర్భంగా ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సేవా సంకల్ప అభియాన్ కన్వీనర్



పెద్దిరాజు ఆధ్వర్యంలో హోం మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ తెలంగాణ విమోచన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 13న సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో ప్రారంభమైన ఆపరేషన్ పోలో చారిత్రాత్మక ఘట్టమన్నారు. 1947 ఆగస్టు 15న దేశమంతా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నప్పటికీ తెలంగాణ ప్రజలు నిజాం, రజాకార్ల అణచివేత, హింస, దౌర్జన్యాలను మరో 13 నెలలపాటు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. నాటి హైదరాబాద్ సంస్థానంలో భాగమైన కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాయని, తెలంగాణలో మాత్రం అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. ఎంఐఎం పార్టీ మెప్పు కోసం మైనార్టీ ఓట్ల రాజకీయాలకు ప్రాధాన్యమిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా సేవా సంకల్ప కన్వీనర్ పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్‌గౌడ్, వారణాసి కల్పన, గొర్ల బాబురావు, జిల్లా కార్యదర్శి సరోజ, సీనియర్ నాయకులు సుమిత్రమ్మ, బాశెట్టి శ్రీనివాసులు, కొమ్ము సామేలు, బచ్చు రాము, గుంటి శివ, ఆగపోగు కుమార్, దాసరాజు ప్రవీణ్, ఎద్దుల దేవేందర్, యువమోర్చా అధ్యక్షుడు అరవింద్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కవిత, మైనార్టీ మోర్చా మాజీ అధ్యక్షుడు ఎండీ ఖలీల్, కంటెస్టెడ్ పట్టణ కార్యదర్శి చినరాయుడు, కౌన్సిలర్లు గంధం బాల, ఉండెకోటి వెంకటేష్, తిరుపతయ్య యాదవ్, కొండోజు గోపీనాథ్, వసిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధిపై అసత్య ఆరోపణలు

-- బస్సుల సౌకర్యార్థం కొండపైకి ప్రత్యేక బస్సులు
-- ఎక్కడ అవినీతికి పాల్పడకుండా ఆన్లైన్ నమోదు
-- ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు
-- సమయం వచ్చినప్పుడు సమాధానం చెపుతాం
-- ఉమామహేశ్వర పాలకమండలి సభ్యుడు పవన్ కుమార్

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధిపై కొందరు టి ఆర్ పి పార్టీ పేరుతో నాయకులుగా చలామణి అవ్వతు, అవస్థ ఆరోపణలు చేయడం సరైనది కాదని ఉమామహేశ్వర ఆలయ కమిటీ సభ్యులు విమర్శించారు. ఆదివారం పాలకమండలి సభ్యులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి చూసి ఓర్వలేక, ఉద్దేశపూర్వకంగా ఆలయంలో అక్రమాలు జరుగుతున్నాయని అవాస్తవ ఆరోపణలు చేయడం మానుకోవాలని



హితవు పలికారు. లేనిపక్షంలో సరైన సమయంలో అవాస్తవ ఆరోపణలు చేసే వారిపై తగిన బుద్ధి చెప్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ఎమ్మెల్యే వంశీకృష్ణ హాయంలో ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి నాలుగు కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు కొనసాగిస్తుండగా, ఇలాంటి అవస్థ ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని మండిపడ్డారు. అదే మాదిరిగా ఆలయ చైర్మన్ బి మాధవరెడ్డి ఆలయ అభివృద్ధికై నిరంతరాయంగా శ్రమిస్తున్నారని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కాగా కొంతమంది కావాలని బస్సుల నిర్వహణలో భాగంగా టికెట్ల ఏర్పాటులో అవినీతి రాజ్యమేలుతుందని మాట్లాడటంలో వాస్తవం లేదని పాలకమండి కమిటీ సభ్యులు పవన్ కుమార్, గండికోట దశరతం, మంత్రు నాయక్ ఆరోపించారు. అన్నదాన కార్యక్రమానికి విరాళా రూపంలో వస్తున్న రూపాయలకు ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగా అవస్థ ఆరోపణలు చేస్తే, సహించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ కమిటీ సభ్యులు భక్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షానికి కూలిన వృద్ధుని ఇంటి గోడలు గూడు కోల్పోయిన వృద్ధునీ ఆదుకోవాలి

– కోరుతున్న ప్రజలు
– పరామర్శించిన గ్రామ సర్పంచ్ గారే స్వహేంద్ర బిక్షపతి



**రాయపర్తి సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో గత రెండు రోజులుగ కురస్తున్న అకాల వర్షాల కారణంగా శనివారం రాత్రి అంబేద్కర్ (ఎస్ సి) కాలానికి చెందిన ఐత కొమురయ్య పెంకు టిల్లు మరియు మహమ్మద్ మహమూద్ చెందిన రేకుల ఇల్లు కూలిపోవడం వలన విషయం తెలుసుకున్న రాయపర్తి సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి వారి ఇండ్లను పరిశీలించి వారికి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం ను అందిస్తామన్నారు. వారి వెంట కారోబార్ మల్లయ్య గ్రామస్తులు ఉన్నారు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు వారి వారి వార్డులో ఉన్న సమస్యలను గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. గ్రామ ప్రజలు శిధిలావస్థలో ఉన్న ఇల్లలో ఉండకుండా జాగ్రత్త పడాలని చూచించారు.

## తాళ్ల పెల్లి లచ్చమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం, ఆయిల్ క్యాన్‌ను పంపిణీ

చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామాపురం గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపెల్లి ఎల్లయ్య, నాగన్న, రామ్మూర్తి, ఉపేందర్ తల్లి తాళ్లపెల్లి లచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వర్షాలు ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ తరపున 50 కేజీ ల బియ్యం, 5కేజీల ఆయిల్ క్యాన్‌ను సహాయంగా అందజేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు రామ్ స్థానిక మాజీ సర్పంచ్ చెడుపాక కుమారస్వామి, పార్టీ ముఖ్య నాయకులు ,నాగపురి సోమయ్య గౌడ్, మేకల మహేష్, నకిరేత అశోక్, చెడపాక యాకయ్య, తాళ్లపల్లి మల్లేష్ గౌడ్, తాళ్లపల్లి రామన్న, భూక్య ప్రవీణ్, సింగారపు శ్రీనివాస్, కాయి తోజు సాంబయ్య, తాళ్లపల్లి రమేష్, చెడుపాక రామ నరసయ్య, చెడుపాక మల్లేష్, చెడుపాక కృష్ణమూర్తి, ప్రసాద్, గ్యార ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కొండమ్మ భౌతిక దేహానికి దావెర అనిల్ కుమార్ నివాళి



**దేవరుప్పుల, సెప్టెంబరు 13(ప్రజాజ్యోతి):** మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుకూరి నర్సయ్య,చిలుకూరి చంద్రమౌళి తల్లి చిలుకూరి కొండమ్మ మృతి పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దావెరా అనిల్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు.ఆదివారం కొండమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కొండమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండు కృష్ణ, ఉప్పుల ఉప్పలయ్య, వార్డు సభ్యులు తోటకూరి రమేష్, జక్కుల గంగరాజు, నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షుడు ఉప్పుల ప్రకాష్, మాజీ ఎంపీటీసీ జాకిర్, నల్ల యాదగిరి, కారుపోతుల విజయ్, రసాల మల్లయ్య, ఐలయ్య, రాములు, రవి, యుగేందర్,వార్డు సభ్యుడు నరేష్, మండల సామాజిక మాధ్యమాల సమన్వయకర్త గనుపాక ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు బీమాని అనిల్‌ను పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో ముదిరాజ్ సోసైటీ అధ్యక్షులు బీమని అనిల్ తండ్రి బీమని నరేందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి, ఫౌండేషన్' తరపున'50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబిపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి ఉప సర్పంచ్ చిప్ప శ్రీనివాస్, పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, తాటికాయల భాస్కర్, బీమని యాదగిరి, బీమని రమేష్, గాదె హరీష్, తాటికాయల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారుల అప్రమత్తత




**వరంగల్ కలెక్టరేట్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** వాతావరణ శాఖ హెచ్చ రికల నేపథ్యంలో వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, రాయపర్తి మండలాల్లో అతి భారీ వర్షాలు, మిగతా ప్రాంతాల్లో భారీ నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశిం చారు. భారీ వర్షాల నేప థ్యంలో ఆదివారం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిం చిన కలెక్టర్.. జిల్లాలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్ర మత్తం చేయడంతో పాటు అవసరమైన సమాచారాన్ని వారికి ఎప్పటికప్పుడు అందించాలన్నారు. చెరువులు, వాగులు, కల్వర్టులు, వంతెనల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేం దుకు అన్ని శాఖల అధికారులు సమన్వయం తో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చోట హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్ సత్య శారద సూచించారు.

**కంట్రోల్ రూమ్:** ప్రజల సౌకర్యార్థం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసి న కంట్రోల్ రూమ్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో 9154252936 నంబర్‌కు సమాచారం అందించాలని అధికారులు తెలిపారు.

# గిరిజన బాలికల విద్యతో చెలగాటం వద్దు

(కేజీ బివి) హాస్టల్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

లంబాడ హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా అధ్యక్షులు కొర్ర రాజేందర్ నాయక్



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 13 ( ప్రజాజ్యోతి) :** రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఖిలాషాపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం హాస్టల్‌లో గత వారం రోజులుగా తాగునీటి సదుపాయం లేకపోవడంతో పాటు వాష్‌రూమ్ పైపులైన్, డ్రైనేజీ సమస్యలతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లంబాడ హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా అధ్యక్షులు కొర్ర రాజేందర్ నాయక్ అన్నారు. సమస్యల కారణంగా బాలికలను ఇళ్లకు పంపించాల్సిన పరిస్థితి ఏర్పడటంతో వారి చదువుకు, సిలబస్‌కు అంతరాయం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల తండాలు, గ్రామాల నుంచి వచ్చే గిరిజన బాలికల విద్య, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లను ఆశ్రయించి విద్యను కొనసాగిస్తున్న బాలికలకు కనీస వసతులు కల్పించకపోవడం బాధాకరమన్నారు. ఇలాంటి సమస్యలు పునరావృతమైతే విద్యార్థినులు మానసిక ఒత్తిడికి గురై చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే తాగునీరు, వాష్‌రూమ్, డ్రైనేజీ సమస్యలను పూర్తిగా పరిష్కరించి బాలికలు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా హాస్టల్ ఆవరణలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు పటిష్టమైన రక్షణ ఏర్పాటు చేసి సేఫ్ జోన్‌గా మార్చాలని కోరారు. విద్యార్థినుల భద్రతకు ముప్పు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత అన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేకంగా స్పందించి (కేజీ బివి ) హాస్టల్‌లోని సమస్యలను పరిశీలించి, సంబంధిత అధికారులతో సమీక్షించి, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ఇకపై ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పటిష్టమైన పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని కొర్ర రాజేందర్ నాయక్ విజ్ఞప్తి చేశారు. గిరిజన బాలికల విద్య, భద్రత విషయంలో ఇకపై ఏమాత్రం నిర్లక్ష్యం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, నిర్లక్ష్యం కొనసాగితే గిరిజన బాలికల హక్కులు, విద్య కోసం పోరాటం చేస్తామని కొర్ర రాజేందర్ నాయక్ హెచ్చరించారు.

# జనగామ జిల్లా స్థాయి కబడ్డీ ఏంపికలు



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** తేది:15-09-2026 మంగళవారం రోజున ఉదయం 09-00 గంటలకు మైనార్టీ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో, గీతాంజలి స్కూల్ ప్రక్కన జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాల. బాలికలు మరియు సబ్ జూనియర్ బాలికలకు జనగామ జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించబడునని జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వై కుమార్ గౌడ్, ప్రధానకార్యదర్శి తోటకూరి గట్టయ్య, కోశాధికారి ఎదునూరి ఉప్పలయ్య తెలిపినారు.

జనగామ జిల్లా జట్టుకు ఎంపిక కాబడిన జూనియర్ బాలురు కు మరియు సబ్ జూనియర్ బాలికలకు వేములవాడ ,రాజన్న సిరిసిల్ల జిల్లా యందు నిర్వహించబడు జూనియర్ బాలురకు మరియు సబ్ జూనియర్ బాలికలకు అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో జనగామ జిల్లా తరుపున పాల్గొంటారు కావున ఇట్టి జనగామ జిల్లా బాలురు మరియు బాలికలు కబడ్డీ జట్టు ఎంపిక పోటీలలో పాల్గొనాల్సిందిగా కొరనైనది.

# చేయూత కోసం ఎదురుచూస్తున్న కాంగ్రెస్ కార్యకర్త..





- అనారోగ్యంతో మంచానికే పరిమితమైన పుల్లూరి దిలీప్ గౌడ్
- వైద్యానికి లక్షల ఖర్చు.. ఆర్థిక సాయం కోసం ఎదురుచూపులు
- పట్టుదలలు, పట్టింపులు పక్కన పెట్టి ప్రాణాన్ని కాపాడుదాం

**పర్వతగిరి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** కష్టకాలంలో పార్టీ కోసం నిలిచిన కార్యకర్తకు ఇప్పుడు పార్టీ శ్రేణులే అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైంది. పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన పుల్లూరి దిలీప్ గౌడ్ గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఎటూ కదల్లేని పరిస్థితిలో ఇంటికే పరిమితమయ్యారు.

వైద్య చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లాల్సి ఉన్నప్పటికీ.. చికిత్స, మందులకు భారీగా ఖర్చు అవుతుండటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వైద్యం చేయించుకోవడానికి డబ్బులు లేక, ఎవరో ఒకరు ముందుకొచ్చి ఆదుకుంటారనే ఆశతో దిలీప్ గౌడ్ దీనస్థితిలో మంచానికే పరిమితమై ఉన్నారని సన్నిహితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిలీప్ గౌడ్ సాధారణ కార్యకర్త కాదు. గతంలో వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, పర్వతగిరి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, కాంగ్రెస్ కోసం ఎన్నో సంవత్సరాలు పనిచేసిన కార్యకర్తగా ఆయనకు పార్టీ శ్రేణులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. పార్టీ కోసం ఒకప్పుడు ముందుండి పనిచేసిన అదే కార్యకర్త.. నేడు తనకు వైద్యం చేయించుకునేందుకు సహాయం కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు రాజకీయ భేదాలు, పట్టుదలలు, పట్టింపులు పక్కన పెట్టి మానవతా దృక్పథంతో దిలీప్ గౌడ్‌కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఒక్కొక్కరు తలో చేయి వేస్తే.. ఒక నిండు ప్రాణాన్ని కాపాడగలం. పార్టీ కోసం పనిచేసిన మన తోటి కార్యకర్తను ఈ కష్ట సమయంలో ఒంటరిగా వదిలిపెట్టకుండా ఆదుకుందాం" అని కోరుతున్నారు.

**ఆర్థిక సహాయం చేయదలచిన వారు :** కందికట్ల అనిల్ 96526664737 చిన్న సహాయం అయినా.. ఈ సమయంలో దిలీప్ గౌడ్ కుటుంబానికి ఎంతో పెద్ద అండగా నిలుస్తుంది.

# భారీ వర్షాన్ని సైతం లెక్కచేయని అరూరి రమేష్!

- మృతుల కుటుంబాల వద్దకు స్వయంగా వెళ్లి పరామర్శ..
- కన్నీటి వేళ అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే

**పర్వతగిరి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** భారీ వర్షం కురుస్తున్నా వెనకడుగు వేయలేదు.. బాధలో ఉన్న కుటుంబాలను పరామర్శించేందుకు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వారి ఇళ్లకు వెళ్లారు వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్. మృతుల కుటుంబాలకు అండగా నిలిచి, వారి దుఃఖంలో తాను భాగస్వామి నని భరోసా కల్పించారు. పర్వతగిరి మండలం బూర్గుమల్ల గ్రామానికి చెందిన బొబ్బల భగీరథ రెడ్డి కుమార్తె లక్ష్మి చంద్ర రెడ్డి పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో మృతి చెందడంతో ఆ కుటుంబం విషాద లో మునిగిపోయింది. విష యం తెలుసుకున్న అరూరి రమేష్ బూర్గుమల్లకు చేరుకుని మృతురాలి పార్థివ దేహానికి నివాళులర్పించి,





కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా సోమారం గ్రామానికి చెందిన రాపాక మధు తల్లి సమ్మక్క మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని కూడా ఆయన పరామర్శించారు. సమ్మక్క పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారికి మనోధైర్యం కల్పించారు.

**వర్షం కురిసినా.. బాధ్యత నుంచి వెనక్కి తగ్గని నేత!**

ప్రజల కష్టాల్లో, ముఖ్యంగా కుటుంబాల్లో విషాదం చోటుచేసుకున్న సమయంలో అండగా నిలవడమే నిజమైన ప్రజా సేవ అని అరూరి రమేష్ అన్నారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మృతుల కుటుంబాల వద్దకు వెళ్లడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. నాయకుడు అంటే పదవిలో ఉన్నప్పుడే కాదు.. ప్రజల కష్టసుఖాల్లోనూ తోడుగా ఉండాలని ఆయన చూపించినట్లు పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యం. మనోజ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, స్థానిక సర్పంచులు ఏర్పుల శ్రీనివాస్, ఎలికట్టె కృష్ణవేణి వేణు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మండల నాయకులు చింతల శ్రీనివాస్, బూర శ్యామ్, జంగిలి యాకయ్యతో పాటు మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

– మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న యాదవ్
– లబ్ధిదారుల ఇంటికే స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**దేవరుప్పుల, సెప్టెంబరు 13 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న యాదవ్ అన్నారు.దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్తవాడలో ఆదివారం వార్డు మెంబర్ తోటకూరి రమేష్‌తో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ప్రభుత్వం అందిస్తున్న కార్డులను నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే అందించడం ద్వారా ప్రజలకు మరింత చేరువగా పాలన సాగుతోందని వెంకన్న యాదవ్ పేర్కొన్నారు.

కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకుల సంతోష్, కారుపోతుల విజయ్ పాల్గొన్నారు.

## కొండమ్మ భౌతికదేహానికి ఏల సుందర్ నివాళి



**దేవరుప్పుల, సెప్టెంబరు 13(ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన చిలుకూరి నారాయణ,చంద్రమౌళిల తల్లి చిలుకూరి కొండమ్మ మృతి చెందగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకుడు, సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్ ఆదివారం కొండమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. కొండమ్మ మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని,ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు,యువజన నాయకులు,గ్రామస్తులు పాల్గొని కొండమ్మకు నివాళులర్పించారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన రషీద్‌కు ఘన సత్కారం



**దేవరుప్పుల, సెప్టెంబరు 13 (ప్రజాజ్యోతి):** దేవరుప్పుల మండలంలోని కడవెండి సెయింట్ జాన్ బిట్టో హైస్కూల్ ఉపాధ్యాయుడు ఎం.డి. రషీద్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. జనగామలో శనివారం టీఆర్ఎస్ఎంఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు కార్యక్రమంలో రషీద్‌ను శాలువా కప్పి, మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయుడు రషీద్‌ను పలువురు ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

## భారీ వర్షానికి కూలిన ఇల్లు

ఆర్థిక సహాయం అందించిన ఉల్లెంగల వెంకట్



**రాయపర్తి సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఐత కొమురయ్య ఇల్లు ఇటీవల రెండు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తుండడంతో ఇల్లు ఆదివారం కూలిపోవడం జరిగింది. వృద్ధులైన దంపతులు నిరాశ్రయులు కావడంతో కష్టాల్లో వున్నా కొమురయ్య కుటుంబానికి ఊల్లెంగుల వెంకట్ వెంకట రమణ పెయింట్స్ అండ్ ఐరన్ సిమెంట్ షాప్ రాయపర్తి 2,500 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ప్రభుత్వం వృద్ధుని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విద్యుత్తు కోతలపై తెలంగాణ పల్లెల్లో ఉద్యమ జ్వాల కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఆగ్రహం

దేవరకొండ, సెప్టెంబర్ 13,( ప్రజా జ్యోతి) :
తెలంగాణ పల్లెల్లో కరెంట్ కోతలతో రైతాంగం తీవ్ర గోస పడుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై పల్లెలు ఉద్యమ బాట పట్టాయని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన నిరంతరాయ ఉచిత విద్యుత్ హామీ ఏమైందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో



కరెంట్ కష్టాలతో రైతులు విలవిలలాడుతున్నారు. కనీసం 7 గంటల కరెంట్ కూడా ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ సర్కార్ ఉంది. అప్రకటిత విద్యుత్ కోతలు, లో-వోల్టేజ్ సమస్యల వల్ల పొలాలకు నీరందక పంటలు కండ్ల ముందే ఎండిపోతుంటే రైతులు గుండె కోత అనుభవిస్తున్నారు. పంటలు ఎండుతున్నా పట్టించుకోని ఈ మొండి ప్రభుత్వానికి రైతుల ఆగ్రహ జ్వాలల్లో భస్మం కాక తప్పదు అని హెచ్చరించారు.
రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కోతలపై రైతుల పోరుబాట పడ్డారని, సబ్‌స్టేషన్ల ముట్టడులు, ధర్నాలు, రాస్తారోకోలతో పల్లెలు రగులుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో రైతాంగానికి అండగా నిలిచిన విద్యుత్ రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని, కరెంట్ కోతలతో అన్నదాతలను ఇబ్బంది పెడుతున్న ఈ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు తిరస్కరించడం ఖాయమని రమావత్ రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు. రైతుల పొలాలకు వెంటనే నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన దైద రవీందర్

కేతేపల్లి, సెప్టెంబర్ 13: ప్రజా జ్యోతి
నకిరేకల్ నియోజకవర్గంలోని కేతేపల్లి మండలం చీకటి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బుర్రి నరేష్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.
అదేవిధంగా కొర్లపాడు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు మాధగొని మహేష్ గౌడ్ అమ్మమ్మ తండు చంద్రమ్మ మృతి చెందడంతో ఆమె మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
ఈ కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి కోట పుల్లయ్య, మాజీ జెడ్పీటీసీ వెంకట నర్సయ్య, మాజీ ఎంపీటీసీ నర్మద నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కోట వెంకటేశ్వరరావు, కుమ్మరి నాగయ్య, కొర్లపాడు గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు భయ్యా అంజయ్య యాదవ్, సీనియర్ నాయకులు బీరోల్ ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అమృత రెడ్డి, లింగరాజు, నల్లపు లింగయ్య, బుద్దే గణేష్, అప్పని లింగయ్య, కోట సైదయ్య, రామలింగయ్య, సాయి, బుర్రి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

–చింతపల్లి బయన్న సీపీఎం మండల కార్యదర్శి

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 13 ( ప్రజా జ్యోతి): : సిపిఐ (ఎం) అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, ప్రజా ఉద్యమాల స్ఫూర్తిదాత కామ్రేడ్ సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సందర్భంగా నార్కెట్ పల్లి మండల కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవన్ లో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శిమాట్లాడుతూ... సీతారాం ఏచూరి జీవితాంతం కార్మికులు, కర్షకులు, పేదలు, సామాన్య ప్రజల హక్కుల కోసం నిరంతరం



పోరాడారని అన్నారు. భారతదేశంలో లౌకిక, ప్రజాస్వామ్య, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశంలో మతోన్మాదం, కార్పొరేట్ అనుకూల విధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విశాల ప్రజా ఐక్యతను నిర్మించడంలో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పార్లమెంటరీ రాజకీయాలతో పాటు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడంలో ఆయన చేసిన కృషి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, మహిళలు మరియు విద్యార్థుల సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేయడమే సీతారాం ఏచూరికి నిజమైన నివాళి అని అన్నారు. సీతారాం ఏచూరి చూపిన ప్రజా పోరాటాల మార్గంలో పయనిస్తూ, దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.సీతారాం ఏచూరి ఆశయాలను సాధిద్దా మన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు, కుమ్మరి శంకర్, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య,దండు రవి,అర్ధం శ్రీను,మంద గిరి, మంద గోపాలు, దుర్గయ్య, మహేష్,నరసింహ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో కస్తూర్బా!

**బాలికలకు తాగునీటి కష్టాలు..**
**భోజనంపైనా ఫిర్యాదులు**
**రెండు బోర్లు చెడిపోయాయి.. మిషన్ భగీరథ నీటిపైనే ఆధారం**
**నాలుగు రోజులుగా వంట కార్మికులు గైర్హాజరు.. ప్రైవేట్ వ్యక్తులతో వంట**
**పేరెంట్స్ మీటింగ్‌లో వెలుగులోకి వచ్చిన విద్యార్థినుల ఇబ్బందులు**

మల్లేపల్లి, సెప్టెంబర్ 13,(ప్రజాజ్యోతి):
మండల పరిధిలోని కోలు ముంతలపాడు గ్రామపంచాయతీలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సమస్యలు విద్యార్థినులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయనే ఫిర్యాదులు వెలువడ్డాయి. తాగునీటి సమస్యతో పాటు భోజనం విషయంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం నిర్వహించిన పేరెంట్స్ సమావేశంలో విద్యార్థినులు తమ సమస్యలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకురావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చినట్లు తల్లిదండ్రులు తెలిపారు. హాస్టల్‌లో సరిపడా నీరు అందుబాటులో ఉండటం లేదని, భోజనం కూడా సక్రమంగా అందడం లేదని పిల్లలు చెప్పినట్లు వారు పేర్కొన్నారు. చాలీచాలని ఆహారం అందుతున్నట్లు విద్యార్థినులు చెప్పడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.తమ సమస్యలను బయటకు చెప్పుకుంటే పాఠశాల సిబ్బంది భయపెడుతున్నారని కొందరు విద్యార్థినులు చెప్పినట్లు




తల్లిదండ్రులు ఆరోపించారు. దీంతో పిల్లలు తమ ఇబ్బందులను బయటకు చెప్పుకోలేక మౌనంగా భరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా**

ఈ విషయంపై పాఠశాల ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా, నాలుగు రోజులుగా వంట కార్మికులు విధులకు హాజరు కాకపోవడంతో బయట నుంచి ప్రైవేట్ వ్యక్తులను తీసుకువచ్చి వంట చేయిస్తున్నామని తెలిపారు. వంట కార్మికుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు.పాఠశాలలో ఉన్న రెండు బోర్లు చెడిపోవడంతో ప్రస్తుతం నీటి లభ్యత లేక అన్ని అవసరాలకు మిషన్ భగీరథ నీటినే వినియోగిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. అయితే కొన్ని సందర్భాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే పాఠశాలలో కూడా నీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు.

**అధికారుల పర్యవేక్షణ ఎప్పుడు?**

కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న బాలికలకు తాగునీరు, నాణ్యమైన భోజనం, వసతి వంటి కనీస సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది. బోర్లను వెంటనే మరమ్మతు చేయడంతో పాటు ప్రత్యామ్నాయ నీటి సదుపాయం కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.అలాగే వంట కార్మికుల కొరతకు శాశ్వత పరిష్కారం చూపి విద్యార్థినులకు సమయానికి, సరిపడా భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.విద్యార్థినుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ప్రిన్సిపాల్ ఇచ్చిన వివరణ నేపథ్యంలో సంబంధిత ఉన్నతాధికారులు పాఠశాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. బాలికల సంక్షేమానికి సంబంధించిన అంశం కావడంతో అధికారులు ఎంత త్వరగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## కొలనుపాక ముదిరాజు సంఘం బోల్ల బోని తోట అధ్యక్షుడిగా సత్యనారాయణ

ఆలేరు సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక ముదిరాజు సంఘం బోల్ల బోని తోట నూతన గుర్రాల మహేందర్, ముఖ్య సలహాదారులు మాటూరి నర్సింలు, గడ్డం శంకర్, చాడరాజు, మామిళ్ళ ఉప్పలయ్య గుర్రాల బాలకృష్ణ నేరేళ్ల సోమరాజు, నేరెళ్ల రాజు లు



కమిటీని సంఘం కుల పెద్దమనిషి పారుపల్లి వెంకటేష్, గౌరవ అధ్యక్షులు చాడ నాగరాజు ఆధ్వర్యంలో నూతన కమిటీ నిర్వహించగా అధ్యక్షుడిగా చాడ సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా దాసరి ఆంజనేయులు, యాట ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల బాలరాజు, సహాయ కార్యదర్శిగా నేరెళ్ల శంకర్, అంకిరెడ్డి శీను, తోడేటి నరేందర్, కోశాధికారిగా దేగల శ్రీకాంత్, ఉపకోషాధికారిగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుర్రాల రమేష్, యాట వెంకటేష్, గుర్రాల శ్రీను, కర్రే సునీల్, చింతల రామచంద్రం, దాసరి శ్రీకాంత్, పారుపల్లి శ్రీను, యాట ఉపేందర్, చొప్పరి శేఖర్, దేగల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## అన్నమయ్య కళా సమితి అవార్డుల ప్రదానం

విద్యావేత్త డాక్టర్ నల్గొండ రమేష్,
జానపద కళాకారుడు డప్పు పాపయ్యకు పురస్కారాలు

నల్లగొండ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో అన్నమయ్య కళా సమితి



ఫౌండేషన్ 11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షురాలు సుమలత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన 11 మంది ప్రముఖులకు అవార్డులు ప్రదానం చేశారు.శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, పెరక కొండారం పాఠశాలలో జీవశాస్త్రం బోధిస్తున్న డాక్టర్ నల్గొండ రమేష్‌కు విద్యా రంగంలో పురస్కారం లభించింది.అదేవిధంగా శాలిగౌరారం మండలం అంబర్‌పేట గ్రామానికి చెందిన ప్రముఖ జానపద కళాకారుడు డప్పు పాపయ్యకు జానపద



కళారంగంలో విశిష్ట సేవలకు అవార్డు అందించారు.ప్రముఖ సినీ నటుడు, రాజకీయవేత్త బాబు మోహన్ చేతుల మీదుగా డాక్టర్ నల్గొండ రమేష్, డప్పు పాపయ్య అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ పూల సతీష్" పోలగోని సర్వయ్య, డాక్టర్ సందీప్, నిమ్మల వీరాస్వామి, పలువురు ప్రముఖులు వారిని అభినందించారు.

## మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ

వినాయక మండపాల వద్ద పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ
మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్‌ను అందించగలమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పండుగను జరుపుకోవాలని కోరారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగుల వినియోగం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, తద్వారా పర్యావరణంతో పాటు ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. పర్యావరణహిత మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రతి వార్డుకు రెండు చొప్పున ఐదు అడుగుల మట్టి విగ్రహాలతో పాటు కాలుష్య నియంత్రణ మండలి అందించిన చిన్న మట్టి విగ్రహాలను కలిపి మొత్తం 1,000 మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేసినట్లు తెలిపారు.

**మండపాల వద్ద పరిశుభ్రతకు ప్రాధాన్యం:**

వినాయక మండపాల నిర్వాహకులు పర్యావరణ పరిరక్షణతో పాటు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నివేదిత లక్షాది సూచించారు.మండపాల పరిసరాల్లో చెత్తను రోడ్లపై వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని,చెత్త సేకరణకు వచ్చే మున్సిపల్ ట్రాక్టర్ సిబ్బందికి అందజేయాలని కోరారు.పారిశుద్ధ్య సిబ్బందితో మండపాల కమిటీ సభ్యులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. భక్తిశ్రద్ధలతో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో వినాయక




చవితి వేడుకలను నిర్వహించాలని ఆమె కోరారు. ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ ప్రణయ్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కౌన్సిలర్లు జ్యోతి, శ్రీవిద్య, కరుణాకర్, పోలగాని మాధవి, కృష్ణ, రాపర్తి భవాని, శ్రీనివాస్, గుణగంటి హేమ, సతీష్, నాగుల వాసు, కొణతం రాజేష్, బత్తుల మంగమ్మ వెంకన్న, పిట్టల భవాని, రమేష్, గండూరి రమేష్, పిడమర్తి కీర్తి, లవన్, ఇందుశ్రీ, అనిల్, ఎలుగురి ఇందిరా వెంకన్న, మున్సిపల్ సిబ్బంది ఎం.డి. గౌసుద్దిన్, ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్, యాదగిరి, అజిముద్దిన్, కృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీకి 200 గజాల స్థలం విరాళం..

భర్త జ్ఞాపకార్థం భార్య నర్మద సేవా నిర్ణయం
లక్షల విలువైన భూమిని గ్రామాభివృద్ధికి అందజేత

అనంతగిరి( ప్రజా జ్యోతి) న్యూస్ సెప్టెంబర్ 13 2026:
అనంతగిరి మండలంలోని అజ్మీర తండా గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణం కోసం కంసాని రామారావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి నర్మద 200 గజాల స్థలాన్ని విరాళంగా అందజేశారు. ఆదివారం గ్రామస్థుల సమక్షంలో స్థలానికి



సంబంధించిన పత్రాలను పంచాయతీ ప్రతినిధులకు అందించారు. లక్షల రూపాయల విలువైన స్థలాన్ని గ్రామ అభివృద్ధి కోసం విరాళంగా ఇవ్వడం అభినందనీయమని సర్పంచ్ అజ్మీర శ్రీవిద్య బాలకృష్ణ పేర్కొన్నారు. పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి స్థలం సమకూరడంతో నిర్మాణ పనులకు మార్గం సుగమమైందన్నారు. నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీ మరింత అభివృద్ధి చేసేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా నర్మదను సర్పంచ్‌తో పాటు మాజీ ఎంపీటీసీ గింజుపల్లి రమేష్ అభినందించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో సబ్‌కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 13,(ప్రజాజ్యోతి):
ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి, గుమ్మడవల్లి పోలింగ్ కేంద్రాలను దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి, సబ్‌కలెక్టర్





కరోలీన్ చింగ్ తీయాన్ మావి ఐఏఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులతో ఎన్నికల ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న నోటీసులు, విచారణ ప్రక్రియ, ఫొటోల అప్‌లోడ్ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్లతో మాట్లాడి చేంజింగ్ ఎస్ఐఆర్ ప్రక్రియపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఓటరుగా నమోదు అయ్యారా నమోదు విషయంలో ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో దేవరకొండ అసెంబ్లీ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్, సూపర్‌వైజర్లు ఆర్ఐ శ్రీను, జేఏలు శ్రీను, సంగీత, బీఎల్‌వోలు సత్యం, కమల, శోభ, జ్యోతి, వెంకటమ్మ, నారాయణ, రతన్‌లాల్, సీసీ హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

మునుగోడు,13, సెప్టెంబర్, మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా DCCB చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తూ, లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వన్యప్రాణుల రక్షణకు అటవీశాఖ ప్రత్యేక నిఘా





**ఇందల్వాయి. ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 13** ఇందల్వాయి: మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయ పరిధిలోని యానంపల్లి సెక్షన్‌లో వన్యప్రాణుల సంరక్షణకు అటవీశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ ఆధ్వర్యంలో అధికారులు అడవుల్లో పర్యటిస్తూ జంతువుల యోగక్షేమాలను పరిశీలిస్తున్నారు. అడవుల్లో వన్యప్రాణులను వేటాడి చంపడం చట్టవిరుద్ధమని, వన్యజీవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రేంజ్ ఆఫీసర్ తెలిపారు. వేటగాళ్ల కదలికలను అడ్డుకునేందుకు అటవీ ప్రాంతంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అడవుల్లో వేటగాళ్లు సంచరిస్తూ జంతువులను వేటాడుతున్నారనే సమాచారం అందడంతో అటవీశాఖ సిబ్బంది అప్రమత్తమయ్యారు. వేటగాళ్ల కోసం అడవిలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచుతూ వన్యప్రాణులకు ఎలాంటి హాని కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ సురేందర్, బీట్ ఆఫీసర్‌తో పాటు అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు. వన్యప్రాణుల వేటకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

### పిఆర్‌టియు జిల్లా
## అధ్యక్షునికి బోధన్ వీడీసీ ఘన సన్మానం



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 13..** నిజామాబాద్ జిల్లా స్థాయిలో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పీఆర్‌టీయూ) ఉపాధ్యాయ సంఘంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా బోధన్ పట్టణానికి చెందిన వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు ఎంబెల్లి శంకర్ ఎన్నిక కావడంతో బోధన్ పట్టణ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి కల్యాణ మండపంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు, పట్టణ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఎంబెల్లి శంకర్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎంబెల్లి శంకర్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, విద్యారంగ అభివృద్ధికి మరింత సేవలందించాలని ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. వీడీసీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి, పీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాము, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, బీజేపీ పట్టణ అధ్యక్షులు గోపి తదితరులు ఉన్నారు.

## గురుపూజోత్సవంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ముప్కాల్, ప్రజాజోతి, సెప్టెంబర్ 13** బడ్జెట్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ముప్కాల్ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.డి. పసియుద్దిన్, దాసరి లావణ్యలను మాజీ మంత్రి, బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యారంగానికి వారు చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సన్మానించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా కృష్ణవేణి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ధర్మపురి, ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ చావన్ రాజేందర్, డైరెక్టర్లు నర్సయ్య, రాజేందర్, శ్రీనివాస్ తదితరులు ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించారు.

### ఘనంగా బీర్కూర్ ప్రెస్ క్లబ్
## కోశాధికారి పుల్లేని సునీల్ జన్మదిన వేడుకలు




**బీర్కూర్, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 13:** జర్నలిజాన్ని సామాజిక సేవగా భావిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో తనవంతు కృషి చేస్తున్న బీర్కూర్ ప్రెస్ క్లబ్ కోశాధికారి పుల్లేని సునీల్ 39వ జన్మదిన వేడుకలు ఆదివారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు కేక్ కట్ చేసి సునీల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సునీల్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, జర్నలిజం రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రెస్ క్లబ్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొప్పుల గంగాధర్, అధ్యక్షులు దుర్గం సాయిలు, ఉపాధ్యక్షులు గాంధీ, బోనగిరి నారాయణ, ప్రధాన కార్యదర్శి విట్టల్, కార్యవర్గ సభ్యులు ఎం. నాగేష్, కొప్పుల శ్రీకృష్ణ, ఎన్ . శ్రీనివాస్, ఎస్. బాలకృష్ణ తదితరులు పాల్గొని సునీల్‌ను ఆశీర్వదించారు.

## పెద్ద టాక్లీలో కొత్త ఓటర్ల కోసం దరఖాస్తుల స్వీకరణ

**డోంగ్లి సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం పెద్ద టాక్లీలో పోలింగ్ కేంద్రంలో ఆదివారం కొత్త ఓటర్ల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఫారం-6 ద్వారా కొత్త ఓటరు, ఫారం-8 ద్వారా ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు గురించి దరఖాస్తులు స్వీకరించినట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్వోలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల సమావేశం

**ప్రజా జ్యోతి లింగంపేట సెప్టెంబర్ 13** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమకు విద్యార్థులు నేర్పిన గురువులతో శనివారం పాఠశాలలో సమావేశమయ్యారు పాఠశాల అభివృద్ధి విద్యార్థుల విద్య ప్రగతి మరియు భవిష్యత్తు అవసరాలపై సవివరంగా చర్చించారు పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు విద్యార్థులకు అవసరమైన విద్యా వనరులు డిజిటల్ మరియు సాంకేతిక సదుపాయాలు క్రీడా సామాగ్రి గ్రంథాలయ అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల అభివృద్ధి కోసం అర్హత కమిటీని ఏర్పాటు చేశారు పాఠశాల అభివృద్ధికి అవసరమైన వనరులను సమకూర్చాలని నిర్ణయించారు పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో భవనంపై ఇనుప రేకులు వేయించాలని అందుకు అవసరమైన డబ్బులు సమకూర్చుతామని తీర్మానించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు భారీగా విరాళాలను ప్రకటించారు ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా తమ పాఠశాలను తామే అభివృద్ధి చేసుకుంటాం అనే లక్ష్యంతో పాఠశాలలో పనిచేసిన రిటైర్ టీచర్లు విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు సింగ్ పూర్వ విద్యార్థుల సంజీవరెడ్డి విటల్ రెడ్డి బట్టు నారా గౌడ్ తమ్మి నారాయణ ఫరూక్ యు బాలయ్య సర్పంచ్ గౌడ రవి పాల్గొన్నారు

### బీసీ విద్యార్థి విభాగం జిల్లా
## అధ్యక్షుడిగా దండుగుల లింగమయ్య



**ఎల్లారెడ్డి , సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి )** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించిన సమావేశంలో పలు బీసీ సంఘాల నేతలు పాల్గొని ఆర్. కృష్ణయ్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా బీసీ విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా దండుగుల లింగమయ్యను నియమిస్తూ నియామకం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య ట్లాడుతూ... విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయాలని లింగమయ్యకు సూచించారు. అనంతరం నూతనంగా నియమితులైన దండుగుల లింగమయ్య మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అప్పగించిన పదవి బాధ్యతలను క్రమశిక్షణతో, అంకితభావంతో నిర్వహిస్తానని తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన తెలంగాణ బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్ నేతకి, కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చింతల శంకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత, బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రవణ్ కుమార్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రతాప్ రెడ్డి

★ రెండో వార్డులో సొంత నిధులతో వినాయక మండపం ఏర్పాటు



**జిన్నారం(ప్రజాజ్యోతి)** ఇచ్చిన మాటకు కట్టుబడి రెండో వార్డు దుర్గమ్మ గుడి కాలనీలో వినాయక మండపాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాపరెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేశారు. ఆదివారం మండపం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు,




ఎన్నికల సమయంలో స్థానికులకు ఇచ్చిన హామీ మేరకు రెండో వార్డులో వినాయక మండపాన్ని ఏర్పాటు చేసినట్లు వంగేటి ప్రతాపరెడ్డి తెలిపారు. ప్రజల ఆధ్యాత్మిక, సామాజిక అవసరాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని చెప్పారు. కాలనీలో వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని సొంత నిధులతో మండపాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రతాపరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో నాయకులు వంగేటి రాజిరెడ్డి, పూడూరు సుధాకర్, వేణుమాధవ్‌రెడ్డి, గాండ్ల శ్రీనివాస్, రంగారెడ్డి, తొర్రి యాదగిరి, పర్వతాలు, బాలాచారి, నాగారం యాదగిరి, పుట్టి వినోద్, మేదర్ వినోద్, మున్ని భాస్కర్, తొర్రి బాబు, మున్ని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించాలి

* సమాజం నుండి మాదకద్రవ్యాలను తరిమికొట్టాలి..
* ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తి పెంపొందించుకోవాలి..
* క్రీడలు.. క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం
* ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి









**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)** ప్రస్తుత పోటీ ప్రపంచంలో మానసిక ప్రశాంతత, శారీరక ధారుఢ్యత కోసం విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని.. నియోజకవర్గంలో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే జిఎంఆర్ సౌజన్యంతో ఛాంపియన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక ప్రథమ జాతీయ స్థాయి కరాటే, కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై.. లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పటాన్ చెరు కేంద్రంగా జాతీయ స్థాయిలో కరాటే, కుంగ్ ఫూ పోటీలు నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. వివిధ రాష్ట్రాల నుండి సుమారు 2000 మంది క్రీడాకారులు టోర్నమెంట్ కు హాజరు కావడం పటాన్ చెరు నియోజకవర్గం యొక్క ఖ్యాతిని నలుదిశలా చాటి చెప్పినట్లు అయ్యిందని అన్నారు. చిన్ననాటి నుండి తనకు క్రీడలు అంటే ఎంతో మక్కువ అని, నియోజకవర్గ స్థాయిలో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. దశాబ్దాల చరిత్ర కలిగిన పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానాన్ని ఆధునికరించడంతోపాటు.. ఏడాది పొడవునా వివిధ క్రీడ అంశాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ స్థాయి క్రీడాకారుల కోసం నియోజకవర్గ వ్యాప్తంగా మూడు మినీ స్టేడియాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాలు అత్యంత ప్రమాదకరంగా మారాయని. సమాజం నుండి వాటిని తరిమి కొట్టడంలో ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థి దశ నుండి పిల్లలకు వాటి దుష్పరిమానాలను వివరించాలని కోరారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల పైన ఆసక్తి పెంచుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. క్రీడాకారులకు ఎటువంటి సహకారం కావాలన్న తనను సంప్రదించాలని కోరారు. జాతీయస్థాయి పోటీలు నిర్వహణకు సంపూర్ణ సహకారం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కు నిర్వాహకులు, క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, రామ్మోహన్, షకీల్, చంద్రకుమార్, కరాటే మాస్టర్లు లక్ష్మణ్, రాజు, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు, తల్లిదండ్రులు, అకాడమీ మాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రగ్స్ బారిన పడకుండా విద్యార్థులను తీర్చిదిద్దాలి

★ లయన్స్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ ఎస్ రవీంద్ర గౌడ్







**అందోల్, సెప్టెంబర్ 13, (ప్రజా జ్యోతి):** డ్రగ్స్ మహమ్మారి విద్యార్థుల భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తోందని, విద్యార్థులు మత్తు పదార్థాల వైపు ఆకర్షితులు కాకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని లయన్స్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ ఎస్. రవీంద్ర గౌడ్ అన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించడం ఉపాధ్యాయుల సామాజిక బాధ్యతగా గుర్తించాలని సూచించారు. జోగిపేటలోని ఆక్స్ఫర్డ్ ఉన్నత పాఠశాలలో జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన లయన్స్ క్వెస్ట్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం రెండో రోజు ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రవీంద్ర గౌడ్ మాట్లాడుతూ.. ఎంతోమంది విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలై విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే మత్తు పదార్థాలకు అలవాటు పడితే విద్య, ఆరోగ్యం, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా లయన్స్ సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్స్ మహమ్మారి నిర్మూలనకు అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థుల్లో సమస్యలను గుర్తించి, వారికి సరైన మార్గనిర్దేశం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో విద్యార్థులకు చేరవేసి, వారిలో జీవన నైపుణ్యాలను పెంపొందించాలని ఆకాంక్షించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అనంతరం శాలువాలు, సర్టిఫికెట్లతో సన్మానించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్వెస్ట్ కోఆర్డినేటర్ వి. వెంకటరమణ రాజు, డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ కే. అనంతరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్‌లు ఎం. పద్మనాభరెడ్డి, ఆకుల రాంబాబు, క్వెస్ట్ నేషనల్ ట్రైనర్ డాక్టర్ లక్ష్మీమూర్తి, క్లబ్ అధ్యక్షుడు జి.ఆర్. మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి జి. సంతోష్, ఉపాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ డెలిఫిన్ లివర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 5,254 కేసుల పరిష్కారం



**మెదక్ (ప్రజాజ్యోతి)** జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా మెదక్ జిల్లాలో పోలీసులు, న్యాయశాఖ సమన్వయంతో వివిధ రకాల కేసులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. జిల్లాలో మొత్తం 5,254 కేసులకు పరిష్కారం లభించిందని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. వీటిలో 3,984 డీడీ కేసులు, 538 ఐపీసీ కేసులు, 732 ఈ-పెట్టీ కేసులు ఉన్నాయని వెల్లడించారు. సైబర్ నేరాల బాధితులకు ఊరట కల్పించేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలోని 14 సైబర్ క్రైమ్ కేసుల్లో కోర్టు ఆదేశాల మేరకు మొత్తం రూ.20 లక్షల 27 వేల నగదును బాధితులకు రీఫండ్ చేసినట్లు తెలిపారు. సైబర్ మోసానికి గురైన వారు ఆలస్యం చేయకుండా వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలుపుదల చేసి తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. కేసుల పరిష్కార ప్రక్రియలో కోర్టు డ్యూటీ అధికారులు, దర్యాప్తు అధికారులు, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి విశేష కృషి చేశారని ఎస్పీ అభినందించారు. బాధితులకు సత్వర న్యాయం అందించడంలో జాతీయ లోక్ అదాలత్ ఒక సమర్థవంతమైన వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాజీపడే అవకాశం ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకుని సత్వర న్యాయం పొందాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.

### పాపన్నపేట పోలీస్ స్టేషన్‌లో

# పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు





**మెదక్ (ప్రజాజ్యోతి)** విధుల నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పాపన్నపేట ఎస్సై సారా శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. 1999 సెప్టెంబర్ 13న పాపన్నపేట పోలీస్‌స్టేషన్‌పై జరిగిన నక్సల్స్ దాడిలో వీరమరణం పొందిన పోలీసులను స్మరించుకుంటూ, ఆదివారం పోలీస్‌స్టేషన్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. 1999లో జరిగిన ఈ నక్సల్స్ దాడిలో హెడ్ కానిస్టేబుల్ రఘునందన్‌తో పాటు కానిస్టేబుళ్లు అబిద్ హుస్సేన్, ప్రసాద్, నర్సింలు, రాంచందర్ తమ ప్రాణాలను కోల్పోయారు. వారి అమూల్యమైన సేవలను స్మరించుకుంటూ పోలీస్ అధికారులు అమరవీరుల కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా పోలీస్‌స్టేషన్‌కు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై సారా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసుల సేవలు ఎంతో ఆదర్శనీయమైనవని కొనియాడారు. నాటి ఘటనతో ఐదుగురు పోలీసులు వీరమరణం పొందడం బాధాకరమని పేర్కొన్నాడు వారి త్యాగాలు నేటి పోలీసు సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు అమర వీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారి త్యాగాలను భావితరాలకు గుర్తుండేలా స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరులకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తుక్కయ్య కానిస్టేబుల్ అనిల్ నాగలక్ష్మి పోలీస్ సిబ్బంది అమరవీర కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ చతుర్థి సందర్భంగా

# జిల్లా ప్రజలకు కలెక్టర్ ప్రతిమా సింగ్ శుభాకాంక్షలు



**మెదక్ (ప్రజా జ్యోతి)** గణేష్ చతుర్థి సందర్భంగా మెదక్ జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని కృపతో ప్రజల జీవితాల్లోని అన్ని విఘ్నాలు తొలగి, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లాలో ప్రజలందరూ గణేష్ చతుర్థి పండుగను భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని కోరారు. గణపతి ఆశీర్వాదాలతో జిల్లాలో ప్రతి ఒక్కరికీ సుఖ సంతోషాలు, శాంతి నెలకొని, ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణేష్ విగ్రహాలను వినియోగించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ( పిఓపి) విగ్రహాలను నివారించాలని, నీటి కాలుష్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం సమయంలో స్వచ్ఛత, క్రమశిక్షణ పాటిస్తూ ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని కోరారు. నిమజ్జనాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతాల్లోనే నిర్వహించాలని సూచించారు. ప్రజలందరూ ఐకమత్యంతో, ప్రశాంత వాతావరణంలో గణేష్ చతుర్థి పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు.

# శ్రీ గురు పీఠంలో వినాయక చవితి వేడుకలు

★ శ్రీపాద వల్లభుల జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 13:** భాద్రపద శుద్ధ చవితి సందర్భంగా సోమవారం శ్రీ గురు పీఠంలో వినాయక చవితి, శ్రీపాద వల్లభుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ గురు పీఠం ట్రస్ట్ ఫౌండర్,చైర్మన్ జిన్నారం శివకుమార్ గౌడ్ తెలిపారు.వేడుకల్లో భాగంగా సోమవారం ఉదయం శ్రీ గురు పీఠంలోని శ్రీ శంఖు చక్ర సహిత వరసిద్ధి వినాయకుడు,మట్టి వినాయకుడి విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ నిర్వహించి,గణేశ ప్రార్థనతో కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. అనంతరం గణేశ షోడశోపచార పూజ,గణేశ ఉపనిషత్తు,గణేశ తాళం,గణేశ పంచరత్న గీతం,మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం సాక్షాత్తు ప్రథమ దత్తాత్రేయ అవతారంగా భక్తులు భావించే శ్రీపాద వల్లభుల జయంతి సందర్భంగా ప్రత్యేక స్తోత్ర పారాయణం, షోడశోపచార పూజ,దివ్య మంగళహారతి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం వినాయక వ్రతాన్ని నిర్వహించనున్నారు. వినాయకుడు విఘ్నాలను తొలగించే దేవుడిగా, శ్రీపాద వల్లభులు భక్తుల కష్టాలు, విఘ్నాలను తొలగించే దైవస్వరూపంగా భక్తులు విశ్వసిస్తారని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.వినాయక చవితి రోజున శ్రీపాద వల్లభులను పూజించడం ద్వారా జ్ఞానం, సంతానం, ఐశ్వర్యం లభిస్తాయని భక్తుల విశ్వాసమన్నారు. శ్రీపాద వల్లభులు నేటికీ కురువపురంలో సూక్ష్మరూపంలో ఉండి భక్తులను కాపాడుతున్నారని, భక్తిశ్రద్ధలతో "శ్రీపాద రాజ్యం శరణం ప్రపద్యే" అని స్మరించిన వారికి ఆయన అనుగ్రహం లభిస్తుందని భక్తుల నమ్మకమని తెలిపారు. పవిత్రమైన వినాయక చవితి రోజున ఉదయం శ్రీ వినాయకుడి పూజ,సాయంత్రం శ్రీపాద వల్లభుల ప్రత్యేక పూజల్లో పాల్గొనడం మహా పుణ్యప్రదమని పేర్కొన్నారు. భక్తులందరూ శ్రీ గురు పీఠానికి విచ్చేసి శ్రీ శంఖు చక్ర సహిత వరసిద్ధి వినాయకుడిని,శ్రీ దత్తాత్రేయ పంచాయతనంలోని శ్రీపాద వల్లభులను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని దైవానుగ్రహం పొందాలని శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు కోరారు.




# వెయ్యి రోజుల పాలనపై ప్రశ్నిస్తే దిష్టిబొమ్మల దహనమా?

★ కాంగ్రెస్ తీరుపై బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణ గౌడ్ ఆగ్రహం



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 13** ప్రజలకు ఇచ్చిన హామీల అమలు,వెయ్యి రోజుల పాలనలో ప్రభుత్వ పనితీరుపై బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంటే కాంగ్రెస్ నాయకులు ఎదురుదాడికి దిగడం సరికాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణ గౌడ్ అన్నారు.ఆదివారం దొంతి గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ పాలనలోని లోపాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడం ప్రతిపక్షంగా బీఆర్ఎస్ బాధ్యత అని పేర్కొన్నారు.ఈ అంశాలపై సమాధానం ఇవ్వాల్సిన అధికార పార్టీ నాయకులు శివ్వంపేటలో బీఆర్ఎస్ నేతల దిష్టిబొమ్మలను దహనం చేయడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రజా సమస్యలను ప్రస్తావిస్తున్న నాయకులపై ఇలాంటి నిరసనలు చేపట్టడం ద్వారా అసలు అంశాలను మరుగునపరచలేరని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో ప్రజలకు ఏమి చేసిందో,ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీల్లో ఎన్ని అమలు చేసిందో వెల్లడించాలని రమణ గౌడ్ డిమాండ్ చేశారు.పాలనపై ప్రజల్లో చర్చ జరుగుతున్న సమయంలో బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు చేయడం,దిష్టిబొమ్మలు దహనం చేయడం వల్ల ప్రభుత్వంపై వస్తున్న ప్రశ్నలు ఆగవని అన్నారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు,అవసరమైన చోట ప్రభుత్వాన్ని నిలదీస్తామని రమణ గౌడ్ తెలిపారు.బీఆర్ఎస్ లేవనెత్తుతున్న అంశాలకు సమాధానాలు చెప్పకుండా ఆందోళనలకు దిగడం అధికార పార్టీ అసహనానికి నిదర్శనమని విమర్శించారు.ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు పవన్ గుప్తా,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు నాగేశ్వరరావు,బీఆర్ఎస్ నాయకులు యాదగౌడ్,సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి,బుద్దుల బిక్షపతి,జగన్‌రెడ్డి,వారాల శ్యామ్,కైఫ్,వంజరి రాహుల్, శ్రీకాంత్‌రెడ్డి,పిట్ల కృష్ణ,మంగలి రమేష్, సుకుమార్, జంగం స్వామి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ సరస్వతీ శిశుమందిర్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

★ అలరించిన విద్యార్థుల వినూత్న ప్రదర్శన



**మెదక్ (ప్రజా జ్యోతి)** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఆదివారం వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు గణనాథుడి రూపంలో ప్రత్యేక ప్రదర్శన ఇచ్చి అందరినీ విశేషంగా ఆకట్టుకున్నారు. విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. వినాయక చవితి పండుగ విశిష్టతను తెలియజేసేలా విద్యార్థులు వివిధ రూపాల్లో సిద్ధమై కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సమూహంగా ఏర్పడి గణనాథుడి రూపాన్ని ప్రదర్శించడం ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల ప్రతిభను, సృజనాత్మకతను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా శిశుమందిర్ ప్రధానాచార్యులు ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగల విశిష్టతను తెలియజేయడానికే ఇటువంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంపొందించేలా పాఠశాలలో వివిధ కార్యక్రమము నిర్వహిస్తున్నామని తెలిపారు. వినాయక చవితి ప్రతి సంవత్సరం విద్యార్థుల్లో ఎంతో ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని చెప్పారు పండగల ద్వారా విద్యార్థుల్లో ఐక్యత క్రమశిక్షణ సంస్కృతి విలువలు పెంపొందిస్తాయని పేర్కొన్నారు విద్యార్థుల్లో విద్యతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించేలా విద్యార్థులను తీర్చిదిద్దడమే పాఠశాల లక్ష్యం అన్నారు విద్యార్థుల గణనాథుని రూప దర్శనాలను చూసి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు ఇటువంటి కార్యక్రమాలు పిల్లలతో సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు భారతీయ సంస్కృతిపై అవగాహన పెంచుతాయని ఆచార్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఆచార్యులు ఆచార్యనీలు పాఠశాల సిబ్బంది కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మట్టి గణపతే మహా గణపతి

★ మట్టి విగ్రహాలను ప్రతిష్ఠిస్తే పర్మినెంట్ షెడ్లు నిర్మించి ఇస్తా ★ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత ★ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు







**సిద్దిపేట,సెప్టెంబర్ 13 ,(ప్రజాజ్యోతి):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపునిచ్చారు. మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. గ్రామాల్లో, పట్టణంలోని వార్డుల్లో ఒక మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి సామూహికంగా పూజిస్తే ఆయా ప్రాంతాల్లో పర్మినెంట్ షెడ్డు నిర్మించి ఇస్తానని ప్రకటించారు.సిద్దిపేట పట్టణంలోని వెంకటేశ్వర ఆలయం సమీపంలో అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక విగ్రహాన్ని ఎంత పెద్దగా ఏర్పాటు చేశామన్నది కాదని, ఎంత భక్తిశ్రద్ధలతో పూజించామన్నదే ముఖ్యమన్నారు.రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమై జలచరాలు మృత్యువాత పడుతున్నాయని హరీష్ రావు అన్నారు. పర్యావరణ కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు కారణమయ్యే పరిస్థితులను నివారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతిని మనం ప్రేమిస్తే.. ప్రకృతి కూడా మనల్ని కరుణిస్తుందన్నారు.ప్రకృతిని ప్రేమించడం, పుష్పాలను గౌరవించడం తెలంగాణ ప్రజల సంస్కృతిలో భాగమని అన్నారు. పండుగల సందర్భంగా పర్యావరణానికి హాని కలగకుండా సంప్రదాయ పద్ధతుల్లో వేడుకలు నిర్వహించాలని సూచించారు. విఘ్నేశ్వరుడి రూపంలోనే మనిషి జీవితానికి అవసరమైన ఎన్నో సందేశాలు ఉన్నాయన్నారు. గణపతి పెద్ద తల గొప్పగా ఆలోచించాలని, పెద్ద చెవులు అందరి మాటలు వినాలని, చిన్న కళ్లు లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించాలని సూచిస్తాయని వివరించారు. తొండం పరిస్థితులకు అనుగుణంగా ముందుకు సాగాలనే సందేశాన్ని ఇస్తుందన్నారు. అందుకే విఘ్నేశ్వరుడు కేవలం పూజించే దేవుడు మాత్రమే కాదని.. ప్రతి ఒక్కరికీ మార్గదర్శకుడన్నారు.అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో 16 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమన్నారు. మంచుకొండల్లో సేవలందించడంతో పాటు సిద్దిపేటలో పర్యావరణ పరిరక్షణను లక్ష్యంగా చేసుకుని ఏటా వేలాది మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. ప్రతి ఏడాది సుమారు పదివేల మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తూ ప్రజల్లో పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్న అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి కార్యక్రమం దక్షిణ భారతదేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు.ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలను హరీష్ రావు తెలిపారు. కుటుంబసమేతంగా భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకోవాలని కోరారు. సకల కార్యాలకు ప్రథమ పూజ అందుకునే విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగి, అన్ని కార్యాలు నిర్విఘ్నంగా నెరవేరాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమములో బీఆర్ ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్, పాల సాయిరాం,రాజనర్సు, అమర్నాథ్ అన్నదాన సేవా సమితి చైర్మన్ చీకోటి మధుసూదన్ ,అధ్యక్షులు నందిని శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మాంకాల నవీన్ కుమార్, ముఖ్య సలహాదారు కాచం కాశినాథ్, కోశాధికారి గుబ్బ లింగమూర్తి, పి ఆర్ ఓ పోశెట్టి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు గోపిశెట్టి శరబయ్య, అయిత రత్నాకర్, సహాయ కార్యదర్శి చింత శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కటకం సత్యనారాయణ, కూర శ్రీనివాస్, సభ్యులు వెనిశెట్టి శరబయ్య , గంప మహేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట అభివృద్ధిపై ఎందుకీ వివక్ష?

★ ఆగిపోయిన అభివృద్ధి పనులు ★మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట, సెప్టెంబర్ 13,(ప్రజా జ్యోతి):** సిద్దిపేట అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఆదివారం 286 మంది లబ్ధిదారులకు 65.60 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సంక్షేమ పథకాలను నిలిపివేస్తోందని విమర్శించారు.బీఆర్ఎస్ పాలనలో పదేళ్ల పాటు గుంతలు లేని రోడ్లతో సిద్దిపేటను అభివృద్ధి చేశామని, ప్రస్తుతం పట్టణంలో ఏ రోడ్డు చూసినా గుంతలే కనిపిస్తున్నాయన్నారు. అధికారంలోకి రాకముందు 24 గంటల విద్యుత్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు విద్యుత్ సరఫరా పరిస్థితిని దిగజార్చిందని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు అందుబాటులో లేక ప్రజలు బయట నుంచి మందులు కొనుగోలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేసీఆర్ కిట్ వంటి పథకాలను కూడా నిలిపివేశారని ఆరోపించారు.సిద్దిపేటలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వెయ్యి పడకల ఆసుపత్రి, శిల్పారామం పనులను ప్రభుత్వం నిలిపివేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. వెటర్నరీ కళాశాల విషయంలోనూ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. సాగునీటి విషయంలోనూ రైతులకు ఇబ్బందులు మొదలయ్యాయని అన్నారు. నీటి విడుదలలో నిర్లక్ష్యం కారణంగా రంగనాయకసాగర్ పరిస్థితి దారుణంగా మారుతోందని విమర్శించారు. కేసీఆర్ మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. వచ్చేది మన ప్రభుత్వమేనని, అధికారంలోకి వచ్చిన వెంటనే సిద్దిపేట అభివృద్ధిని మళ్లీ పరుగులు పెట్టిస్తానన్నారు.



### ఎంపీ రఘునందన్‌రావును

# కలిసిన ముదిరాజ్ సంఘ సభ్యులు



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 13, (ప్రజా జ్యోతి):** అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్‌రావును బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం కలిసి పలు సమస్యలను వివరించారు. గ్రామంలో నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయిన మినీ ఫంక్షన్ హాల్ పనులను పూర్తి చేసేందుకు ఎంపీ నిధుల నుంచి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై ఎంపీ రఘునందన్‌రావు సానుకూలంగా స్పందించడంతో ముదిరాజ్ సంఘ సభ్యులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రుద్రారం గ్రామానికి ఆర్టీసీ బస్సు రాకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంపీ సంబంధిత సిద్దిపేట ఆర్టీసీ డీఎంకు ఫోన్ ద్వారా సమాచారం అందించి, ప్రజల రవాణా సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని రుద్రారం గ్రామానికి బస్సు నడిపించాలని ఆదేశించారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎంపీ సానుకూలంగా స్పందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలి

: మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్



పరిగి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) : వినాయక చవితి పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ అన్నారు. దాసాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం రజిత వెంకటేష్ ఉచితంగా మట్టి గణపతి లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఎసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రజిత వెంకటేష్ మాట్లాడుతూ పండుగలు పర్యావరణానికి మేలు చేసే ఆలోచనతో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పండుగ లను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మండపాలలో ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి నాయకులు గనిమోని శ్రీనివాస్, బుర్కని బాలు, రాజేందర్, మహిళా కాంగ్రెస్ నాయకులు సురేఖ రెడ్డి, లక్ష్మి రాంచెంద్ర రెడ్డి,నివాస్ చారి మల్లేష్, గణేష్, వంశీ, సిద్దు శ్రీకాంత్, రాజు తోపాటు కాలనీవాసులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.కృష్ణయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటేష్..



శంకర్ పల్లి: సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) : హైదరాబాద్ విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ వర్గాల రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివా రం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చారు. కాగా చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండ మీది వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్. కృష్ణయ్యకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఆర్. కృష్ణయ్య సాగిస్తున్న సుదీర్ఘ పోరాటాన్ని బండమీది వెంకటేష్ కొనియాడారు. బీసీల హక్కుల సాధన కోసం ఆయన దశాబ్దాలుగా నిర్వహిస్తున్న ఉద్యమాలు వెనుకబడిన వర్గాల్లో చైతన్యాన్ని పెంపొందించాయని పేర్కొన్నారు. బీసీల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన పోషిస్తున్న పాత్ర కీలకమన్నారు.

బీసీ సమాజం ఎదుర్కొంటున్న వివక్ష, అసమానతలకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటం మరింత ఉధృతం కావాల్సిన అవసరం ఉందని వెంకటేష్ అన్నారు. బీసీలకు రాజ్యాంగబద్ధ హక్కులు, జనాభా ప్రాతిపదికన సముచిత ప్రాతినిధ్యం, విద్యా--ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు దక్కే వరకు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.

కార్యక్రమంలో నవాపేట్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మన్నె లింగం ముదిరాజ్, శంకర్‌పల్లి మండల బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చీర శ్రీనివాస్, నవాపేట్ మండల ఉపాధ్యక్షులు గొల్ల వెంకటేశం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్యకు నాయకులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ బీసీ వర్గాల హక్కుల సాధన, సామాజిక సమానత్వం కోసం మరింత శక్తివంతంగా ఉద్యమించాలని ఆకాంక్షించారు.

# కస్టమర్లకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- బైపాస్‌లో మహి హోటల్‌ఢ రెస్టారెంట్ అధినేత రంజిత్ సింగ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- హాజరైన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్





కొత్తూర్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) : కస్టమర్లకు నాణ్యమైన ఆహారాన్ని అందించి మంచి పేరు సంపాదించాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.ఆదివారం నందిగామ మండలంలోని సిడి తాండలో సమీపంలోని బైపాస్ ఎన్ హెచ్ 44 లో ప్రోపరేటర్ రంజిత్ సింగ్ ఏర్పాటు చేసిన మహి హోటల్‌ఢ రెస్టారెంట్ కు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ల్యాండ్ ఓనర్ చందర్ నాయక్,సీనియర్ నాయకుడు వంకాయల నారాయణరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, మాజీ కౌన్సిలర్స్ చంద్రకళ రాజేందర్ గౌడ్,బ్యాగరి ప్రసన్న లత యాదయ్య,మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంటనోళ్ల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు రవి నాయక్,బండి కృష్ణ,కటిక రాజు,శ్రీధర్ రంగాపూర్,ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాళ్లపూర్ భూబాధితుల కోసం పోరాటం ఉధృతం

- భూబాధితుల అరెస్టుల మధ్య మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అరెస్ట్ - రైతులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు









పరిగి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) : కాళ్లపూర్ భూబాధితుల సమస్య పరిష్కారం కోసం సాగుతున్న ఆందోళన ఆదివారం మరింత ఉద్రిక్తంగా మారింది. శనివారం రాత్రి పరిగి బస్టాండ్ వద్ద నిరవధిక బైఠాయింపు చేపట్టిన భూబాధిత రైతులను అర్ధరాత్రి పోలీసులు అదుపులోకి తీసుకోగా, ఆదివారం వారిని పరామర్శించేందుకు వెళ్తున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు.

పరిగి ఎమ్మెల్యే అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాళ్లపూర్ భూబాధితులు శనివారం ఉదయం నుంచి పరిగి బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. తమ భూముల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, బాధిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రోజు పొడవునా ఆందోళన కొనసాగించారు. భూబాధితులకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కూడా ధర్నాలో పాల్గొన్నారు.

అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో రైతులు ఆందోళనను కొనసాగించగా, అర్ధరాత్రి ఒంటి గంట ప్రాంతంలో పోలీసులు రంగప్రవేశం చేసి భూబాధితులను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటన నేపథ్యంలో ఆదివారం కాళ్లపూర్ భూబాధితులను పరామర్శించేం దుకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని భారీ పోలీసు బందోబస్తు మధ్య పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రజాస్వా మ్యంలో ప్రజల కోసం పోరాడే హక్కు, బాధితులకు ధైర్యం చెప్పే స్వేచ్ఛ కూడా లేదా అంటూ మహేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళ్లపూర్ రైతులు తమ హక్కుల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆందోళన చేస్తున్నారని, అలాంటి సమయంలో వారికి మద్దతుగా వెళ్తే ఎందుకు అడ్డుకుంటున్నారని ఆయన పోలీసులను ప్రశ్నించారు. భూబాధిత రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కాళ్లపూర్ భూబాధితుల ఉద్యమం, రైతుల అరెస్టులు, మాజీ ఎమ్మెల్యే అరెస్ట్ ఘటనలతో పరిగి నియోజకవర్గంలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని బాధితులు కోరుతున్నారు. భూబాధిత రైతులు, మహేష్ రెడ్డి అరెస్టులను ఖండించిన బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి పోలీసుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న భూబాధిత రైతులను అర్ధరాత్రి అరెస్ట్ చేయడం, వారిని పరామర్శించేందుకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని అడ్డుకుని అరెస్ట్ చేయడం దురదృష్టకరమని అన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకలను అణిచివేయాలని ప్రభుత్వం ప్రయత్నించడం సరైన విధానం కాదని విమర్శించారు.ాళ్లపూర్ భూబాధితుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. భూబాధితుల సమస్యలపై స్పందించాల్సిన ప్రభుత్వం పోలీసు బలగాలతో ఉద్యమాలను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. రైతులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేసి, భూబాధితుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే మనోహరన్న కృషితో







- బషీరాబాద్ మండలానికి విద్యుత్ బ్రేక్‌డౌన్ కష్టాలకు చెక్!
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల ప్రజలు
- బషీరాబాద్ మండల ప్రజలు సంతోష వ్యక్తం చేశారు

బషీరాబాద్ సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి :

ఏళ్ల తరబడి విద్యుత్ బ్రేక్‌డౌన్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న బషీరాబాద్ మండల ప్రజలకు త్వరలో ఊరట.గత కొంతకాలంగా తాండూర్ మెయిన్ సబ్‌స్టేషన్ నుంచి బషీరాబాద్‌కు విద్యుత్ సరఫరా కొనసాగేది, పాత విద్యుత్ స్తంభాలు, వ్యవసాయ పొలాల మధ్యనుంచి విద్యుత్ లైన్ ఉండటంతో తరచూ విద్యుత్ సరఫరాలో అంతారయం. అగ్గనూర్--బషీరాబాద్ నూతన రహదారి వెంబడి, కాశీంపూర్ నుంచి బషీరాబాద్ వరకు నూతన 33/11 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి.

దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గి, ఏళ్లుగా ఎదుర్కొంటున్న బ్రేక్‌డౌన్ కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.ప్రజల అవసరాలను గుర్తించి... సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఎమ్మెల్యే మనోహరన్న లక్ష్యం. ఎన్నో ఏళ్లగా విద్యుత్ ఎదుర్కొంటున్న బ్రేక్ డౌన్ కష్టలను శాశ్వత పరిష్కారం లభించినందుకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బషీరాబాద్ మండల ప్రజలు, సంతోష వ్యక్తం చేశారు.

# డ్వాక్రా సంఘాల్లోని మహిళలపై వేధింపులు..?

- మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడమా..!
- బాధ్యతలు మరిచి అసభ్యకరమైన మాటలేంటి




తాండూరు సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి : గత 20 ఏళ్లకు పైగా మహిళలల్లో చైతన్యం రావాలనే మాటల కు అర్థం లేకుండా పోతుంది. తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని ఓ మండలానికి చెందిన పెద్దమనిషీ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన తానే ఇబ్బందులకు గురిచేస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక స్వావలంబన కోసం గత 20 సంవత్సరాల నుంచి డ్వాక్రా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అయితే కొన్ని సంఘాల కార్యకలాపాలను పర్యవేక్షించే బాధ్యతల్లో ఉన్న వ్యక్తి తమ పరిధిని దాటి మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహిళలు సమావేశాలకు హాజరైన సమయంలో అనవసరంగా మాట్లాడటం, వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం, అవసరం లేని ప్రశ్నలు వేయడం, తమ మాట వినాలని ఒత్తిడి చేయడం వంటి వ్యవహారాలతో ఇబ్బందులకు గురించేయడంతో మహిళలు అసౌకర్యానికి గురవుతున్నట్లు కొందరు చర్చించుకుంటున్నారు. బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న వ్యక్తి ప్రవర్తన బాగాలేకపోవడం పట్ల మహిళా సంఘాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**బాధ్యతను మరిచిపోతే ఎలా..? గత 20 ఏండ్ల క్రితం**

డ్వాక్రా సంఘాలు మహిళల ఆర్థిక ఎదుగుదల కోసం ఏర్పడిన వేదికలు. మహిళలకు ధైర్యం, ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ఉన్నవారే వారిని భయపెట్టి ఇబ్బందులకు గురిచేసేలా వ్యవహరిస్తే ఆ వ్యవస్థ లక్ష్యానికే విరుద్ధంగా మారుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. సమయం సందర్భం లేకుండా మహిళలకు ఫోన్ చేసి మీటింగ్ సమయంలో కాకుండా వేరే సమయంలో రాగలరా అనే చిలిపి ప్రశ్నలు వేస్తున్నట్లు కూడా చెప్తున్నారు.

మహిళలతో గౌరవంగా వ్యవహరించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఏదైనా ఫిర్యాదు వస్తే సంబంధిత అధికారులు వాస్తవాలను పరిశీలించి, నిజం తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.

**మహిళల గౌరవం విషయంలో రాజీ పడొద్దు**

పేద, మధ్యతరగతి మహిళలు ఎంతో నమ్మకంతో డ్వాక్రా సంఘాల్లో చేరుతున్నారు. వారి నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళలకు భద్రత కల్పిస్తూ, సంఘాల కార్యకలాపాలు పారదర్శకంగా జరిగేలా పర్యవేక్షణ పెంచాలని పలువురు కోరుతున్నారు. డ్వాక్రా సంఘాలపై పెత్తనం చెలాయిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.


ఇలాంటి వ్యవహారాలపై ప్రత్యేక నిఘా పెట్టాల్సిన (జిఆర్సి) జెండర్ రిసోర్స్ సెంటర్ ను ఇలాంటి వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించేందుకు ఏడాది క్రితం ఏర్పాటు చేశారు. ఇట్టి బాధ్యతలు చేపట్టిన కమిటీ సభ్యులు ఆ పెద్దమనిషి కనుసనల్లోనే ఉన్నట్లు కనిపిస్తుంది. ఇలాంటి వ్యవహారాలను పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకునేందుకు పర్యవేక్షణ చేయాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

# ప్రజలకు అందుబాటులో మహి హోటల్‌ఢ రెస్టారెంట్





- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- బైపాస్ లో మహి హోటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొత్తూర్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) : జీవితమంటేనే ఎన్నో ఆటుపోట్లు.. అన్నిటినీ తట్టుకొని ముందుకు వెళితేనే జీవనం సాగించగలుగు తామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.ఆదివారం నందిగామ మండలంలోని సిడి తాండలో సమీపంలోని బైపాస్ ఎన్ హెచ్ 44 లో ప్రోపరేటర్ రంజిత్ సింగ్ ఏర్పాటు చేసిన మహి హోటల్‌ఢ రెస్టారెంట్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కస్టమర్లకు మంచి ఆహారాన్ని అందిస్తే వ్యాపారంలో రాణించవచ్చని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో భూమి యజమాని చందర్ నాయక్,సర్పంచులు కొమ్ము కృష్ణ,గబ్రు చౌహన్,గొర్లపల్లి అశోక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్,ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, వెంకటేష్ గౌడ్,వార్డ్ సభ్యులు నాయక్,బుజ్జి శంకర్ నాయక్,శ్రీను నాయక్,శాంతి శ్రీనివాస్ నాయక్,నగేష్ నాయక్,లక్ష్మణ్ నాయక్,రాజేష్,మాజీ సర్పంచ్ రాజు,మాజీ ఎంపిటిసి చంద్రపాల్ రెడ్డి,నాయకులు తులసి రామ్ నాయక్,పి కిషన్ నాయక్,పి రూప్ సింగ్ నాయక్,పి లింబ్య నాయక్,పి గోవిందు నాయక్,విజయ్ నాయక్,రాజ్ గోపాల్,హనుమంత్ రావు, జ్ఞానేశ్వర్,చెన్నకేశవులు,పి రాములు,ఎం మోహన్ బాబు, ఎం రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ప్రచార దినోత్సవంలో పోలింగ్ కేంద్రాల సందర్శన



పరిగి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి): ప్రత్యేక ప్రచార దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పరిగి పట్టణంలోని నాయికోటి వాడలో ఉన్న పోలింగ్ కేంద్రాలు నంబర్ 220, 221లను ఆదివారం ఏఈఆర్ వో డ డిప్యూటీ తహసీల్దార్ జి. విజయేందర్ సందర్శించారు. ఓటర్లకు అందుబాటులో ఉన్న సేవలను పరిశీలించి, ఓటరు జాబితా సవరణలు, అభ్యంతరాలు, కొత్త ఓటరు నమోదుకు సంబంధించిన ప్రక్రియపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటా

- సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్
- పెంజర్లలో సింగిల్ ఫేస్ బోరు మోటర్ ఏర్పాటు





కొత్తూర్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) : గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడు కట్టుబడి ఉంటానని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ నిధుల నుండి నూతన సింగిల్ ఫేస్ బోర్ మోటర్ ను సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తుల నుండి కాలనీలో నీటి సమస్య ఉందని తెలుసుకున్న వెంటనే మోటార్ బిగించినట్లు సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లుకు ఆమోదంతో సర్పంచుల్లో హర్షాతిరేకాలు

- పాలమాకులలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం
- గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
- శంషాబాద్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కట్కూరి కోటేశ్వర్ గౌడ్



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) : గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట చేసిందని శంషాబాద్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, పాలమాకుల సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు.

పంచాయతీరాజ్ 2018 చట్టాన్ని సవరిస్తూ అసెంబ్లీలో బిల్ పాస్ కావడంని స్వాగతిస్తూ సర్పంచుల ఫోరం శంషాబాద్ మండలం అధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలకమర్రి మహేందర్ ఆధ్వర్యం లో ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జుట్టు సీఎం బట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చిత్రపటాలకు శంషాబాద్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కట్కూరి కోటేశ్వర్ గౌడ్ శంషాబాద్ మండలంలోని సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది గ్రామపంచాయతీ లకు ఎంతగానో ఉపయోగ పడుతుందని, గ్రామ అభివృద్ధి కూడా కృషి చేయడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సమయంలో ఎంతో మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ఈ చట్ట సవరణ తరువాత గ్రామ పంచాయతీలకు ఎంతో మేలు చేస్తుంది అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నానన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో మరి నిధులు తీసుకువచ్చి శంషాబాద్ మండలంలోని గ్రామాలు అన్నింటిలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పంచాయతీ రాజ్ చట్టం 2018 ని సవరించడం తో సర్పంచ్లందరూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటి తన్విరాజు ముదిరాజ్, సర్పంచులు రవినాయక్, ప్రభాకర్ గౌడ్,నాయకులు గోపాల్ నాయకులు, ఆంజనేయులు, సత్యనారాయణ గౌడ్, మల్చలం లింగం, దవేందర్, కుమార్, శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి, బాలు ముదిరాజ్, రఫీక్ భాయ్,సలీం,ప్రభాకర్ యాదవ్, అంజయ్య యాదవ్, యాదగిరి దిద్యాల, సుమన్, గణేష్ నాయక్, గౌస్, ఇంద్రారెడ్డి, మనోజ్, అజయ్, గోపాల్, ఆంజనేయులు గోనెల, కపిల్, చంద్రశేఖర్, నీరటి జంగయ్య, సుకుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన ఎస్వీజేసీ 'స్వాగత్' సంబరాలు

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 14( ప్రజాజ్యోతి )
రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి వేడుక మందిరంలో ఎస్వీజేసీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వాగత్' ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు ఘనంగా జరిగాయి.




విద్యార్థుల కేరింతలు, నృత్యాలతో ప్రాంగణం సందడిగా మారింది. విద్యాసంస్థల చైర్మన్ ఉట్కూరు మహిపాల్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా సరస్వతి మాత చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, కాంతాల రాంరెడ్డి, మేడ వెంకట వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన స్వాగత నృత్యాలు, నాటకాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది కలిసి రూపొందించిన షార్ట్ ఫిల్మ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జూనియర్, సీనియర్ విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు అందరూ కలిసిమెలిసి విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ ఉట్కూరు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల కళాశాల జీవితం చదువుకే పరిమితం కాకుండా, వారిలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా కృషి చేసి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల ప్రతిష్ట..

రాయికల్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)
గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు పర్యావరణ పరిరక్షణ హితం కావాలని ఆకాంక్షిస్తూ రామాజీపేట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త అయిండ్లెని కృష్ణారెడ్డి మట్టి గణపతులను గ్రామంలో వితరణ చేశారు. వినాయక



నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రస్తుత కాలంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఎక్కువగా ఉపయోగించడం వల్ల చెరువులు,కుంటలు కలుషితమవుతున్నాయని దీనితో పరిసరాలు, పంట పొలాలు కలుషితమై ప్రజలకు అనారోగ్యాలను గురి చేస్తున్నాయని, దీనిని అరికట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పర్యావరణ పరిరక్షణ చేపట్టాలని ఉద్దేశ్యంతో తాను ఈ కార్యక్రమం చేపట్టినట్లు కృష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి,మాజీ సర్పంచ్ వాసరి రవి,ఆలయ కమిటీ చైర్మన్ కోల రాజు,వార్డు సభ్యులు విష్ణు, తిరుపతి రెడ్డి,నాయకులు బీమారెడ్డి,అయిండ్లెని రాజు, ఎనుగంటి రాజు, సుకిత్,మల్లారెడ్డి, రాజేందర్,మహేందర్, బాలల సంక్షేమ సంఘం సభ్యులు మేదాంశ్ రెడ్డి,హిమాన్స్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ జగన్‌కు ఘన నివాళి,

ఎండపల్లి, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి,
మండలంలోని గుల్లకోట గ్రామంలో మాజీ సర్పంచ్ సింహాచలం జగన్ ఆకాల మరణం పట్ల గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు. ఆదివారం




గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ అరిగెల జయవ్వ వార్డు సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. 2013లో జగన్ సర్పంచ్‌గా ఉన్న సమయంలో తాను ఉప సర్పంచ్‌గా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. గ్రామాభివృద్ధికి జగన్ చేసిన సేవలు మరువలేనివన్నారు. సుమారు 25 ఏళ్లపాటు ఆర్ఎంపీగా, వార్డు సభ్యుడిగా, సర్పంచ్‌గా గ్రామ ప్రజలకు సేవలందించారని తెలిపారు. వైద్య సేవలను ప్రతి ఇంటికీ అందించడంతోపాటు పేదలకు తనవంతు ఆర్థిక సహాయం అందించారని పేర్కొన్నారు. జగన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సేవలకు మరింత ప్రోత్సాహం

రాయికల్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)
భక్తుల ఆధ్యాత్మిక సేవలకు మరింత ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో రాయికల్ పట్టణ హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్ తన సొంత నిధులతో ఆలయానికి భజన సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఆలయ



అభివృద్ధితో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానన్నారు.భజన కార్యక్రమాల ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక భావన, భక్తి, ఐక్యత మరింత పెంపొందుతుందని తెలిపారు.
సొంత నిధులతో భజన సామాగ్రి అందించిన ఆలయ చైర్మన్‌ను ఆలయ అర్చకులు,పాలకవర్గ సభ్యులు, భక్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు భరత్ శర్మ,శ్రీ వీరాంజనేయ భజన మండలి అధ్యక్షుడు చెంగలి గంగాధర్,ఆర్గనైజర్ అందె శంకర్,శ్రీరాముల లక్ష్మీనారాయణ,జోగ గంగారాజం,సదుల అశోక్, కల్లెడ ధర్మపురి,సామల్ల సతీష్,తన్నీరు వంశీ, వడ్లకొండ గంగాధర్,ఎలిగేటి రమేష్,సుతారి కిషన్, రాజేందర్,కాకర లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో త్వరలో మరో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్

## విద్యార్థులకు పోషకాహారంతో కూడిన అల్పాహారం

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి ):




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా కరీంనగర్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను త్వరలో ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొననున్నారు. హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా కార్యక్రమానికి అమలు భాగస్వామిగా వ్యవహరిస్తోంది

### .669 పాఠశాలలు, 11 జూనియర్ కళాశాలలకు సేవలు:

కరీంనగర్ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా కరీంనగర్, హుస్నాబాద్, చొప్పదండి, మానకొండూర్ తదితర నియోజకవర్గాల పరిధిలోని సుమారు 17 మండలాల్లో 669 ప్రభుత్వ పాఠశాలలు, 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 49,025 మంది విద్యార్థులకు ప్రతిరోజూ రుచికరమైన, పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించనున్నారు.

### వారానికి ఆరు రకాల అల్పాహారం:

విద్యార్థులకు సమతుల్యమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (NIN) సహకారంతో మెనూను రూపొందించారు. సోమవారం ఇడ్లీ–సాంబార్, మంగళవారం పూరి–ఆలూ కుర్మా, బుధవారం దోశ–చట్నీ, గురువారం ఉప్మా–చట్నీ, శుక్రవారం మిల్లెట్ ఇడ్లీ–సాంబార్, శనివారం బోండా–చట్నీ అందించనున్నారు. రోజుకో వెరైటీగా అల్పాహారం ఉండేలా మెనూను రూపొందించారు. అదేవిధంగా విద్యార్థులకు రోజు విడిచి రోజు పాలు కూడా అందించనున్నారు.

### ఆరోగ్యం, ఏకాగ్రతే లక్ష్యం:

స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్‌ను తొలుత పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి వచ్చిన స్పందనతో మధిర, మంథని, మంచిర్యాల ప్రాంతాల్లోనూ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నారు. ఇదే కార్యక్రమాన్ని మరింత విస్తరించే చర్యల్లో భాగంగా కరీంనగర్‌లో కిచెన్‌ను సిద్ధం చేశారు.
విద్యార్థులు ఆకలితో పాఠశాలకు రాకుండా,



ఉదయమే పోషకాహారంతో కూడిన అల్పాహారం తీసుకుని ఉత్సాహంగా చదువుపై దృష్టి సారించేలా చేయడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. తద్వారా విద్యార్థుల ఆరోగ్యం, ఏకాగ్రత, పాఠశాల హాజరు మెరుగుపడేలా కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయనున్నారు.

## కరీంనగర్ మెడికవర్‌లో అత్యంత అరుదైన గుండె చికిత్స...

### క్లిష్టమైన లెఫ్ట్ మెయిన్ బ్లాకేజీకి విజయవంతంగా స్టెంట్

### 24 గంటల్లోనే డిశ్చార్జ్ అయిన పేషెంట్ క్రిష్టోఫర్

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి ):
గుండెకు రక్తాన్ని సరఫరా చేసే అత్యంత కీలకమైన రక్తనాళంలో ఏర్పడిన తీవ్రమైన బ్లాకేజీకి కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా చికిత్స నిర్వహించారు. అత్యంత క్లిష్టమైన లెఫ్ట్ మెయిన్ కరోనరీ ఆర్టరీ బ్లాకేజీ కేసును సవాల్‌గా తీసుకుని, కార్డియాలజిస్టు డాక్టర్ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో విజయవంతంగా స్టెంట్ అమర్చి పేషెంట్‌కు ప్రాణాపాయ పరిస్థితి నుంచి కాపాడారు. ఆదివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో




ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సతీష్ వివరాలు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన క్రిష్టోఫర్ స్టాన్లీ బంటు అనే వ్యక్తి తీవ్రమైన గుండె నొప్పితో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రికి వచ్చారని తెలిపారు. వెంటనే పేషెంట్ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైన గుండె పరీక్షలు నిర్వహించామని చెప్పారు. పరీక్షల్లో గుండెకు రక్తాన్ని సరఫరా చేసే అత్యంత ముఖ్యమైన రక్తనాళమైన లెఫ్ట్ మెయిన్ కరోనరీ ఆర్టరీలో తీవ్రమైన బ్లాకేజీ ఉన్నట్లు గుర్తించామని వివరించారు. ఈ రక్తనాళంలో బ్లాకేజీ ఏర్పడితే గుండె కండరాలకు రక్త సరఫరా తగ్గిపోయి తీవ్రమైన గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుందని చెప్పారు. పేషెంట్ పరిస్థితిని పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం, అత్యాధునిక కార్డియాక్ చికిత్సా విధానాన్ని ఉపయోగించి బ్లాకేజీ ఉన్న ప్రాంతంలో విజయవంతంగా స్టెంట్ అమర్చామని తెలిపారు. లెఫ్ట్ మెయిన్ వంటి కీలకమైన రక్తనాళంలో స్టెంట్ వేయడం అత్యంత క్లిష్టమైన ప్రక్రియ అయినప్పటికీ, సవాల్‌గా స్వీకరించి విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో కేవలం 24 గంటల్లోనే డిశ్చార్జ్ చేశామని వెల్లడించారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో అత్యాధునిక కార్డియాలజీ సేవలు, అనుభవజ్ఞులైన వైద్యుల బృందం, ఆధునిక క్యాథ్‌ల్యాబ్ సదుపాయాలు ఉండడంతో హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా గుండె సంబంధిత అత్యంత క్లిష్టమైన కేసులకు చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పేషెంట్ క్రిష్టోఫర్ మాట్లాడుతూ... కరీంనగర్‌లోనే జన్మించానని, ఇక్కడే నాకు మెడికవర్ వైద్యులు పునర్జన్మ ఇచ్చారని సంతోషం వ్యక్తం చూస్తూ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో అనెస్థీషియా హెడ్ డాక్టర్ వినయ్, క్రిటికల్ కేర్ హెడ్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, మార్కెటింగ్ హెడ్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు కోతలతో ఇబ్బందులు పడుతున్నా రైతులు

### విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా

మల్లాపూర్: 13సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)
గ్రామంలో గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న అప్రకటిత విద్యుత్ కోతలు, లోవోల్టేజీ సమస్యలకు నిరసనగా మల్లాపూర్ గ్రామ రైతులు రోడ్డెక్కారు. పంట పొలాలకు కీలకమైన పొట్ట దశలో ఉన్న పొలాలకు సాగునీరు అందక పరిశ్రమలకు నిరంతరాయంగా విద్యుత్ ఇస్తూ, ఆహారాన్ని అందించే రైతాంగానికి మాత్రం గంటల తరబడి కోతలు విధించడం పక్షపాతమేనని మండిపడ్డారు.పరిశ్రమలతో పాటు సమానంగా వ్యవసాయ రంగానికి కూడా నిర్ణీత వేళల్లో అంతరాయం లేని నాణ్యమైన కరెంట్ సరఫరా



పంటలు ఎండిపోతున్నాయిఅంటూ గ్రామ రైతులంతా ఏకమై స్థానిక విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు.విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా గ్రామ రైతులు ప్రధాన రహదారిపై బైఠాయించడంతో కాసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.కీలకమైన సమయంలో గంటల తరబడి కరెంట్ సరఫరా నిలిపివేస్తుండటంతో బోర్లు, బావుల నుంచి నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోతలతో పాటు తీవ్రమైన లోవోల్టేజీ కారణంగా పంపుసెట్ల మోటార్లు తరచూ కాలిపోతూ తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేయాలని స్పష్టం చేశారు. ఎల్ నినో కారణంగా ఏర్పడిన విద్యుత్ కొరతను అర్థం చేసుకుంటున్నామని, తమకు 24 గంటల విద్యుత్ ఇవ్వలేకపోయినా.. కనీసం పంటలు ఎండిపోకుండా ఉండేందుకు ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు, రాత్రి సమయంలో మరో 4 గంటలు అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల వినతిపత్రం స్వీకరించిన విద్యుత్ శాఖ ఏఈ సానుకూలంగా స్పందించారు. రైతుల పరిస్థితిని ఉన్నతాధికారులైన ఏడీ దృష్టికి తీసుకెళ్లి, వారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామి ఇవ్వడంతో రైతులు దర్నా విరమించారు

## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

పెద్దపల్లి ప్రతినిధి 13 సెప్టెంబర్ 2026 ప్రజా జ్యోతి:
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి



పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను అందజేసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రసాయనాలతో తయారైన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని, మట్టి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.
కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నుగుల్ల మల్లయ్య, కౌన్సిలర్లు, కమిషనర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చట్ట సభల్లో యాదవులకు, బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి...

రాయికల్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)
చట్ట సభల్లో యాదవులకు, బిసిలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ డిమాండ్ చేసారు. ఆదివారం రాయికల్ మండల కేంద్రంలో పట్టణ యాదవ సంఘ వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాజ్యాంగ సవరణ ద్వారా యస్.సి, యస్టీలకు చట్ట సభల్లో రిజర్వేషన్ లు కల్పించినట్లుగానే యాదవులకు, బిసిలకు రిజర్వేషన్ లు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. రాజ్యాధికారం ద్వారానే బిసిల, యాదవుల సమస్యలు పరిష్కారమ



వుతాయని అన్నారు. దేశరక్షణ జాతీయ భావన కలిగి ఉండాలని, ఇవి బాగున్నప్పుడే మిగతావన్నీ కాపాడుతాయని అన్నారు. దేశం ధర్మం బాగాలేనప్పుడు ఏ కులం ఎవరికి కాపాడలేవని అన్నారు. అలాగే యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు, యాదవ ఉద్యోగులకు కూడా పదోన్నతులలో రిజర్వేషన్ లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాశవేని రాజేష్ యాదవ్, గన్నవేణి మహేష్ యాదవ్, కాశవేని హర్షిత్ యాదవ్, జక్కుల రాజేష్ యాదవ్, ఎల్లంల తిరుపతి యాదవ్, ఆసరి బన్ని యాదవ్, దానవేణి మహిపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మైవేములవాడట్రస్ట్ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ చేసిన ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్

### ఆదివారంరోజున150మందిభక్తులుకుఅన్నదానం

వేములవాడ,సెప్టెంబర్,13:ప్రజాజ్యోతి.
మైవేములవాడచారిటబుల్ ట్రస్ట్ దాతల సహకారంతో గత ఆరు సంవత్సరాలుగా వేముల వాడలోని ప్రధాన కూడలిలో భక్తులకు గంగ మట్టి ప్రతిమలు అందజేయడం జరిగిందని భక్తి తో చేసే ఇలాంటి కార్యక్రమానికి సహకారం అందించిన దాతలు అందరికీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్టు సభ్యులకు ట్రస్టు నిర్వాహకులు మహేష్ కృతజ్ఞ తలు తెలియజేశారు ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ మాట్లాడుతూ పర్యావరణాన్ని





రక్షించడం మన బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో చేసిన గణేశుని ప్రతిమలు వాడకుండా మట్టితో చేసిన గణపతులన్నీ పూజించాలని అంతే కాకుండా ప్రతి ఒక్కరూ తమ విధిగా ఒక మొక్క నాటాలని దీనివల్ల మనకు సమృద్ధిగా వర్షాలు పడే అవకాశాలు ఉంటాయని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్రస్టు సభ్యులను అభినందించారు భక్తులుకు ప్రతాప ఉమేష్ శర్మ వాణిదంపతులుఅన్నదానంచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ సగ్గు రాహుల్ పసుల శ్రీనివాస్ నాగుల చంద్రశేఖర్ చల్ల సత్తయ్య గౌండ ప్రసాద్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్ వొడ్యాల వేణు డాక్టర్ రవీందర్ గొంగళ్ళ రవికుమార్ నక్క వేణు పాత సంతోష్ నంది సాయికుమార్ మామిడిపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

### నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి
## శుభాకాంక్షలు ఎమ్మెల్యే రాగమయి

★ మట్టి విగ్రహాలనే వాడండి పర్యావరణాన్ని కాపాడండి ఎమ్మెల్యే



**సత్తుపల్లి సెప్టెంబర్13(ప్రజా జ్యోతి)** వినాయక చవితి సందర్భంగా, ఆ విగ్నేశ్వరుడు దీవెనలు నియోజకవర్గ ప్రజలకు మెండుగా ఉండాలని, నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలను,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విఘ్నేశ్వరుని పూజలు, నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ, మట్టి విగ్రహాలను వాడి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని, ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను వాడి,పర్యావరణాన్ని రక్షించుకోవాలని కోరారు. నిమజ్జనం రోజు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా నియమ నిబంధనలు పాటించి,ట్రాఫిక్ రూల్స్ అనుగుణంగా తొందరపడకుండా పోలీస్ సహకారంతోటి,నిమజ్జనం చేయించాలని, తొందరపడి నీటిలో దిగవద్దని సూచించారు. నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, ప్రతి ఇంట విగ్నేశ్వరుని ఆశీస్సులు అష్టైశ్వర్యాలు ఉండాలని, అభివృద్ధి చెందాలని నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రాణా న్యాచురల్స్ ప్రారంభోత్సవం

★ నాణ్యమైన సహజ ఉత్పత్తులు అందుబాటులోకి!



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజలకు స్వచ్ఛమైన,ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను అందించే లక్ష్యంతో 'ప్రాణా న్యాచురల్స్' తన నూతన స్టోర్‌ను ఆదివారం ఉదయం 10:30 గంటలకు ఘనంగా ప్రారంభించారు.మంచి ఆహారం ప్రకాశవంతమైన భవిష్యత్తు అనే నినాదంతో ముందుకు వస్తున్న ఈ సంస్థ, పూర్తి సహజసిద్ధమైన, రసాయనాలు లేని ఉత్పత్తులను వినియోగదారులకు అందించనున్నట్లు నిర్వాహకులు ఉప్పగండ్ల నవీన్, కోలేటి ప్రవీణ్ తెలిపారు.లభించే ఉత్పత్తుల వివరాలు అన్ని రకాల గానుగ నూనెలు,తృణధాన్యాలుడ్రై ఫ్రూట్స్,స్వచ్ఛమైన సుగంధ ద్రవ్యాలు,మసాలాలు సాంప్రదాయ ఊరగాయలు ఇంట్లో తయారు చేసిన పిండి వంటలు.

**ప్రత్యేకతలు:**

100% సహజసిద్ధమైనవి మరియు ఎలాంటి ప్రిజర్వేటివ్స్ (రసాయనాలు) కలపనివి.రైతులకు మద్దతుగా,సాంప్రదాయ పద్ధతుల్లో తయారైన ఆరోగ్యకరమైన ఉత్పత్తులు.ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే వారందరూ మా "ప్రాణా నేచురల్స్" కి విచ్చేసి మా ఉత్పత్తులని విక్రయించి మీ నిర్ణయం తెలియజేయాలని నిర్వాహకులు కోరారు.

"ఆరోగ్యమే మహాభాగ్యం"

మా అడ్రస్

బైపాస్ రోడ్డు వజ్రా టీవీఎస్ షోరూం పక్కన రాపర్తి నగర్ ఖమ్మం

## రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వాలి

★ సిపిఎంఎల్ మాస్ లైన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** కొనిజర్ల మండలం గుబ్బగుర్తి సబ్ స్టేషన్ ఎదుట సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వాలని.కరెంటు సరఫరా గంటకు కోత పెట్టడం వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు ఏర్పడి పంటలు ఎండిపోతున్నాయని. బోర్ల ద్వారా పంటలు పండించడానికి కరెంట్ లేకపోవటం వలన పంటలు ఎండిపోతున్నాయని వారన్నారు కరెంటు లేకపోవటం వలన దోమల కాటు వేసి ప్రజలకు మలేరియా టైఫాయిడ్ సోకి హాస్పటల్లో చేరుతున్నారని గాలి లేక ప్రజలకు శరీరం ఏ ప్రైవేట్ అయిన మంటలు పండుతున్నాయని డి హైడ్రేషన్ కు గురై వాంతులు విరోచనాలు హాస్పిటల్లో వైద్యం కోసం కిక్కిరిస్తున్నారని వారన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కరెంటు కోతలు లేకుండా ప్రజలకు అందించాలని. రైతులకు 24 గంటల కరెంటు అందించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి ఎస్కె లాల్మియా అఖిలభారత ఐక్య రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి పాశం అప్పారావు నాయకులు గోగుల సోములు రాపోలు కృష్ణ గండికోట లక్ష్మణ్ గుగులోతు శివ. మేడికొండలరావు కంకణాల పెద్ద వెంకటి గండికోట బాబు గోగుల వెంకన్న ఎత్తరా రమేష్ రాపోలు శీను వంశీ శ్రీరామ్ ఉపేందర్ గణేష్ రాప్స్ ఆలకుంట శ్రీను సురేష భుక్యాచిన్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల సేవలో పువ్వాడ కుటుంబం

★ 15 ఏళ్లుగా పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా అనేక సేవా కార్యక్రమాలు

★ పువ్వాడ జన్మదిన వేడుకకు సేవా కార్యక్రమం దివ్యాంగులకు కృత్రిమ పాదాల వితరణ




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** మానవతా సేవ, దాతృత్వం,సామాజిక బాధ్యతకు పెద్దపీట వేస్తూ ఖమ్మం జిల్లాలో పువ్వాడ కుటుంబం అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ నిరంతరం సేవా స్ఫూర్తిని కొనసాగిస్తోంది.పువ్వాడ ఫౌండేషన్‌ను స్థాపించి,పేదలు,నిరుపేదలు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పేదలకు ఉచిత వైద్య సేవలు,అవసరమైన ఉచితంగా ఆపరేషన్లు, మందుల పంపిణీ,గర్భిణులకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించడం వంటి అనేక కార్యక్రమాలను చేపడుతూ పేదలకు పువ్వాడ కుటుంబం భరోసాగా నిలుస్తోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య సేవలు పొందలేని వారికి సైతం అండగా నిలిచి, మానవతా దృక్పథంతో సేవలను అందిస్తున్నారు.కరోనా మహమ్మారి సమయంలోనూ పువ్వాడ కుటుంబం ప్రజలకు అండగా నిలిచింది. కరోనా బాధితులకు వైద్య సేవలు,మందులు, అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ ఆపద సమయంలో ప్రజలకు తోడుగా నిలిచారు.అదేవిధంగా మమతా ఆసుపత్రి ద్వారా వైద్య సేవలను విస్తృతంగా అందిస్తూ, అనేక మంది పేదలు, నిరుపేదలకు అవసరమైన వైద్యపరమైన సహాయాన్ని అందిస్తున్నారు.వైద్య రంగంలో సేవలతో పాటు సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తూ పువ్వాడ కుటుంబం దాతృత్వాన్ని చాటుకుంటోంది.ఆపదలో ఉన్న పేదలకు చేయూతనివ్వడం,పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం, అవసరం అయితే ఆపరేషన్లు, మందులు అందించడం, దివ్యాంగులకు అండగా నిలవడం వంటి కార్యక్రమాల ద్వారా మానవ సేవే మాధవ సేవ అనే భావనను ఆచరణలో చూపిస్తూ పువ్వాడ కుటుంబం తన సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది.

**జన్మదిన వేడుకలకు సేవా కార్యక్రమం**

ఈ నేపథ్యంలో మమతా వైద్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు,భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు 88వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.88 మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదాలను పంపిణీ చేయనున్నారు. దివ్యాంగులకు ఆత్మవిశ్వాసాన్ని కల్పించి, వారు మరింత స్వావలంబనతో ముందుకు సాగేందుకు తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.జన్మదిన వేడుకలకు సేవా కార్యక్రమమే అర్థం అనే సందేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పువ్వాడ కుటుంబం సేవా స్ఫూర్తికి ప్రతీకగా నిలవనుంది.ఈ జన్మదిన వేడుక సేవా కార్యక్రమాన్ని గత 15 సంవత్సరాలుగా పువ్వాడ 75వ పుట్టినరోజు నాటి నుంచి ప్రతి ఏడాది నిర్వహిస్తూ సేవాభావంతో ముందుకు సాగుతున్నారు.ఖమ్మం నగరంలోని రోటరీ క్లబ్ వద్ద సెప్టెంబర్ 13వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు దివ్యాంగులకు కృత్రిమ పాదాలను పంపిణీ కార్యక్రమాన్ని చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,పువ్వాడ కుటుంబ సభ్యులు, నాయకులు,ప్రజాప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొననున్నారు.

# జిల్లాలో విద్యుత్ కోతలను నివారించాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలో విద్యుత్ కోతలను నివారించి, ఎలాంటి అంతరాయాలు లేకుండా పంటచేలకు నిరంతరం విద్యుత్తు సరఫరా చేయాలనీ,గృహాలకు కూడా కరెంటు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 13,14 తేదీలలో ఆది,సోమవారాలలో,జిల్లాలో విద్యుత్ సబ్స్టేషన్ల ముందు ధర్నా కార్యక్రమాలు చేయాలని సిపిఐఎం ఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సి వై పుల్లయ్య పిలుపునిచ్చా. సెప్టెంబర్ 12న శనివారం రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా నాయకులు జి రామయ్య అధ్యక్షతన నిర్వహించారు.కరెంటు సరఫరా గంట గంటకు కోత పెట్టడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు ఏర్పడి పంటలు ఎండిపోతున్నాయని వారుఆవేదన వ్యక్తం చేశారు.బోర్ల ద్వారా పంటలు పండించడానికి కరెంటు లేకపోవడం వలన పంటలు ఎండిపోతున్నాయని వారన్నారు. కరెంటు లేకపోవడం వలన దోమలు కాటు వేసి,ప్రజలకు మలేరియా,టైఫాయిడ్ సోకి హాస్పిటల్ లో చేరుతున్నారని,గాలి లేక ప్రజలకు శరీరం విపరీతమైన మంటలు మండుతున్నాయని,డి హైడ్రేషన్కు గురై వాంతులు,విరేచనాలు అవుతూ హాస్పటల్లో వైద్యం కోసం కిక్కిరిసిపోతున్నారని వారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కరెంట్ కోతలు లేకుండా ప్రజలకు అందించాలని, రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, సరిపడ మందులను అందుబాటులో ఉంచాలని, గుండెజబ్బులు, ఆపరేషన్లు చేసి, రోగులను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య నిర్వహణ,త్రాగునీరు, విద్యుత్ వసతులు మెరుగు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు యూరియా కొనుగోలు చేయడానికి ఆన్లైన్ యాప్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టి తిప్పలు పెడుతుందని, అవగాహన లేని రైతులకు యాప్ లేకుండా యూరియా సప్లై చేయాలని ఆయన కోరారు. ప్రైవేటు విద్యారంగం వలన విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజుల భారాన్ని మోయలేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం పేదలకు విద్యను అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజుల పైన ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేసి ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య అందించి విద్యార్థులను ప్రయోజకులను చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువల ద్వారా పాలేరు నియోజకవర్గానికి నీళ్లు అందించుటకు కాలువల మరమ్మత్తుని చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.సీతారామ ప్రాజెక్టు ద్వారా వర్షాభావ పరిస్థితుల వలన వేసిన పంటలు ఎండిపోతున్న రైతాంగానికి నీళ్లు అందించే ఆదుకోవాలని, పంటలు ఎండిపోయిన రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన 420 వాగ్దానాలలో ఏ ఒక్కటి ప్రజలకు న్యాయం జరగటం లేదని, సరిపడా బడ్జెట్ కేటాయించకుండా, అర్హులకు వాటిని వర్తింప చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటల కారడే చేస్తూ మూడు సంవత్సరాలు వెయ్యి రోజుల పరిపాలన గొప్పగా చెప్పుకోవటం సరికాదని ఆయన అన్నారు. ముఖ్యంగా పేదలు నివసించడానికి ఇచ్చిన హామీ ఇందిరమ్మ ఇండ్ల పథకం రెండో విడత ఇంతవరకు ఇండ్లను మంజూరు చేయకపోవడం వలన పేదలు ఇల్లు నిర్మాణం చేసుకునే కళ నెరవేరడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వ ఆర్.బి.ఐ గుర్తింపు పొందిన ప్రైవేటు బ్యాంకుల ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలియజేస్తున్నామని ప్రభుత్వం వారి డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని ఆయన కోరారు. ప్రైవేటు విద్యా సంస్థలలో ఫీజు రీఎంబర్స్మెంట్ను వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతే యాప్ లో రైతులకు జరిగిన అన్యాయాలు పరిష్కారాలు కాకపోగా ప్రభుత్వ రెవెన్యూ కార్యాలయం చుట్టూ రైతాంగాన్ని తిప్పుకుంటూ ఇబ్బందులు కాల్ చేస్తున్నారని తక్షణమే భూభారతిలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 22 ఏ జీవో ద్వారాగా రైతుల భూములను నిషేధిత జాబితాలో పెట్టి ఇబ్బందులు పాలు చేయడం సరికాదని తక్షణమే 22ఎ జీవో ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, బందెల వెంకయ్య ఆర్ శివలింగం,మలీదు నాగేశ్వరరావు, కమ్మకోమటి నాగేశ్వరరావు,కె శ్రీనివాస్,సిహెచ్ శిరోమణి, జి లలిత,ఎస్ కె లాల్ మియా,టీ ఝాన్సీ, పిశోభ, గంటా శ్రీనివాసరావు, బి లాజర్, ఎన్ అజాద్ తదితరులు పాల్గొన్నారు.

★ కథనం రాసినా మారని తీరు..!

★ యథేచ్ఛగా కెమికల్ వినాయక విగ్రహాల దందా..

★ అధికారులకు ముడుపులు..ప్రజల ప్రాణాలతో చెలగాటం..!

★ పర్యావరణానికి ముప్పు తెస్తున్న పీఓపీ గణపతి విగ్రహాలు..

★ వేలకు వేలు దండుకుంటున్న తయారీ వ్యాపారులు..

★ చర్యలు శూన్యం..వ్యాపారులకే వంతపాడుతున్న అధికారులు..

★ కెమికల్ రంగులతో కలుషితమవుతున్న గోదావరి..

★ ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా తుంగలోకి..







# ఆగని వినాయక విగ్రహాల కల్తీ వ్యాపారం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి/ మణుగూరు సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతి...** వినాయక విగ్రహాల్లో కెమికల్ కల్తీపై రెండు రోజుల క్రితం ప్రజాజ్యోతి దినపత్రికలో కథనం ప్రచురించినా వ్యాపారుల తీరులో ఏమాత్రం మార్పు రాలేదు. పైగా మరింత బరితెగించి అధికారులకు ముడుపులు ముట్టజెప్పి, నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ), కెమికల్ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఒక్కో విగ్రహాన్ని రూ.8 వేల నుండి రూ.40 వేల వరకు అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే విక్రయించాలని, పీఓపీ విగ్రహాలను నిషేధిస్తూ ప్రభుత్వం, కాలుష్య నియంత్రణ మండలి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా జిల్లాలో వాటి అమలు కాగితాలకే పరిమితమైంది.వ్యాపారులు అధికారులతో కుమ్మక్కై కెమికల్ విగ్రహాలను బహిరంగంగానే రోడ్లపై, ప్రధాన కూడళ్లలో పెట్టి అమ్ముతున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం గమనార్హం.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు చేసి వ్యాపారస్తులకే మద్దతు పలుకుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కెమికల్ విగ్రహాల నిమజ్జనం వల్ల జలాశయాలు, గోదావరి నది తీవ్రంగా కలుషితమవుతున్నాయని, నీటిలో కరిగే కెమికల్ రంగుల వల్ల జలచరాలు మృత్యువాత పడుతున్నాయని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. అధిక ధరలకు ఈ విషపూరిత విగ్రహాలను కొని పూజిస్తే ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు స్పందించి కెమికల్ విగ్రహాలను సీజ్ చేసి, విక్రయిస్తున్న వ్యాపారులపై, వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, పర్యావరణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.





### వినాయక చవితి శుభాకాంక్షలు
## తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు రాష్ట్ర ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి శుభఫలితాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ పండుగను అందరూ భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, సంప్రదాయాలను పాటిస్తూనే మట్టి గణపతి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షిద్దామని పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను నామ అభినందించారు. వినూత్నంగా కొందరు విత్తన గణపతి విగ్రహాలను ఉపయోగించడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. పర్యావరణహితంగా పండుగను నిర్వహించడం ద్వారా భావితరాలకు మంచి సందేశాన్ని అందించాలని కోరారు.వినాయకుడి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సకల విజయాలు సాధించేందుకు గణనాయకుడి కృప లభించాలని నామ కోరుకున్నారు.

## లక్ష్మీదేవిపల్లిలో యువకుడిపై దాడి

★ ఫోన్ పే ద్వారా రూ.31 వేలు బదిలీ చేయించుకున్న దుండగులు

★ మద్యం అలవాట్ల కోసం దోపిడీ ప్లాన్

★ ఎట్టకేలకు ఛేదించిన లక్ష్మీదేవిపల్లి పోలీసులు

★ యువకుడి దోపిడీ కేసులో ఆరుగురు అరెస్ట్

★ మరో ఇద్దరి కోసం ముమ్మరంగా గాలింపు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి/ లక్ష్మీదేవిపల్లి సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి** లక్ష్మీదేవిపల్లిలో ఓ యువకుడిపై కొందరు వ్యక్తులు దాడి చేశారు.ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 30వ తేదీన జరిగిన దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఒక యువకుడిని నమ్మించి నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి, దాడి చేసి సెల్ ఫోన్ లాక్కొని ఫోన్ పే ద్వారా డబ్బులు బదిలీ చేసుకున్న కేసులో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం.. ఏ-1 బానోత్ అఖిల్, ఏ-2 పరండికి శ్రీరామ్, ఏ-3 గుగులోతు చరణ్ ఏ చరణ్ తేజ్, ఏ-4 చీకుళ్ళ వరుణ్ తేజ్, ఏ-5 తేజావత్ హిమ్ము, ఏ-6 జగతాని ఉపాసలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 4 సెల్ ఫోన్లు, రూ.13,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులందరూ స్నేహితులు కాగా, మద్యం తదితర చెడు అలవాట్లకు డబ్బులు అవసరమై అమాయక వ్యక్తులను టార్గెట్ చేసి దోపిడీ చేయాలని పథకం వేసుకున్నారని తెలిపారు. ప్లాన్ ప్రకారం ఏ-1 బాధితుడిని నమ్మించి బ్రేక్ ఫాస్ట్ గ్రామపంచాయతీ కార్యాలయం వెనుకకు తీసుకెళ్లగా, మిగిలిన వారు అక్కడ వేచి ఉండి దాడి చేసి, సెల్ ఫోన్ పాస్‌వర్డ్, ఫోన్ పే వివరాలు బెదిరించి తీసుకుని అతని ఖాతా నుండి రూ.31,000 వివిధ ఫోన్ పే ఖాతాలకు బదిలీ చేసుకున్నారు. ఈ కేసులో మరో ఇద్దరు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇటువంటి ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారు సూచించారు. కేసును ఛేదించిన లక్ష్మీదేవిపల్లి పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించారు.

### మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో
## పోలీసుల వాహన తనిఖీలు

★ పెండింగ్ చలానాల రికవరీకి పోలీసుల స్పెషల్ డ్రైవ్

★ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు పోలీసుల సూచన



**మణుగూరు క్రైమ్, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి :** మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఆదివారం రోడ్డు భద్రత, పెండింగ్ లో ఉన్న చలానాల రికవరీలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టారని పోలీసులు తెలిపారు. ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లను ఆపి పత్రాలను పరిశీలించారు. హెల్మెట్ లేకుండా, సరైన పత్రాలు లేకుండా తిరుగుతున్న వాహనదారులకు జరిమానాలు విధించారు. పెండింగ్ చలానాలు ఉన్న వారి నుండి అక్కడికక్కడే రికవరీ చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### 2029 నాటికి ఎన్డీయే రాష్ట్రాల్లో ఉమ్మడి పౌర స్మృతి!

## ఏకరూప చట్టంతో సమాన హక్కులు అమిత్ షా సంచలన ప్రకటన..

దేశవ్యాప్తంగా ఉమ్మడి పౌర స్మృతి అమలుపై కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికల లోపు భారతీయ జనతా పార్టీ, మిత్రపక్షాలు అధికారంలో ఉన్న మొత్తం 21 రాష్ట్రాల్లో యూసీసీని కచ్చితంగా అమలు చేసి తీరుతామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ముంబైలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విలేకరుల సమావేశంలో ఆయన ఈ సంచలన ప్రకటన చేశారు. ఒకే దేశం, ఒకే చట్టం విధానం బీజేపీ ప్రధాన ఎజెండా అని, దీన్ని సాకారం చేసే దిశగా ఎన్డీయే ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని ఆయన వివరించారు. ఇప్పటికే ఉత్తరాఖండ్ రాష్ట్రంలో యూసీసీని విజయవంతంగా అమల్లోకి తెచ్చామని, త్వరలోనే అసోం, గుజరాత్ లాంటి మిగతా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ దిశగా కసరత్తు ప్రారంభించాయని హోంమంత్రి గుర్తుచేశారు. అందరికీ ఒకే చట్టం ఉంటేనే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ



నిర్ణయంతో దేశంలో రాజకీయ సమీకరణాలు మరోసారి వేడెక్కాయని విశ్లేషకులు భావిస్తున్నారు. దేశంలోని పౌరులందరికీ మతం, కులం, వర్గం లాంటి భేదాలు లేకుండా వివాహం, విడాకులు, ఆస్తి పంపకాలు, దత్తత లాంటి వ్యక్తిగత అంశాల్లో ఒకే విధమైన న్యాయం ఉండాలన్నదే యూసీసీ ప్రధాన ఉద్దేశం. ప్రస్తుతం దేశంలో వివిధ మతాలకు వేర్వేరు వ్యక్తిగత చట్టాలు అమల్లో ఉన్నాయి. దీనివల్ల న్యాయపరమైన చిక్కులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. రాజ్యాంగం పౌరులందరికీ కల్పించిన సమానత్వపు హక్కును క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో అమలు చేయడానికి ఈ ఉమ్మడి పౌర స్మృతి ఎంతో అవసరమని అమిత్ షా నొక్కిచెప్పారు. మరోవైపు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందని షా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ప్రతిపక్షాలు ఈ ఏకరూప చట్టాన్ని గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయని ఆయన ఆరోపించారు. త్వరలో జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయన చేసిన ఈ ప్రకటనకు ఎంతో రాజకీయ ప్రాధాన్యత ఏర్పడింది. మహిళలకు, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించే ఈ చారిత్రక నిర్ణయాన్ని అడ్డుకునే హక్కు దేశంలో ఎవరికీ లేదని ఆయన గట్టిగా తేల్చిచెప్పారు.

# “విఘ్నాలు తొలగే వేళ.. శుభాలు వెల్లివిరిసే వేళ!”



### విఘ్నవినాశకుడి ఆరాధనతో శుభారంభం
### వినాయక చతుర్థి వైభవం.. శ్రీ వైష్ణవ సంప్రదాయంలో విశ్వక్సేన ఆరాధనకు ప్రత్యేక స్థానం
### భక్తి, సంప్రదాయాలతో పండుగ నిర్వహణే అసలైన వైభవం

**ఇందూర్తి ఆచార్య కళ్యాణ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 13 ,( ప్రజాజ్యోతి ).

విఘ్నాలను తొలగించి, కార్యసిద్ధిని ప్రసాదించే గణనాథుడి ఆరాధనకు ప్రతీకగా వినాయక చతుర్థి పర్వదినాన్ని దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని స్థానిక జ్యోతిష్యులు, పురోహితులు ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ తెలిపారు. హిందూ ధర్మంలో ప్రతి శుభకార్యానికి ముందు వినాయకుడిని పూజించడం అనాదిగా వస్తున్న సంప్రదాయమని, గణపతి ఆరాధనతో శుభకార్యాలకు శ్రీకారం చుడతారని చెప్పారు.

**పురాణాల్లో గణనాథుని విశిష్టత**

పార్వతీదేవి తన దివ్యశక్తితో సృష్టించిన గణపతి అనంతరం గజాననుడిగా మారి దేవతలచే ప్రథమ పూజ్యుడిగా వరం పొందినట్లు పురాణాలు పేర్కొంటున్నాయని ఆచార్య కళ్యాణ్ తెలిపారు. అందుకే యజ్ఞాలు, పూజలు, వివాహాలు, గృహప్రవేశాలు తదితర శుభకార్యాల్లో ముందుగా విఘ్నేశ్వరుడిని ఆరాధించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు.

వినాయక చతుర్థి రోజున గణపతిని ప్రతిష్ఠించి షోడశోపచారాలతో పూజించడం, మోదకాలు, ఉండ్రాళ్లు, కుడుములు వంటి నైవేద్యాలు సమర్పించడం విశేషమని చెప్పారు. వినాయకుడికి ఇష్టమైన పత్రాలతో పూజ చేయడం సంప్రదాయంలో ప్రత్యేకతను కలిగి ఉందన్నారు.

**నాటి పండుగలో భక్తి.. నేడు వైభవం**

పూర్వకాలంలో వినాయక చవితిని కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారంతా కలిసి భక్తిశ్రద్ధలతో నిర్వహించేవారని ఆచార్య కళ్యాణ్ పేర్కొన్నారు. మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి, భజనలు, పురాణ పారాయణాలు, సామూహిక పూజలతో పండుగను ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకునేవారని తెలిపారు. ప్రస్తుతం పట్టణాలు, గ్రామాల్లో పెద్ద ఎత్తున వినాయక మండపాలు ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, అన్నదానాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలంతా ఉత్సవాల్లో భాగస్వాములవుతున్నారని అన్నారు. అయితే ఆడంబరానికి మించి భక్తి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

**శ్రీ వైష్ణవ సంప్రదాయంలో విశ్వక్సేన ఆరాధన**

శ్రీ వైష్ణవ సంప్రదాయంలో శ్రీ విశ్వక్సేనుల ఆరాధనకు అత్యంత విశిష్టమైన స్థానం ఉందని ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ తెలిపారు. శ్రీమన్నారాయణుని సేనాధిపతిగా, భగవదాజ్ఞను నిర్వహించే ప్రధాన పరివారమూర్తిగా విశ్వక్సేనులను ఆరాధిస్తారని వివరించారు.

శ్రీవైష్ణవ ఆలయాల్లో ఉత్సవాలు, యాగాలు, కైంకర్యాలు వంటి కార్యక్రమాలను ప్రారంభించే ముందు విశ్వక్సేనుల ఆరాధన చేయడం సంప్రదాయమని తెలిపారు. కార్యక్రమాలు ఎటువంటి విఘ్నాలు లేకుండా సక్రమంగా కొనసాగాలని ప్రార్థిస్తూ విశ్వక్సేనులకు పూజలు నిర్వహిస్తారని చెప్పారు.

వినాయకుడు విఘ్నాలను తొలగించే దేవతగా విస్తృతంగా ఆరాధించబడితే, శ్రీ వైష్ణవ సంప్రదాయంలో విశ్వక్సేనులు భగవదారాధన, ఆలయ కైంకర్యాలకు విఘ్నరహితంగా మార్గం సుగమం చేసే సేనాధిపతిగా ఆరాధించబడతారని ఆయన వివరించారు.

**పర్యావరణహితంగా పండుగ నిర్వహణ**

భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని ఆచార్య కళ్యాణ్ సూచించారు. సహజ మట్టితో తయారైన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, పర్యావరణానికి హాని కలిగించని విధంగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.



వినాయక చతుర్థి కేవలం ఉత్సవం మాత్రమే కాదని, భక్తి, ధార్మికత, సామాజిక ఐక్యత, సంప్రదాయ పరిరక్షణకు ప్రతీకగా నిలిచే పవిత్ర పర్వదినమని ఆయన పేర్కొన్నారు.
గణనాథుడి కృపతో సర్వవిఘ్నాలు తొలగి ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సర్వసంపదలు కలగాలని ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారులకు గుడ్ న్యూస్

### ఆగస్టు 28-31 తేదీల మధ్య లక్కీ డ్రా
### వారంలో కేటాయింపు పత్రాలు అందజేత
### ఈ వారంలో వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి

ఇందిరమ్మ టవర్స్ ఇళ్ల లక్కీ డ్రాలో ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్, హౌసింగ్ కమిషనర్ వీపీ గౌతమ్ గుడ్ న్యూస్ చెప్పారు. ఇప్పటి వరకూ 6660 మంది అభ్యర్థుల క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయ్యిందన్న ఆయన.. మిగతా అభ్యర్థుల క్షేత్ర స్థాయి పరిశీలనను ఈ వారంలో పూర్తి చేస్తామన్నారు. లబ్ధిదారులకు ఈ వారంలోనే అధికారిక కేటాయింపు పత్రాలు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. లక్కీ డ్రాలో ఎంపికైన అభ్యర్థులు తమకు ఇల్లు కేటాయిస్తారో లేదోనని ఆందోళన చెందుతున్నారు. వారి ఆందోళనను ఆసరాగా చేసుకొని కొందరు మధ్యవర్తులు రంగంలోకి దిగుతున్నారు. అధికారులతో మాట్లాడి ఇల్లు కచ్చితంగా వచ్చేలా చేస్తామని చెబుతూ లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని గౌతమ్.. లబ్ధిదారులు ఎవరికీ డబ్బులు చెల్లించాల్సిన పని లేదన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన, అర్హత నిర్ధారణ ప్రక్రియను పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చేపడుతున్నామని ఆయన తెలిపారు. “ఇండ్ల కేటాయింపు ప్రక్రియలో బ్రోకర్లు, మధ్యవర్తులు లేదా ఇతర వ్యక్తులకు ఎలాంటి పాత్ర లేదు. లబ్ధిదారులు ఎవరికీ లంచం, కమీషన్ లేదా ఇతర రూపంలో



డబ్బులు చెల్లించవద్దు. ఇండ్ల కేటాయింపు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశించిన అర్హతలు మరియు అధికారిక ప్రక్రియ ఆధారంగానే జరుగుతుంది” అని వి.పి. గౌతమ్ స్పష్టం చేశారు. ఇంటి కోసం మొదటి విడత మొత్తాన్ని చెల్లించాల్సిన మొత్తం, అధికారిక బ్యాంకు ఖాతా వివరాలు, చెల్లింపు గడువు, ఇతర సూచనలను కేటాయింపు పత్రంతోపాటు లబ్ధిదారులకు అధికారికంగా వెల్లడిస్తామని గౌతమ్ తెలిపారు. కేటాయింపు పత్రంలో పేర్కొన్న అధికారిక బ్యాంకు ఖాతాకు నిర్ణీత మొత్తాన్ని చెల్లిస్తే సరిపోతుందని, ఎవరికీ అనధికారిక చెల్లింపులు చేయాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఇతర వ్యక్తులు తెలిపే ఖాతాలకు లేదా వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు పంపించొద్దని తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ హెచ్చరించారు. ఇల్లు మంజూరు చేయిస్తామని బదులుగా డబ్బులు ఇవ్వాలని ఎవరైనా అడిగితే లేదా అనధికారిక ఖాతాలకు చెల్లించాలని కోరితే.. వెంటనే తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గౌతమ్ హెచ్చరించారు. లబ్ధిదారులు ఇండ్ల కేటాయింపు, క్షేత్రస్థాయి పరిశీలన, కేటాయింపు పత్రాలు, మొదటి విడత చెల్లింపు తదితర అధికారిక సమాచారం కోసం తెలంగాణ హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్ ను సందర్శించవచ్చు. ఫోన్లో మాట్లాడి సమాచారం తెలుసుకోవాలని అని భావించే వారు కాల్ సెంటర్ నంబర్ 040-24603572ను సంప్రదించవచ్చు. తెలంగాణ హౌసింగ్ బోర్డు జారీ చేసే ప్రకటనలు, కేటాయింపు పత్రాలు, సంబంధిత అధికారుల సూచనలను మాత్రమే నమ్మాలని హౌసింగ్ కమిషనర్ లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు.

## హర్మూజ్ జలసంధిపై కొత్త మార్గాలు

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, ప్రపంచ దేశాల చూపు మరోసారి హర్మూజ్ జలసంధిపై పడింది. ప్రపంచ చమురు, ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన ఆ మార్గంలో ఇరాన్, ఒమన్ కలిసి కీలక నిర్ణయం తీసుకున్నాయి. హర్మూజ్ జలసంధిలో కొత్త ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలను ఏర్పాటు చేసేందుకు ఇరు దేశాలు అంగీకరించినట్లు సమాచారం. ఈ మార్గాలకు సంబంధించిన వివరాలను గల్ఫ్ దేశాలకు కూడా వివరించేందుకు సిద్ధమవుతున్నాయి. చైనా ప్రభుత్వ వార్తా సంస్థ జిన్హువా వెల్లడించిన వివరాల ప్రకారం, కొత్త మార్గాలపై ఇరాన్, ఒమన్ మధ్య చర్చలు జరిగాయి. ఆ చర్చల్లో మార్గాల విషయంలో ఒక అవగాహనకు వచ్చాయి. సోమవారం ఒమన్ రాజధాని మస్కట్‌లో జరగనున్న ప్రాంతీయ సమావేశంలో గల్ఫ్ దేశాలకు ఈ వివరాలను వెల్లడించనున్నట్లు ఇరాన్ అధికారులు తెలిపారు. ఇరాన్, ఒమన్ మధ్య తాజా అవగాహనకు పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రాధాన్యం ఏర్పడింది. హర్మూజ్ జలసంధి ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైన మార్గాల్లో ఒకటి. ఈ ప్రాంతంలో ఎలాంటి అంతరాయం ఏర్పడినా అంతర్జాతీయ వాణిజ్యం, ఇంధన సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. అందుకే హర్మూజ్ జలసంధిలో రాకపోకలు సాఫీగా కొనసాగడం ఇప్పుడు ప్రాంతీయ దేశాలతో పాటు ప్రపంచ దేశాలకు కూడా ముఖ్యమైన అంశంగా మారింది. ఈ నేపథ్యంలో కొత్త ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలపై ఇరాన్, ఒమన్ తీసుకున్న నిర్ణయం ఆసక్తిని రేపుతోంది.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967